Sujanaranjani Series. No. I.

RAJASEKHARA VILASAMU

OR

THE STORY OF

BHALLANA RAJAH.

BY

KUCHIMANCHI THIMMAKAVI.

COCANADA:
PRINTED AT THE SUJANARANJANI PRESS,
1896.

Sujanaranjani Series No I.

శ్రీ

రాజశేఖరవిలాసము

అను

భళ్ళాణ రాజచరిత్రము.

కవిసార్వభౌమ బిరుదాంకితుఁడగు

కూచిమంచి తిమ్మకవి విరచితము.

కాకినాడ

౧౯౦౭

పీఠిక.

భక్తిరస బంధురంబగు రాజశేఖర విలాసము భళ్హాణ చరిత్రమను నామాంతరముచేఁ బ్రసిద్ధమైనది. ఈగ్రంధము మహాకవియై "అభినవవాగనుశాసన, కవిసార్వభౌమ" బిరుదులను గాంచిన కూచిమంచి మ్మనచే రచింపఁబడినది. ఇతఁడు వియాఱువేల నియోగి బ్రాహ్మణుఁడు. "కౌ" ండిన్య గోత్రుఁడు. ఇతని తండ్రి గంగన ; తాత తిమ్మన ; ముత్తాతగా బయ్యన ; తల్లి లచ్చమ, భార్య (గొట్టిముక్కల రామయామాత్యు ౧౦ కూఁతురు) బుచ్చమ్మ. రాజన్న* జగ్గన్న సూరన్న లితనితమ్ములు. కన సింగన నరసన లితని పినతండ్రులు. వీరమ, పాపమ మేనత్తలు. ఈ విషయము లితఁడు రచించిన గ్రంథములలోఁ దెల్లముగఁ దెలుపఁబ ... క॥ పసిపొన్న ఘన్న గ్రామ మందిరుండ' నని శివలీలా విలా

గనుఁగొనని హపరయాం౦బనితలఁచి విసిన్మలాంబెస్తార స్ఫిఁగుచున్"

తన గ్రంథములను వేనిని నరాంకితము సేయక యీశ్వరార్పితము సేసియున్నాఁడు. మఱి

"చ॥ వినుమఖిలేశ మర్త్యులకు వేడుకఁ గావ్యమొసంగధాత్రిపై
నొసరఁగ సౌఖ్యసంపదల నద్ధతులై సుకవీంద్రులందు రా
ర్యనికరవంద్య నీవిహ పరంబుల సౌఖ్యమొసంగు సామివం
చును మదినెంచినీకుసరసుల్ వినిమెచ్చఁబ్రబంధమిచ్చెదన్"

అని యీ రాజశేఖర విలాసముననుు,

"క॥ నృపులకుఁ గావ్యం బొసఁగిన
నపవర్గం బిడఁగఁగలరో యటుగా
ద్విపతురగభూషణాంబర
తపనీయాదికము చేతఁదనుపంగలరో ?"

౧. రుక్మిణీపరిణయము క్రీ. శ. ౧౭౧౫ (ముద్రితము)
౨. సింహాచల మాహాత్మ్యము.
౩. నీలాసుందరి పరిణయము (ముద్రితము)
౪. అచ్చ తెనుఁగు రామాయణము (ముద్రితము)
౫. సారంగధర చరిత్రము.
౬. సాగరసంగ మాహాత్మ్యము.
౭. లక్షణసార సంగ్రహము క్రీ. శ. ౧౭౪౦, (ముద్రితము అసమగ్రము)
౮. రసిక జన మనోభిరామము క్రీ. శ. ౧౭౫౦, (ముద్రితవ
౯. సర్పపుర మాహాత్మ్యము క్రీ. శ. ౧౭౫౪, (ముద్రితము)
౧౦. శివలీలా విలాసము క్రీ. శ. ౧౭౫౬, (ముద్రితము)

ఈ పదునొకండు పుస్తకములు కాక, తాననేక శతక దండక తత్ప్రభృతులఁ గూర్చినట్లతని యంత్య కృతియగు శివలీలావిలాసములోఁ లుపఁబడి యున్నది-

ఈకవి నిఱుపేదయై కుక్కుటేశ్వరుని గుడిప్రక్క నొకపూరి గప్పిన చవికలోఁ గూర్చుండి కృతులు వ్రాయుచు వచ్చినట్లు వాడుకలో నున్న దికాని యాకథ యంతగా నమ్మఁదగినదిగాఁ దోఁచలేదు. ఇతఁడు తన తండ్రిని గూర్చి

"మ॥ తనరారన్నుతి సేతు సేతు హిమవద్గంగాస్తశైలాంతరా
వనిభాగావిరత ప్రసిద్ధకవి విద్వన్మాగధేయాది యా
చనకానీక నిరంతరప్రణుత భాస్వద్దానపారాయణు" ననియు

తన పితృవ్యులనుగూర్చి "జనవినుతాన్నదానగుణ సంతతభవ్యు" లనియుఁ దన గ్రంథములలో వర్ణించి యున్నాఁడు. దీనినిబట్టిచూడఁగా దాని పెద్దలు సుఖజీవనము గలవారైనట్లు స్పష్టమగుచున్నది. ఈతని వంశ్యులును నేఁటివఱకుఁ గూడ గడ్డలకుఁ గొఱఁతలేక పాఁడిపంటలు గలిగి సగౌరవముగఁ గాలము గడపుచున్నారు. కవియు సాఁగుదల గలవాఁడు కనుకనే

"క॥ పనిపూనితుచ్ఛభోగం।బునకై కొఱగానిజనులఁబొగడుటయెల్లన్
గనుఁగొనసిహపరదూరం।బనితలఁచివినిర్మలాంతరంగుఁడగుచున్"

తన గ్రంథములను వేఱొక నరాంకితము సేయక యీశ్వరార్పితము సేసియున్నాఁడు. మఱి

"చ॥ వినుమఖిలేశ మర్త్యులకు వేడుకఁ గావ్యముసంగ ధాత్రిపై
నానరఁగ సౌఖ్యసంపదల నద్ధతులై సుకవీంద్రులందు రా
ర్యనికరవంద్య నీవిహ పరంబుల సౌఖ్యమొసంగు సామివం
చును మదినెంచి నీకు సరసుల్ విని మెచ్చఁబ్రబంధమిచ్చెదన్"

అని యీ రాజశేఖర విలాసమునను,

"క॥ నృపులకుఁ గావ్యం బొసఁగిన
నపవర్గం బిడఁగఁగలరొ యటుగా
ద్వీపతురగభూషణాంబర
తపనీయాదికము చేతఁదనుపంగలరో?"

*సీ॥ ద్విజపుంగవులకుఁ బ్రవేశింపఁగారాని
పృథుగృహాంతరములఁ బ్రేమనుండి
కృతియంతధర్మపద్ధతులెవ్వియెఱుఁగక
ధరణిపైనడుపఁబాదములు లేక
దుష్క్రియల్ చేయుమంత్రులు చెప్పినటు మీఱ
కనటించుచు ద్విజిహ్వకలుగలిగి
వితతంబుగావక్రగతులచేఁబోదలఁచుఁ
బూనిమేపొద్దును బుస్సురనుచు
గాఢరోషవిషానలోద్గారిఘోర
వక్త్రములుగల్గి దుర్మదవంతులగుచుఁ
వెలుగుచుండెడుభోగిరాజులభజింపఁ
గుటిలతరబుద్ధి నెవ్వాఁడుకోరఁగలఁడు ?

అని సింహాచల మాహాత్మ్యములోను నరకృతిని నిందించి యనాదితః ము- సమంచిత కవితాచతురుండై సుభద్రాపరిణయాద్యనేక కృతులర చియించి ప్రసిద్ధివహించిన యితని తమ్ముఁడు జగ్గకవియుఁ బ్రభుదూషణము నధికముగాఁ జేసియున్నాఁడు.

ఈకవి[illegible] కవితాధార తిన్ననై యనర్గళముగాఁ బ్రవహించుచున్నది- ఆధునికులలోఁ బ్రబంధ రాజ వేంకటేశ్వర విజయ విలాసాదులను వ్రాసిన గణపవరము వేంకటకవి యొకఁడుతక్క నిన్నిసలక్షణ గ్రంథముల వ్రాసి వాసిఁగన్నవాఁ డెవఁడు కలఁడు ?

" ఉ॥ అల్లనవిచ్చుతెంగలువలందురజంబునుగప్పురంబుఁ బై
జల్లఁగఁజల్లనై వలచుసౌరభముల్ వెదజల్లు "

నన్నుగఁ గబ్బముల్లో నేర్పితని కలవడెనట్లు ప్రబంధ కవులలో " వ

---

* ఈపద్యమును జదువు వారికి సంకుసాల నృసింహ కవియొక్క మాంధాతృ చరిత్రములోని యీక్రింది మొత్తగీత స్మరణకు రాకఁబోదు :—

గీ॥ శంఖనాగస్వరాదికశ్రవణసముప|విస్ఫుటచ్ఛత్రవిస్ఫారితస్ఫటాక
దిష్టవిషవైశ్వవశవర్తిదుష్టఫణులు|ప్రభుదురాత్మకులనెవ్వాఁడుప్రస్తుతించు.

ద్దు పల్కు" లనఁ బొలుపద్దైన ముక్కు తిమ్మన కీవలనుండిన మతియే కవికిని గుదిరియుండలేదు- కావుననే కా యక్కవికిఁ జుట్టమును గాలిసుఁడునగు నేసుఁగు లక్ష్మణ కవి పండిత జన సమక్షమున,

"క॥ హాటకగర్భవధూటీ।లాటనచలితాంఘ్రినూపురారావశ్రీ
పాటచ్చరములు తేనియ। తేఁటలుమా కూచిమంచితిమ్మయమాటల్."

అని శ్లాఘించినట్లు ప్రసిద్ధిలోనున్నది-

ఈకవికిట్టి తేనియ తేఁటలగు మాటలు గలిగినందుల కొక కథ వాడుకలోనున్నది- అక్షరాభ్యాస దినమున కవికిఁ దల్లి దలయంటుచు నేదో పని జ్ఞాపకమునకు రాఁగా లోపలికిఁ బోయెనఁట- అప్పుడు కుక్కుటేశ్వరుఁడు ముసలి బ్రాహ్మణుఁడై వచ్చి యిరువది కణుపుల చెఱకుగడ నొకదాని నతని చేతికిచ్చి కనుమొఱఁగెనఁట- తల్లి తిరిగి వచ్చులోపల నాబుడుతఁడందు సగము నమలెనఁట- అంతలోఁ గొంచె మించు మించుగ నాతని యీడువాఁడే యగు నతని తమ్ముఁడు జగ్గన యాటపాటుననెను క వాటునుండి వచ్చి యామిగిలిన దంటునోడసి నోటఁ గఱచుకొని పోయి భక్షించెనఁట- దాన నయ్యిరువురి [illegible] డియు నిక్షురసోపమమగు కవితాధార యవ్వారిగ జాలువాఱ [illegible] కులై వారా పరమముగ కవితా వ్యాసంగముననే కాలము గడపి వారివారు నమలినగడలోని కణుపులెక్కలను కృతులు రచింపఁగలిగిరఁట- ఇయ్యిరువురు సోదరుల కవిత్వమును రసోదంచితమై మృదుమధుర పాకమునఁ బడియున్నది గనుకను, ఇందొక్కొక్కరు వావాపుగఁ బది గ్రంథముల వ్రాసినందువలనను నీకథ గల్పింపఁబడిన దగుట స్పష్టము- కాని తిమ్మకవి కవిత్వ మహాత్త్వమున కిట్టి కృత్రిమ కథలు కారణములు గావు- అతని గ్రంథములలో నేనియందైన నొక యాశ్వాసము జదివిచూచిన వారి కిట్టి మహిమ కాతని యసాధారణ శబ్ద వైచిత్రియు శబ్దార్థ రచనా నైపుణ్యమె యాధారమని తోఁపకపోదు. సహజ పాండిత్యుఁడై పండిత పామరజనాహ్లాదముగ భాగవతమును దెలిఁగించిన బమ్మెర పోతనామాత్యునివలె

నిక్కవియు వృత్త్యనుప్రాస ఛేకయమకాద్యవ్యవహిత ధ్వన్యావృత్తిచే
తను మృదువుగఁ జిత్రాయిత వర్ణావృత్తిం గూర్చుచు కాంతిసౌకుమా
ర్యాది కావ్యగుణంబులచేతను నంత్యప్రాస నియమములచేతను జిత్రశ్లే
షలచేత నిట్టి శబ్దవైచిత్రిని గల్పించుచున్నాఁడు. మేలైన తేఁట తెలుఁగు
శైలి కట్టి రచనానైపుణ్య మలవరుచుటయెకాక తదనుగుణ్యమైన శృంగా
ర రసమునన్నాయాసముగఁ బోషించు నేర్పును గలవాఁడగుటచే నీతనికి
గొప్పపేరు గలిగినది. కాని తఱుచుగ స్వభావోక్తులతోఁ గూడి మొత్త
ముమీఁద జాతీయమని చెప్పఁదగియున్నను నీతని కవనమందద్భుత వర్ణన
లుమాత్రె మంతగాఁ గానరావు. అనఁగా నీతని వర్ణనలు చర్వితచర్వ
ణములుగ నుండునుగాని ప్రతిభా సముంచితంబులై యుండవు. ఐననిందు
కిప్పటి కవిత్వమెల్ల బాణోచ్ఛిష్టమె కదాయను సమాధానముం జెప్ప
కొందుమేని యనువ గుగ్గిళ్లవంటి యిప్పటి కవుల కవిత్వమునకును "శ్రీ
రీషపేశలసుధా" మయంబులగు నిక్కవి గద్య పద్యంబులకును గల తా
రతమ్యమెంతయును దెల్లమగును. ఇతఁడు తన కడపటి కృతియైన శివ
లీలావిలాసమును ముప్పదియొక్క దినములలో రచించినట్లాగ్రంథము క
డపటఁ దెలిపియున్నాఁడు. ఇది యెంత ధారాళమైన కవితా ధోరణి !
ముప్పదియొక్క దినములలో నొక్క కృతిసాంతముగ వ్రాయఁగలిగెనా
యనుశంక తోఁచవచ్చును * గాని యాస్వకల్పన లంతగాఁ బెట్టుకొనఁ
డు కనుకను, శబ్దాలంకారములే తనకుఁ గొట్టినపిండియగుటను, సర్వలక్షణ
సార వేత్తకాఁబట్టియు, మున్నుఁ దా వ్రాసిన పోలిక పద్యములనె తిరిగితి
రిగి వ్రాయువాడుక కలవాఁడు కావునను, పది కృతుల వ్రాసి మెదిగిన
చేయిగుటఁబట్టియు నిక్కవి యిక్కార్యము నతి సులభముగ నిర్వహించి
యుండవచ్చును. ఇక్కవి యింత యనర్గళముగ వ్రాయ వాఁడుక ప
డినవాఁడు కనుకనె

* ఒక్కొక్క యాశ్వాసము రచించుట కొక్కొక్క సంవత్సరము పట్టి యుండునను నాంధ్రకవి చరిత్రకారుని యపూర్వకాల పరిగణన సూత్రము ననుసరించి రెండాశ్వాసములు గల యీగ్రంథము రచించుటకుఁ గ్రమముగ రెండేండ్లుం పట్టియుండవలెను,

"నిఖిలవిద్యాభ్యాసనిపుణుఁడుమత్సహోదరుఁడగుజగ్గసత్కవితనయులు
ఘనులుతిమ్మనయుసింగనయును లేఖకపాఠకులై కృతుల్ప్రబలఁజేయఁ
జేమిఁగాంచినవాఁడ "

నని రసికజనమనోభిరామములోఁ జెప్పుకొనిన రీతిఁ దన గ్రంథములఁ దానొకఁడ ప్రకటింపలేక తన తమ్ముని కొడుకులఁ జేరఁదీసి లేఖకపాఠకులుగఁ దత్సాహాయ్యమునంది యున్నాఁడు- ఈయంశ మితనికి సంతానము లేదను మాటను బలపఱచు చున్నది.

ఇతఁడు శృంగార రస ప్రధానముగఁ గవిత్వముఁ జెప్పువాఁడని ముందె చెప్పఁబడెనుఁ గదా. అందులోను రసిక జన మనోభిరామములో స్త్రీవర్ణనాదుల నత్యధికముగఁ జేసియున్నాఁడు- తెలుఁగుఁ దెలుఁగు కృతులలోఁ జెప్పఁట సిట్టి వెట్టివర్ణనలు గనుపట్టుచున్నవి- ఆయా గ్రంథములఁ గృతినందిన ప్రభువుల ప్రీతికొఱకట్టి యాభాసములు రచింపఁబడుచు వచ్చినట్లు కొందఱందురు కాని సరకృతి నింతగాఁ దిరస్కరించిన యిక్కవియు నింత పచ్చిగా వ్రాయునది చూడ నిద్దురాచార మకాలపుఁ దెలుఁగు కవుల కందఱికి సామాన్య ధర్మమై యుండినట్లెంచవలసి యున్నది- రసికజన మనోభిరామము నందలి రసిక ముద్రకానందించి మిక వెలయాండ్రకొంపఁ గన్నులారఁ జూచి, లోతు పాతులారసి, యాని హృదయమును శృంగార రసమున కీల్చి, సుఖంబునందేల నువ్విళులూరుచు నాతని యింటిదిక్కరయుచుం బోవుచుఁ ద్రోవను బాదగయ యుండఁ గృతస్నాతుఁడై కుక్కుటేశ్వరుని దర్శించి యింటికి మఱలు నీ పింగని కౌతుకంబునఁ బైఁబడి కౌఁగిలింపఁబోయెననియు నప్పుడతఁడవ్వేశ్య తనయధరమును స్పృశించునను భీతిచేఁ బెడమోమిడఁగ నందలి రస భంగమున కాగణికమిన్నవిన్నవోయి పద్యావతిగావున

చ॥ చతురులలోన నెంతయును జాణవటంచును నిన్నుఁ గౌఁగిలిం
చితిని తుమారు మోమిడఁగఁ జెల్లునె యోరసికాగ్రగణ్య?

అని యాశుకవిత్వముగ నడుగఁగా

అ।

ద్భుతమగునట్టిబంగరపుబొంగరపుంగవఁబోలుసీకుచ
న్వితయముల్ మ్మునాఁటెయలవీపునదూసెనటంచుఁజూచితిన్.

అని కవి యావేశ్యా సమస్యనుబూరించి తన జాణతనమును నిలుపు
కొనెనని యొక కథ వాడుకలో నున్నది- కాని రసిక జన మనోభిరా
మమును రచించునాఁటికి కవి కాలువపది పైఁబడి యుండును గను
కను, ఎంత జారత్వము కులవృత్తిగాఁగల వేశ్యయైనను నట్టనడువీధిలోఁ
బట్టపగలట్టి ముసలి బ్రాహ్మణుని పైఁబడెననుట నమ్మఁదగనివిషయముక
నుకను నీకథ సత్యముగాఁ జాలదు కాని యీతని పుస్తకములఁ జదువు
నపుడితఁడు బహు రసికుఁడనుమాట తోఁచు నను సత్యము మాత్రమిందు
వలన గ్రహింపఁదగియున్నది. ఇదికాక రసికజన మనోభిరామమునందలి
మైదవ యాశ్వాసమును వ్రాయుచుండఁగా నీకవికి భార్యావియోగము
గలిగెననియు నందు ఋతుధ్వజుండు గంధర్వ కాంతపై విరాళిచేఁ బొ
క్కుచుఁ జెప్పు నీక్రింది పద్యమున నావిషయంబించుక సూచింపఁబడెయు
న్నదనియు వాడుకలోనున్నట్లు మామిత్రులొకరు చెప్పఁదెలిసినది- కాని
యీయంశము నిక్కమేమైనఁబో నీపద్యము మాత్ర మందుకుఁ దగనయ్య
ధారము గాదు-

మ॥సవనాదిక్రియలన్సుధాంధులనుమెచ్చంజేసిధన్యాత్ములై
నవిశేషజ్ఞులకబ్బుఁగాకయకటానాకేటికింగల్గు ని
బ్భువనాతీతవిలాసవిభ్రమకళాభూతిప్రధాంచన్మదు
ద్భవశాక్షీమధురాధరాధరసుధాధారాసరిద్ధోరణుల్.

ఈకథ నిజమైనచో మాత్రము పై వేశ్యాసమస్య తప్పక యసత్యకల్ప
నమగును. ఏలనన, నలువదేండ్ల వయస్సువయి భార్యఁ బోగొట్టికొని
వాఁడెవ్వఁడట్టి రసికత్వమునకు దగియుండును ?

ఈకావ్యమునందలి కథాంశము ఒంగమ భక్తుఁడగు భళ్ళాణుఁడను
రాజు యొక్క యద్భుతచరిత్రమై యున్నది. సింధుకటకాధీశుఁడైన ఈ

ల్లాణుఁ డెవ్వరేదియడిగినను లేదనక యిచ్చెదనని ప్రతిజ్ఞ పట్టి ప్రతిదిన జంగమార్చనను చేయుచుండఁగా నాతని సత్య సంధత నరయఁ గౌరి పరమశివుఁడు కైతవజంగమ విటవేషమును ధరించి యారాజు నొద్దకుఁ బోయి యుత్తమజాతి మత్తకాసిని కావలెనని కోరెను. ఈకోరిక పాప హేతువని యెంత దూరము బోధించినను వినక శపథముఁ జెల్లింపుమని యామిండ జంగము కోపింపఁగా, దత్తవాక్య బద్ధుఁడైయాతఁడు భోగ వనితలఁ బిలిచికొనిరండని తనబంట్లఁ బంపెను. కాని యీశ్వర లీలచే వేశ్య వాటిక యందెక్కడ నొక్క రో వెలఁదియేని జిక్కకపోయెను. అప్పుడు రాజు ఖిన్నుఁడై తన పట్టమహిషియగు చల్లాంబతో నీవింతఁ జెప్పఁగా నామె యదియెల్ల శివలీలయని గ్రహించి పతియాజ్ఞఁబడసి యక్కపట జం మును జేరి కౌఁగిలింపఁగా నతఁడాపె చేతులలోఁ జంటిబిడ్డఁడై వెలసెను. రాజశేఖర లీలావిశేషమగుటచే నిక్కతకు రాజశేఖర విలాసమను పేరు ప్రసిద్ధి కలిగెను.

ఆంధ్ర దేశమున నారాధ్యులలో మిక్కిలి ప్రసిద్ధిలోనున్న యీకథను ్య భేదములతోఁ బలువురు పలురీతులఁ దెనుఁగున వ్రాసి యున్నారు. ర మొక్కించుక యిట సూచించెదము :—

(1) భల్లాణచరిత్ర. "విరివిగ శ్రీరాచవీడు నెలకొన్న, పరంత్ము శ్రీవీరభద్రుని పేర । ద్విపదగా...పరమ శివాచార భరిత వర్తడు । గురులింగ జంగమకృపగలవాఁడు "నగు చిత్తాళు గంగాధరునిచే ంపఁబడినది. 'చల్లనిమాటల సరసంబుగానున్న' ట్లుకవియనుకొన్న గ్రంథము లక్షణవంతముగా లేదు.

(2) 'పాకనాటింటివాఁడు, శుద్ధ శైవుఁడును గౌతమ గోత్ర సంవుఁడును రామనారాధ్యగురుసేవకుఁడును, విన్నకోట విశాలిలోనివల్ల గ్రామవాస్తవ్యుఁడును నగు మల్లవరపు వాలేశ్వరునిచేఁ బద్య కావ్యము రచింపఁబడినది.

(3) శ్రీపతి పండితారాధ్యవంశ, దీపకుఁడగు శంభు లింగారాధ్య

దేశికుని శిష్యుఁడును, సహజపాండిత్యుఁడునై ఈపనికిఁ గ్రోశయుగమున నెనయు కొలకలూర వెలసినయట్టి శ్రీవీరభద్రుఁ డాత్మకుల దైవముఁ గుగాన నతనిపేర, నలరిన కొలఁకలూరి వీరన్నచే రచింపఁబడిన పద్యకావ్యము-

(4) భల్లాణదండకము రామయోగి ప్రణీతము. మిగుల ప్రౌఢమైనది.

(5) భల్లాణ నాటకము ఆలపాకవారిది. పద్య గద్య శ్లోకరూపమైనది. మిగుల నీచమైనది.

ఈకథలోని సింధుకటక మెక్కఁడిది? భల్లాణుఁడెవ్వరై యుండును?

పురాణములలోవచ్చు స్థలములనుగాని పురుషులనుగాని నిశ్చయముగ భావించుటకుఁగాని, నిర్ణయించుటకుఁగాని యాధారములుండవు. కావుననె యీచరిత్రను వ్రాసిన యిందఱిలో వాలేశ్వరుఁడొకఁడు తప్పఁ దక్కినవారీప్రశ్నలకు సమాధానమును జెప్ప పీకిళ్ళఁ బెట్టుకొనరైరి ఆతఁడు మాత్రము 'లవణాంభోధి తటంబునఁ గలఁడు భల్లాణుఁడు నాధారుణిన్' అనిచెప్పి యాతని తండ్రి సింధురాజనుచున్నాఁడు- సింధుకటక రాజధానీవల్లభుఁడు కనుక సింధురాజు కాఁబోలు! మఱి భల్లాణునికి 'బల్లహుఁ'డను పేరును వాడుచుఁ దండ్రియాతనికా పేరుఁబెట్టిన [illegible]నము నిట్లుచెప్పుచున్నాఁడు:—

'ఉ॥ అల్లన సింధురాజు తనయాత్మజుఁ డంబుధి వేష్టితావనీ
వల్లభుఁడౌనటంచుఁ దనవల్లభ నామము సంఘటించినన్
బల్లహుఁడంచు దేశపరిభాషను లోకులు పిల్తురాతఁడున్
హల్లకబంధుఁడుం బలెమహాకళఁ గల్గిప్రవృద్ధిఁ బొందుచున్. అని'

ఈకథల ననుసరించి భల్లాణుఁడు సౌరాష్ట్రదేశమును పాలించిన వల్లభిపురవరాధీశ్వరులగు వల్లభివంశ పురుషులలో నొకఁడైయుండుననియొకానొకరిచే నూహింపఁబడియెఁగాని వల్లభరాజులు జంగమ మతస్థులు గారు కనుకను, పైవృత్తాంతముల వ్రాసిన వాలేశ్వరుఁడే తనగ్రంథములో మఱియొకచోట—

క. భావింపఁగఁ బరమోఁకటి, కావేరీతటిని సింధుకటకం బనఁగాఁ
గోవిదనుతమై వెలయును, పావనుఁడదియేలురాజుబల్లహుఁడనఁగన్.

అని సింధుకటకము కావేరీతీరమని వ్రాసియున్నాఁడు గనుకను పయి యూహ తప్పిపోవుచున్నది- ఇదిగాక, జంగమమతము నకుత్పత్తి వ్యాపనములు కర్ణాటకదేశమునఁగనుకను, వాలేశ్వరుని గ్రంథములో సింధుకటకరాజు కుంతలదేశాధీశునితో వియ్యమందినట్లు వ్రాయఁబడియున్నది కనుకను ఇక్కథలోని సింధుకటకము దక్షిణ దేశముననే యుండవలెను. అరయఁగా నీకథలోని వీరభల్లాణరాయఁడు క్రీ-శ **11** వ శతాబ్దాదిమొదలు **14** వ శతాబ్దావిధఁకుఁ బ్రిస్తుతపు మహిశూర మండలమునేలిన ద్వారవతీపురవరాధీశ్వరులగు హయసాల భల్లాళులవంశములోని వాఁడై యుండునని తోఁచెడిని- భల్లాళచక్రవర్తులలోఁ గొందఱు వీరశైవులుగా నుండిరి- వారి ప్రాచీనరాజధాని కావేరీతీరమునఁదలి ద్వారసముద్రముగా నుండెను. కాన నదియె యీకథలో సింధుకటకముగా మాఱియుండవచ్చునని తలంచెదము-

ఈకథను రచియించినవారిలోఁ దిమ్మకవి తప్ప మిగిలినవారందఱు శుద్ధశైవులుగ నున్నారు- తిమక్మ వియఁగేవలము వీరశైవుఁడుకాక శివకేశవ భేదములఁ బాటింపని యద్వైతమైనను, శివభక్తుఁడై మాహేశ్వరాచార వృత్తిని గైకొని యున్నాఁడు. మఱియు నీలాసుందరీ పరిణయమున మొదలుపెట్టి తారచించిన యొక్కొక గ్రంథమునను దనకీ మహేశ్వరాచార వృత్తి నుపదేశించిన దెందులూరి లింగనారాధ్య దేశికేంద్రుని భక్తితో స్మరించుచున్నాఁడు. తత్పూర్వ ముపదేశదీక్షను గొనని కారణమునఁగాఁబోలు రాజశేఖర విలాసములోను రుక్మిణీపరిణయములోను గురుస్తుతి ప్రకరణమునఁ దనకు బ్రహ్మోపదేశమును జేసిన గురుని (తండ్రిని) మాత్రముస్మరించియున్నాఁడు-*కాని యారాధ్య కథయగు రాజ

* ఈ కారణమును బట్టి యీగ్రంథములు రెండు నితని ప్రథమప్రయత్నములని స్పష్టపడుచున్నది.

శేఖరవిలాసమును రచించునాఁటికే లింగయారాధ్యునిపరిచియు మీకవికిఁ గలిగియుండవలెను. మఱి తత్ప్రేరణముననే యాగ్రంథము రచింపఁబడి యుండును.

ఇఁకనీకృతికాలమును నిర్ధారణచేయవలసియున్నది. కవియొక్క జన్మకాలాదికమును దెలుపు నాధారము లేవియులేవు. కాని తక్కిన కవులవలెఁగాక యిక్కవితనకృతులు కొన్నిటిలో గ్రంథపరిసమాప్తిని దెలుపు శాలివాహనశక వర్షసంఖ్యల వేసియున్నాఁడు. వానిని బట్టి యాయా కృతులు పూర్తియైనకాలమును హూణసంఖ్యను ముందెయుదాహరించి యున్నాము. ఇందువలన నితని కట్టకడపటి కృతియగు శివలీలావిలాసము క్రీ- శ- **1756** సంవత్సరమున రచియింపఁబడినట్లేర్పడుచున్నది. ఆగ్రంథము వ్రాసిన మఱికొన్ని దినములకే కవి పరలోకగతుఁడైనట్లు వాడుకయున్నది- కనుక నితఁడు దాదాపుగ **1757** వసంత్సరమున మృతినొందెనని చెప్పవచ్చును. కాని యితని యారంభదశల రచింపఁబడిన యేడు కృతులలోను నొక్కరుక్మిణీపరిణయము పూర్తియైన కాలము మాత్రము మనకుఁ దెలియునుగాని తక్కినవానికాలములు మనకుఁ దెలియవు. కాఁబట్టి యితఁడేకాలమున కవిత్వము చెప్పనారంభించినదియు నిశ్చయముగఁ జెప్పవీలులేదు. మఱియీకవి కృతులు పెక్కింటిలోఁ దాముందురచించిన పుస్తకముల పేళ్లను దెల్పి యున్నను నవి యొకచో నొకవరుసను మఱియొకచో మఱియొకవరుసను గనుపట్టుటఁ జూడ నవి తత్తత్పద్యాగణానుగుణ్యముగాఁ జేర్పఁబడి యుండునుగాని కాలానుక్రమణమును లక్షించి వ్రాయఁబడినట్లుతోచలేదు. కాఁబట్టి యీపట్టీలు నితని కృతులలో నేవిముందో యేవివెనుకయో తెలియుటకుఁ దగిన యాధారములుగావు. రుక్మిణీపరిణయము క్రీ. శ. ౧౭౧౫ సంవత్సరమునఁ బూర్తియైనది. కాని యాకృతి మొదట కవి పీఠికాపురమును:—

సీ॥ చక్రవాళాహార్య జలధితుల్యోన్నత
ప్రాకార పరిఖా విరాజితంబు

సాంద్రముక్తా సౌధ చంద్రశాలానేక
భర్మనిర్మిత హర్మ్య శర్మదంబు
కరిసైంధవాందోళికాధేనుధనధాన్య
వనదేవ గృహసరోవర్ణితంబు
విమలచాతుర్వర్ణ్య విద్వత్కవిశ్రేష్ఠ
భటనటామాత్య విస్ఫారితంబు
రాజమహేంద్రవర దుర్గరాజ్యభూరి
భారసంభరణాక్రాంత భాసమాన
రావుమాధవనృప పరిరక్షితంబు
భోగనికరంబు పీఠికాపురవరంబు.


అనివర్ణించి యున్నాఁడు ఈపద్యమునఁ జేర్కొనఁబడిన రావుమాధవనృపుఁడు క్రీ. శ. ౧౭౦౪ సం॥న చనిపోయెను. గనుక కవి తత్పూర్వమె యాగ్రంథమును జేయనారంభించి యుండవలెను.

,, ఈమాధవనృపతియే కొన్ని గ్రంథముల రచించిన యనంతరములై కవికిఁ గవిసార్వభౌమ బిరుదమునిచ్చినట్లు రసికజనమనోభిరామములోని

గా ర సీ॥ నిఖిలవిద్యాభ్యాస నిపుణుఁడు మత్సహో
ను నా. దరుఁడగు జగ్గసత్కవితనయులు
ఘనులుతిమ్మన్నయు సింగనయును లేఖక
పాఠకులై కృతుల్ప్రబలఁ జేయఁ
బేర్మిఁగాంచినవాఁడఁ బీఠపురప్రాజ్య
రాజ్యాధిపత్యవిరాజమాన
భూరివైభవుఁడు నద్భుతపరాక్రముఁడును
దానకళాధురంధరుఁడునైన
రావునీలాద్రి మాధవరాయనృపతి
చేతఁ గవిసార్వభౌమవిఖ్యాత బిరుద
మందినఘనుఁడఁ దిమ్మయాహ్వయుఁడ నేను

విమలతరభక్తి మదిలోన విస్తరిల్ల.

అను పద్యమువలనఁ గనుబడుచున్నదని “ రా. బ. కందుకూరి వీరేశలింగము పంతులుగారు” ఆంధ్రకవుల చరిత్రములో వ్రాసియున్నారు కాని యీపద్యమునఁ బేర్కొనఁబడిన నీలాద్రిమాధవరాయఁడు పఱుమాధవ నృపుఁడుగాక భిన్నుఁడని యీక్రింది పీఠికాపుర ప్రభువంశ వృక్షము వలన స్పష్టమగుచున్నది.



రుక్మిణీ పరిణయములో సూచింపఁబడిన పురుషుఁడు (౧౬౭౯ మొ ౧౭౦౪ సం॥ వఱకు నేలిన పెద్దమాధవరావు రసికజన మనోభిరామములో నీకవికిఁ ‘కవిసార్వభౌమ’ బిరుదునిచ్చినట్లు చెప్పఁబడిన పురుషుఁడు నీలాద్రి (మనమఁడైన) చిన్నమాధవరాయఁడు- ఈతఁడు ౧౭౫౨ మొ.

౧౭౫౫ వఱ కీపంస్థానమును బాలించినట్లొక డికు్కనను ౧౭౫౯ మొ. ౧౭౬౨ వఱకేళినట్లు మఱియొక దిక్కునను గనుపట్టుచున్నది. ఇందేదినిశ్చయమైనను ౧౭౪౦ సంవత్సరమున రచియింపఁబడిన రసికజనమనోభిరామములో నిట్లీతఁడు చెప్పఁబడెనని కొందఱికి శంకగలుగవచ్చును. ఈతఁడు ౧౭౧౦ సంవత్సరమునజననమందెఁ గనుక ౧౭౪౦వ సం॥న ముప్పదేండ్ల వయస్సుగలవాఁడై యుండును. అప్పుడు వెంకటకృష్ణారావుగారు ప్రభుత్వము చేయుచుండిరి. కనుక వారివద్ద నీపురుషుఁడు దివానుగా నుండెయుండు నని యూహించుట తచ్ఛంకానివృత్తికిఁ దగినసమాధానమై యున్నది. "అచ్చ తెలుఁగు రామాయణములోని—

గీ॥ మునుపుమాకీవె భళ్ళాణుఁడ నెడితేని
కతయురుక్మిణి పెండిలి కతయుబొబ్బ
మెకపుగుబ్బలికతయు మేల్మిఱనీల
పెండ్లికతయును గబ్బముల్ పేర్మిఁగూర్చి."

అనుపద్యమునుబట్టి భళ్ళాణరాజచరిత్రము రుక్మిణీపరిణయమునకంటెను ముందుగా రచియింపఁబడినట్టు భ్రమకలుగునుగాని నిజమారయఁగా రుక్మిణీపరిణయమును రచించిన తరువాతనేకవి రాజశేఖరవిలాసమను నామాంతరముగల భళ్ళాణచరిత్రమును రచించినట్లు పెక్కునిదర్శనములవలన స్పష్టమగుచున్నది అని రా. బ. వీరేశలింగము పంతులుగారు వ్రాసియున్నారు. కానివారు తమయాశయమును స్థాపించుటకుఁ దగిన నిదర్శన మొక్కటైనఁ జూపినవారు కారు. రాజశేఖరవిలాసములోని సాధారణశైలిని రుక్మిణీపరిణయములోని మెఱుఁగు శైలినిఁజూచినను—

క॥ ఛందమునుంగావ్యాదుల
చందమునిందైన నెఱుఁగ సతతమువిద్వ
ద్బృందముల కృపనుగవితా
సందర్భంబొగినొనర్తు సాహసవృత్తిన్.

గీ॥ తప్పులున్నయెడల నొప్పులుగా నెంచి

పూనికావ్యమొనరఁ బూర్తిచేసి
కరుణమీఱమాకుఁ గామితార్థములెల్ల
ఘనతనొసఁగి యేలుకొనుగిరీశ.

అను రాజశేఖరవిలాసములోని పద్యములను రుక్మిణీపరిణయములోని

క॥ చిరతరముగ నానేర్చిన
కరణిఁ రచియించినీకుఁ గావ్యమొసఁగెదన్
సరగునదోషము లెల్లను
బరిహారమొనర్చిదయను బాలింపుమజా.

అనుపద్యముతోఁ బోల్చిచూచినను రాజశేఖరవిలాసమె రుక్మిణీపరిణయమునకంటె ముందురచింపఁబడినట్లు మాబుద్ధికిఁ దోఁచుచున్నది. రుక్మిణీపరిణయము ౧౭౦౪ సం॥ ప్రాంతమున నారంభింపఁబడినది గనుకనీ కావ్యము ౧౮వ శతాబ్ద ప్రారంభమున, జేయఁబడినదనిత్రీర్మానించెదము.

K. V.

రాజశేఖర విలాసము.

ప్రథమాశ్వాసము.

శ్రీనగజాతనద్యుతులు చెల్వుమెఱుంగులుగా వియన్నదీ
ధ్వానములెల్ల గర్జితకదంబముగా రజతాచలాంబరా
స్థానివసించు శర్వజలదంబు కృపారసధారమీర మ
న్మానసబర్హి యెంతయు ఘనంబుగ సంతసమొందఁజేయుతన్.

చ॥ కరిముఖుఁగన్నతల్లి, శశిఖండవిభూషణు కూర్మిరాణి, భూ
ధరవరు గుర్దుపట్టి, నిజదాసగృహాంగణ కల్పవల్లి కి
న్నరగరుడోరగాద్యమర సవ్యకిరీట మణి ప్రభాళి వి
స్ఫురితపదాబ్జ యాత్రిపురసుందరి మాకునభీష్టమిచ్చుతన్.

ఉ॥ వల్లవపల్లవాధరు,లవారితభక్తిని బాలుఁడించుఁద
న్నెల్లనఁబిల్చి యెంతయును మేలగు క్రొవ్విరిబాళ్ళొసంగఁదా
నొల్లక యల్ల కప్పికొనియుంచిన వంతు లసంగుమంచు భా
గిల్లుకుచంబు లంటుచు హసించు ముకుందుఁడభీష్టమిచ్చుతన్.

గీ॥ కమలజార్చితమృదుపద కమలయైన । కమలవాయింట నేప్రొద్దుకదలకుండ
నిలిచి యఖిలషితార్థముల్ గలుగఁజేసి । చిరతరంబైన కృపను రక్షించుఁగాఁత.

క॥ ఎంచఁదగు నంచతేజిని । జంచలగతినెక్కు ప్రజాణ సరసిజగర్భుం
డంచితమతిచేఁదానొన । రించుంగావుతను మాకుఁ బ్రేమన్ శుభముల్.

సీ॥ వేదాది విద్యల వెలయించు పూబోణి నెఱిభక్తతతిఁ బ్రోచు నీలవేణి
యురుకవిత్వప్రౌఢి నొనగూర్చు కళ్యాణి మహనీయపుస్తకమహితపాణి
యఖిలగీర్వాణవర్ణితసద్గుణశ్రేణి నిజలోచనప్రభానిర్జితైణి
ఘనతరోత్తుంగసైకతసన్నిభశ్రోణి రాజీవభవుని గారాబురాణి
సమదపికవాణి యవ్వాణి సంతతంబు । మదినిబైవారరచియించు మత్ప్రబంధ
మరసి దగ్దోషరహితమౌనట్లుగాను । జిరకృపాస్ఫూర్తిఁ బరిపూర్తి జేయుఁగాఁత.

చ॥ పాలుపుఁగ నీశుకింబిమునఁ బూనినయట్టి కపాల మాలికల్

వలనుఁ జాని గొప్పలుగ వండిన యుగ్రమ్ములంచు బ్రాంతిలో
కలజనియించి తుండమును బట్టి పెండలియంగ జాచుచు
[illegible] లగుగుఁ డేకదంతుండు ముదంబున మున్ప్రొలిఁ బ్రోచుఁ గాఢతన్

చ॥ సవి శశి నాము సామ్యకరరాడ్రురు భార్గవసూందరాహుకే
తుఫలనఁ జేయుఁ గ్రొ[illegible]యుల తో యుజార్ష్యసరే ప్రసాయుఖ్యులో
దివిజుల కెల్లకోరికలతి [illegible] నమానసులై మానంగుచుం
భువిన ప్రసిద్ధమైన ప్రహాముల్ [illegible] బ్రోతురు గాఢతం గృపన్.

సీ॥ కిచకైవలంబులఁ [illegible] కతంబులఁ గొమరారువృష్ఠ జకోకములను
లాలిత [illegible] నాళంబుల నిరుపములౌ చనేందీవరములఁ
గనునేయుత్తర [illegible] రదళముల మానైన దరహాసఫేనములను
బంధుర కరతలసంకేతహేంబుల వరవళి వీచికావ్రాతములను
[illegible] లుచునుండు [illegible] సరసి । నవరత్నగ్రీడించుగనశహంసముపదీయ
దురితసీరంబు [illegible] నాడినేని సుకృత । [illegible] కొనేడుఁ గాంతఁ జూర్ణగతిని.

సీ॥ [illegible] విచిత్ర పుణ్యశ్లోక వాల్మీకి సకల శాస్త్ర [illegible] వ్యాసు వ్యాసు
[illegible] కవితా ప్రథిత [illegible] జారుతరాతి యశోరుఁ జోరు
[illegible] మయూరు మయూరుని బంధురసవప్రుష్ప బాణు బాణు
[illegible] శ్రీహర్షు [illegible] శ్లాఘుమాఘు
కలితవిద్యాసము [illegible] గాళిదాసు । బుధజనానందకర ముఖాంభోజ [illegible]
[illegible] కావ్య నిర్మాణచతురు । లగుకవీంద్రుల బ్రార్థింతు నగణితముగ.

మ॥ [illegible] భట్టుఁ [illegible] డిన్యాస [illegible] రుం
[illegible] త నామ్నాయుని లోకఖ్యాతుఁ డౌ జిష్ణుపూ
డుమ [illegible] ధ్యంబొప్ప [illegible] నాథము
[illegible] కావ్యకల్పకుల నే బ్రార్థింతు నెల్ల ప్రదున్.

సీ॥ గురుతరకౌండిన్య గోత్రవిఖ్యాతుండు [illegible] దేభవ్యలాత
[illegible] తమహ [illegible] దుతిక్కనసచివ దేవీరుతండ్రి
[illegible] మంత్రియనుఁ గుఁ [illegible]
[illegible] రాజన్న [illegible] సూరన్న యొ మంత్రి [illegible] తవ [illegible]
[illegible] వీర [illegible] సహజ । లతి [illegible] పవ్రతలక్ష్మ [illegible] చతురురాణి
[illegible]

క॥ ఖండితమునుంగా గాద్యాదుల । చెండితమునింతైన నెఱుఁగ నతతముఁ దిగ్వ
ర్ణ్యుండంబులక్ష్మీకాంతా । సందర్శంబొనరించి సాహసవర్తిన్.

చ॥ ఎనయఁ బ్రసూనచాపు మఱవ క్రేఁయఁగూర్చినసంధ్యఁగట్టు వా
సవలకుఁగాదె మానవులసంతసమందుచుఁ దుర్జనట్టిసా
వనతరశంభుభక్తియుత వాసనకున్మది మెచ్చి మత్ప్రియులం
గనుఁగొని తప్పలెన్నక తగంగరుణింపుఁడు సత్కవీశ్వరుల్.

వ॥ అని సకలవిబుధ విబుధ వినుతింగావించి మదిష్ట దేవతా ప్రార్థనంబు జేసెద

దీ॥ శ్రీమద్గిరిరాజ కన్యాచిత్త సరోహంస హంసనహస్రదివ్యప్రతాప
తాపసానేకసంతతరక్షణాధ్యక్ష యక్షేశసఖ పక్షయాగహరణ
రణరంగరిపునాశ రజతాచలనివాస వాసవార్చితపాదవనజయుగళ
గళవిరాజితఘనమణిలలితహారహాల హాలధరముకుంద సన్నుతాజ్ఞా నాగ
యఘసంఘాతమథనసత్ప్రచార । చారణామరపోషణసతతవిభవ
భవవిమోచకయోగహృత్పద్మదీప । దీపితగుణ సాకారశేఖర నాశ.

సర్వలఘుసీసము
తరుణశశిధరణ సువితరణ భయహరణకర యరుణసరసిరుహనిభచరణయుగళ
మదనమదమథన ఘనకదనతలవిజయ గిరిసుతా చదువన కిరికిసదజనక
వనజభవనమున పురమదజవులకమన వాలుమడుంగిగరచర ప్రమథవిలసిత
బహుసితకరవిభవ రిపుహనదవదహన పటువిహగపతిగమనసుత మహితచరిత
ధరణిరథ తరణిశశినయన హారకత్రిణయన । గిరిశగిరిధనవనసఖ శుభద నిగమనుతపుర
హర గుణనికర మృదుహృదయ శరధిశరధి । యుగళవరచరణ పరమపురుషగిరీశ.

క॥ సుద్రాఘనాథ దివిజని । వద్రార్చిత సుగలహాటి వనరుహయుగళా
నిద్రాదిహానిసన్నుత । భద్రాశ్రీయుతకవీశేశ భవ్యవిలాసా

చ॥ విమలమతి లేశమాత్రులకు వేడుకఁగావ్య మొనర్పఁ ధాత్రిపై
నానరుఁ సౌఖ్యసంపదల నర్థము లైనకవీంద్రమంచుదా
ర్యసకిరవంద్య నీవిహారంబుల సాఖ్యమొసంగు నామనం
బునుమదిమెంచి నీకు సరసుల్ విని సంతసఁ బ్రబంధ మొసంగెదన్

గీ॥ తప్పులున్న మిడిల నొప్పులుగా నెంచి ఘనసకావ్యమొనరించి మాక్షి చేసి
కరుణమీఱమాకుఁ గామితార్థములెల్ల । ఘనతసొసఁగు సొంపునొరీశ.

కం॥ అనవిన్నవించి యాతని । ఘనపరికరుఁడ నాసనెమఁ గౌరవముననే

నానగించెపనద్విభునకు | జనులెల్లను బొగడఁదగిన షష్ఠ్యంతంబుల్.

క॥ ధీరునకు భక్తజనమం | దారునకు సురారిమదవిదారునకు సుమేరూ
దారునకు నఖిలజగదా | ధారునకు నఘౌఘవారిదసమీరునకున్.

క॥ సోమునకు రజితభూధర | ధామునకు నసంగితాహిదామునకు నఖో
ద్దామునకుఁ బ్రకటసద్గుణ | ధామునకున్ మౌళిశీతధామున కెలమిన్

క॥ భవునకు శోషితసరసిజ | భవునకు నగణితలసద్విభవునకు గౌరీ
ధవునకు వృషభేశ్వరసైం | ధవునకు గిరిబాంధవునకు ధవళాంగునకున్

క॥ శూలికి విమలదయాసం | శీలికి గజదైత్యచర్మచేలికిఁ బురని
ర్మూలికిఁ బరిపాలితదివి | జాళికి నతహృత్సరోరుహాళికి భక్తిన్.

క॥ స్థాణునకు నురుచతుర్భుజ | బాణునకు జితప్రసూనబాణునకు బుధ
త్రాణునకు నిరతపోషిత | బాణునకున్ సత్యవాక్యపారీణునకున్.

క॥ నరకిన్నరవిద్యాధర | గరుడోరగసిద్ధసాధ్యగంధర్వసురా
సురపూజితచరణునకును | హరిణాంకనిభప్రకాశుఁడగు పశుపతికిన్.

క॥ శృంగిరిటనాట్యరతునకు | సంగరవిజయునకు పాణిసారంగునకున్
గంగాధరునకు నబ్ధిని | షంగునకుర్వీరథునకు జగదధిపతికిన్.

క॥ యక్షాధీశ్వరసఖునకు | నక్షీణలసత్కృపాకటాక్షునకు గణా
ధ్యక్షప్రియునకు విదళిత | దక్షాధ్వరునకును ధర్మతాత్పర్యునకున్.

క॥ హరునకుఁ గాంచనధరణీ | ధరకోదండునకు మృత్యుదర్పహరునకీ
శ్వరునకుఁ బీఠాపురమం | దిరకుక్కుటలింగమునకు దివ్యాంగునకున్.

వ॥ అనంతసాష్టాంగదండప్రణామంబులు సమర్పించి యద్దేవతాసార్వభౌమునకు నంకి
తంబుగఁ దత్కృపాతిశయమున నామొనర్పం బూనినయట్టి రాజశేఖరవిలాసంబునకుఁ
గథాక్రమం బెట్టిదనిన

ఉ॥ శ్రీకరలీలఁ దాల్చి మునిసింహులనేకులు నైమిశాటవిం
బ్రాకటరీతి సూతుఁగని పల్మరు ప్రార్థనఁజేసి యెవ్వఁడున్
లోకములందు యోగిజనలోలుఁ డుమాపతి తత్కథావళుల్
చేకొని వల్కన్ వినినఁ జేకురు సౌఖ్యము లెట్టివారికిన్.

సీ॥ అసమానఘోరదుఃఖారణ్యములకుఁ బ్రజ్వలితాగ్నికీలలు శంభుకథలు
ఘనతరాఘౌఘాంధకారంబునకు లసజ్జలజాప్తబింబముల్ శంభుకథలు
గాఢామితోగ్రదుష్కర్మోరగములకు సమదమయూరముల్ శంభుకథలు

అపమృత్యుసముఖ్యదోషాంభోధరములకుఝంఝలు శంభు కథలు
సజ్జనస్తోత్ర పాత్రముల్ శంభు కథలు । సకలసంపత్కరంబులు శంభు కథలు
శాశ్వతైశ్వర్యయుక్తముల్ శంభు కథలు । సవనఫలదాయకంబులు శంభు కథలు.
గీ॥ గిరిశకథలందు నీవు నేర్పరివిమువ్వ । శంభునకు వేశ్యగా౯బ్రియసఖిసొంగి
యతనికారుణ్యమునకుఁబాత్రతవహించి । నట్టిమనుజేంద్రుకథఁదెల్పవయ్యమాకు.
క॥ అనవుడుసూతుఁడుమునులం । గనుఁగొనివేసనిట్టులనియెగౌరీశుకథల్
వినిపించెదననిపూనఁగ । జనులకుఁదరమగునెరితెలిగిసంఘమునుల్హరా!
శా॥వాణీశామరవల్లభాదులగుగీర్వాణుల్ నిజంబొప్పన
య్యేశాంశార్ధవిభూషణుందెలియఁగా నింతేనియుంజాలరీ
క్షోణిన్మానవుఁడెట్లు నేర్చునిద్ధ భక్తుల్ గొండకాచక్రభృ
ద్బాణుంగాంతురు సత్కథావళులునిత్యంబుం బ్రశంసించుచున్.
క॥ ఘనుఁడగుపినాకి చరితలు । వినయవివేకజ్ఞుఁడగుచు విలసిల్లెడుసూ
తునికిందెలిసినవిధమునఁ । బనివడియితరులకుఁదెలియఁ బడుకొట్లరయన్.
క॥ ఘనశైలంబులుంచెడుము । వననిధిలోనోడనిలిపి వడినీదెడుమ
ర్త్యనికరణిభక్తియనునా । వనుగిరిశకథాంబుధార్ణవంబీదఁదగున్
గీ॥ అట్లుగావున నతనిపాదాబ్జయుగము । భక్తితోడుతమదినిల్పి ప్రకటగతిని
మీరలడిగినకథలెల్లఁగోరికలర । నెఱుఁగఁబలికెద వినుఁడనియిట్టులనియె.
క॥ శ్రీకరస్వామిపుజనహ్యా । ద్భాకరస్వామి త్రిభువన ప్రథిత శివమతర
త్నాకరస్వామి యనవరలకు । భాకరస్వామి సింధుకటకమను పురివెలయున్.
మ॥శశికాంతోపల జాలనిర్మితమహా సౌధాగ్రభాగోల్లస
ద్విశదాబ్జారిముఖీజనాంచితముఖావిర్భూతమందస్మితా
విశదప్రస్ఫుటకౌముదీ ముదితహృద్దేశానిశోద్యచ్చకో
రశకుంతావళియైతనర్చుఁజెలువారన్ దత్పురంబెంతయున్.
చ॥అరయఁగనప్పురిం గినకిపార్శ్వతలంబులఁ గేలిసల్పుసుం
దరులమొయారముల్ గని ముదంబుననచ్చరలెల్లమెచ్చిభా
సురగతిఁగాన్కలంపిన ప్రసూనపుదండలనంగ నెల్లెడం
దరుచుఁగిరత్నతోరణకిసంజములందముమీరునెప్పుడున్
మ॥ లలనల్ తత్పురసౌధవీథులను డోలాకేళిచేనుండితా
రలపాలాకృతినిమ టఁజూచి తమపాదాబ్జద్యుతింబోలరాఁ

గలకెంపచెప్పియటంచుఁ బానములఁ ద్రొక్కు—న సంతతముల్ రాలయ
ట్టిలకెంగా దెసహ ప్రపాదుఁడు వేంకటనరసస్వామికిన్.

గీ॥ నారులు మేనినలందిన నవ్వుచంప । నారుల సౌరభాసలంబానుచున్న
చంచరీకాళుల యిను సరణిఁ బొదలుఁ । బురివితానాంచలాంచితసురభవనములు.

చ॥ మరకతరత్న సంఘటిత మానితపద్మ కదంబజాలకాం
తరములం దడి చేసెడు త్పన్నసారపు ధూపధూమముల్
పరువడిఁ బాచి నిలుగునసంఘములటంచు నటించు నెంతయున్
గురుతరమేదినీసదన గోత్రములచే శిఖినీసమూహముల్.

మ॥ నెల నుప్పొటఁ గోటకొమ్మఁ జనవో నిటాప్పనకోపమో
జ్వలకెంకేశుహ రాసి రత్నరుచివ్యాప్తిం ద్రొక్కాడుచుని
ష్వలితెంతన్ [illegible] [illegible] వ్యాకోచధావంబుచే
నలరుం బున్నమ జేయుత న్మణిరుచుల్ హంసాళిలన్ భ్రాంతిచేన్.

ఉ॥ గట్టిగ వెండిబంగరపు గట్టులె యిల్లు [illegible] గాంచఁజే
పట్టియు భిక్షకుం దిరుగు భర్గ నిదేటి విధాతయంచుఁ బె
న్నట్టుల [illegible] విత్తములఁ దెక్కు నవెచ్చము చేయుచుందుర
[illegible] సంఘములు భవ్యవిభూతిఁ బెలంగి యెప్పుడున్.

క॥ వేదుక నజుతో వాదం । బాడఁ బులెకి తాంగునగును [illegible] పురాల [illegible]
బాడ [illegible] తజలనిధి । బాడబులని జొము లెల్లఁ బ్రఖ్యాతి సేయున్.

క॥ మారు [illegible] కారములఁ బలు । మారును నిరసించు రాకుమారు లపీటన్
మారెంచ లేకవసింబరి । మారుతురావరులఁ బ్రాణము మారుగ నెపుడున్

క॥ ధనదుఁడన పేరుమాత్రము । తనకబ్బెం గాక పిలిచి ధనమొసఁగకి
చ్చెను యషుఁడంచు నెంచుచు । ధనమిత్తురు బుధులఁ బిలిచి తద్వైశ్యుల్.

క॥ ధరణీసురాంఘ్రిసేవా । నిరతులు శ్రీరంగభర్త నిపుణులు [illegible]
జరసము [illegible] హర్షులు । [illegible] యశ [illegible] జనంబుల్

సీ॥ వలసొప్ప నీబండపలె నింతివారికన్న పండగా పలె నేని యుండుకొనుము
కనుగొని మొన బంతులానక నిప్పుడున్న గోరంట బంతులఁ గోరుకొనుడు
మారు జేరము [illegible] కెక్కినారు నన్న మరుమాటపేలగు మాయెడలను
ననమోవిచిపురునకును వెల యెంతన్న ప్రియమంచు [illegible]
యనుచుఁ దనముఁ [illegible] ముకు । [illegible] ప్రియ నవము

లాసఁగుచున నెయ్యులఁ గ్రుచు సంగరఁదు । నందము నెప్పుడును గొంచుందుముఖులు.

సీ॥ తిలకంబులలరించిలిలకంబులౌగి ఫాలఫలకంబులఁ ముద్దుగులుకడిగ్గి
యుంపంబులగు నంచి రంగు లెస్స దానడంబు తొగుల్లలఁగనలఁది
సింగారముగనున్నబంగారు తొడవులుపొంగారు పేడ్కఁ జేసరి దాల్చి
యున్నతైనవిలువ వేఁదురులైనసన్నంపు వలువలుకంగులు వాగరి ౘ్ఛి
యంగభవకేళిగోదాయంబివియ్య । పల్లపలవాననమున సల్లపించఁ
బొంకుమీఱంగ విహరించుచుండు నెప్పుడు । వారకాములకిలఁ బెనవారితముగ.

శా॥ కుంభగ్రస్తిపరాగ్ని చే బలవమనంగుంశోభర్రి కాంచున
జ్జృంభద్వేషము నేలిపత్రమునదకున్ శంకించిదందవ్యూహ
గంభుండావిభుచెంతఁ జేరినమహాత్ర శ్రీయిలత్సైవదిం
గుంభిత్రంబు లస్త్రముండు నెపుడున్ గొటాన నొట్టిష్వన్.

క॥ గురుతున్నట్ల తెలుగు ఘోటకి సంఘముతోడ నెంతయున్
బగ విడనాడి వేహారియంబులు నాయునిశాసనాథ శం
కగులనుజేసైన నదికలుగు పైరము ఊర్వలేక యా
కరశిన యుండె నిధ్యమెది కానిదవానికి నట్టులేటికిన్.

గీ॥ రాజహంస ప్రభలచేత రాత్రి పగలు । పెనపువిరియమగాలి పొస్పుచుగొమురుజావ
రాజహంస ప్రతతులచే రమ్యమైన । సకలకలగారు నిర్ఝరు సరములలర

సీ॥ [illegible] ఫల పల్లవాధార లసతు శుక పికాది విహంగ శోభితములు
చంద్రసూన విస్ఫురితసుగంధాత్మ నదిత [illegible] దివలములు
సతత విహార సంచార నారీ రమణీయ గీత విరాజితములు
సౌలభ్యమానో పేత ఘూర్ణి [illegible] ఛాయా సమన్వితములు
[illegible] సహకార [illegible] । నారికేళ కపిత్థ [illegible]
[illegible] ఘనజాతి [illegible] । [illegible] నిష్ప [illegible] వనములు.

సీ॥ లలిత హస్తములను నలుగు విప్రోత్తములైన [illegible] లెల్ల
గామధేనువు [illegible] గోవులెల్ల [illegible]
వలపొప్ప [illegible] హయములై రావణములను వారణములు
[illegible] తాడు కానీకిఁ [illegible] బహురంగు
[illegible] యందుప్పతి సేవ । [illegible] నివ్వనదుకు
[illegible]

సీ॥ ఆడఁడు స్వప్నంబులందైన నెప్పుడు మాటఁదప్పి యసత్యభాషణములు
చూడఁడొకప్పుడైన సురుచిర సౌందర్యవరవధూజనముఖపద్మములను
వీడఁడెంతటి యవివేక చిత్తులైన శరణువేడిన భీతజనవితతుల
నోడఁడత్యుగ్రరణోర్వీస్థలులనైనఁ జలితుఁడై శాత్రవసంఘములకు
నతఁడు రాజేంద్రమాత్రుఁడే మఱిఁ దలంప । నర్థదారిద్ర్యతిమిరాంశుఁడమితయశుఁడు
భవ్యశివదేవరాయ భూపాలసుతుఁడు । భూరివిభవుండు భవ్యాంగభూధవుండు.

గీ॥ ధర్మగుణకాండములె చాలఁదనకుఁ దోడు । గాఁగ నరులను రక్షించు గణనలేక
ధర్మగుణకాండములె చాలఁదనకుఁ దోడు । గాఁగ నరులను శిక్షించు గణనలేక

సీ॥ అల చందురుని యందు గలకందుఁగని ముందు పలు చందముల నిందలిడి నొనర్చి
ఘనలీలలను శూలిగిరిమూలమున నిలుమనుబోలు రుచి జాలమును హసించి
తగసీరి పైభూరి తరహారి యగుచీరఁగని సారెకునుఁ గేరి విమతిమీరి
పికవాణియగువాణి పృథువేణి గలపోణి మినిజాణతనమున మించనాడి
కుందమందార విశదారవింద చంద । నేందుమణిహార తారకాహీరవార
ముఁదిరనవ్వులిగొనరించుఁ జలము మిగుల । వసుమతోడుత నమ్మహీవరుని కీర్తి.

సీ॥ కోరినయప్పుడే కురియును వర్షంబు భూమిఫలించు సస్యతతము గాఁగ
మొదవులు పాలిచ్చు మూడువేళలయందు విడువక కాచును వృక్షతతులు
వెరవిన పశువుల్వెఱుఁగ రెవ్వారైనఁ జోరరుగ్బాధలు సోకుటరిది
జలతృణోపేతమై విలసిల్లు ధారుణి నిత్యోత్సవము లొప్పు నఖిల దిశల
జనులు కలనైన గలహంబుఁ గనుటలేదు । జాతిభేదంబు దప్పక జరుగుచుండు
జలరుహాప్తాన్వయాంభోధిచంద్రుఁడగుచుఁ । దనరు భవ్యాంశువిభుఁ డేలు ధరణియందు.

గీ॥ పతితపుణ్యవ్రతలు గుణోన్నతలు పతిక । హితలశేషజగజ్జననుతలు భాగ్య
వతులు రూపున మారటరతులు సుమతు । లతులసౌజన్యయుతలిద్ద రతనిసతులు.

గీ॥ వారిలోనగ్రవనజాక్షి చర్లాంబ । మఱియుఁ బిన్నపొలఁతి మల్లికాంబ
సవతులెరసులేక సతతంబు మెలఁగుచు । సవతులేక యుంద్రు సఖ్యమునను.

సీ॥ కమనీయమేఘరాగఘటితభూరినితంబ పోషితాశేషసద్బుధకుటుంబ
సుందరాస్యప్రభానిందితశశిబింబ మధురోష్ఠవిహసితమహితబింబ
చికురకోమలకాంతిజితమత్తరోలంబ కేవలతరకరుణావలంబ
యానావధానప్రహసితకాదంబ నిఖిలపావనావనప్రశంబ
గురుజనానందకరలసన్మానిశదంబ । సేవకాశేషఫలప్రదానసాంబ

శివ చరణ భక్తి వాసనాంచిత కదంబ।సతత సత్యవ్రతాలంబ చల్లమాంబ.

శా॥ ఆ చల్లాంబ విలాసవైఖరులు భాషాధీశ భోగీశులున్
వాచా ప్రౌఢిని బల్కఁజాల రల గీర్వాణాబ్జ పత్రాక్షులం
దా చెల్వం బొకయింతయుం గలుగదిల్లైనట్టి యా రేమతో
భూచక్రంబునఁ గల్గు నిందుముఖులం బోల్పంగ సిద్ధాంతులే!

చ॥ కిలికి పదద్వయంబునకుఁ గ్రక్కున నోడిన శ్రీడఁ గచ్ఛపా
వళి తలఁజూపఁ జాలక జవంబున లోతగు నీటిలోఁ బడెం
దలరఁగ నెఱ్ఱతామరలు దట్టపు కాంతికి నోడి తప్పదం
బులఁబడి యెప్పుడున్ వదలిపోక భజించునహర్నిశంబులన్

గీ॥ సఖియ జంఘా యుగంబుతో సాటిరాఁగఁ దలచి యెదిరించి నోడి డెంపమునఁబలియు
భీతచేఁ గాదె పొట్టనుపిగులుచుండుఁ। గలము ర్భంబు పెల్లనగ్రముములతోడ

క॥ సరి మునపౌండలతో మునె।సరిపోలఁదలఁచి మూఁచరక్కఁ దనకటుల్
వెరజిరి తరుగు గాకి టుత్తరమగునే పిల్లపిల్లతరములఁ దనుకున్

క॥ కిలికిపిరుందులకెనఁగాఁ। బులినములిఁ మంతలెములఁ బోలెను సౌకవోఁ
దలతుల చునుచుండెకువే। దలఁకులయన సేలవానితో సరిగునే

గీ॥ అలివనపిలకు నోడి రాయంచమొటులు। లరయ నిలుపెల్ల వెల్లనైయూర్మలోన
పద్మకోంఢంబు సాధించి దలఁపి రాకి। కిములజుని నొవపిపికె మొకారణంబు

చ॥ వికసిత విగ్రహ మస్నరణ చేసమున ముదితకు నేధిపం భమముల్
పరయును జేసి తల్పి చెత భక్షణ సేయునున్న గౌతృప్రకోలు గా
గుకుపిందసూక్ష్మ మధ్యముని కుంచగనోడియుప్పి శ్యమెప్పుఁగా
కెరవు గుణంతరాశిముల నట్టువసింపని సేలవాసనే.

గీ॥ లలనవళులెప్పుడును వాకుసించియుండు। నిలుకిడి నొకింత నుమి లేకి చలనమొందు
చుందునంచును బలుమారు నుల్లసమున। భంగి తనునగ్రి జలధితరంగములకు.

చ॥ పాలఁతి నాయాసుర లరులకుఁ బొందునునా గిగుహన్ననమున
సారవప మాధగిద్వయు మిళిస్ఘన లేపన దివ్యసౌరభం
బులపాలయాద్రి శృంగ సముపంచిత చంచలము పవందనా
సిల పానుచుండయవ్వొడలి నిల్చి నసీలభుజంగ మోయనా.

చ॥ చరమున జంద్రుడెంచఁగను జక్కవఁ వాచెలిగు ప్రవాసాలై
పాలుపుగిని స్రవించి మడిఁబూనిన సాధ్వసనల్ల దీరతి

ద్విలసిత నామధేయమున వేమరుఁజెల్వగునట్టిచంద్రస
మ్మిళితములైవసించుఁజెలిమిన్ మనెనోయననొప్పునెప్పుడున్.

క॥ బిరిచెండ్లు నిమ్మపండ్లును । గిరమొప్పగు పసిడిగిండ్లు కరికుంభములున్
సరిగావావరవర్ణిని । గురుకుచయుగళంబుతోడ గోరంతైనన్.

క॥ గళమునకునోడి శంఖము । గళగళమనిపలుకుచుండెఁ గలకంఠంబుల్
పలుచోఁదంబులనయ్యె । కలికిస్వరమునకు నోడిమలినములయ్యెన్.

సీ॥ వనజాక్షికెమ్మోవి కెనఁబోల్పఁదగునని పల్కుదశాల్ గావె పల్లవములు
శుకవాణియధరంబునకు సాటిరాదనంచుఁ గీర్తింపఁబాల్గావె కెంపులెల్ల
సెలనాగ పెదవితోఁదులయంచుఁ బొగడంగబిలువ దేరునుగావె విద్రుమంబు
లింతివాతెఱతోడ సీడనంగన సంధరహితంబు నగుఁగాదె రక్తకంబు
నరయనెందులతోఁ బ్రతియనఁగవచ్చుఁ। బలుచనై తేనెలూలుకుచువిలువఁదెగిక
సతతఘనసార సౌరభోన్నతులఁదనరు । కంబుకంధర రదనాంశుకంబునకును.

క॥ తలతలమను వజ్రంబులఁ । దలతలమను నిందువదన దంతమరీచుల్
కలకలమనియెడు రాచిలు । కలకలమనుపుల్ గలంచుఁగలికిమృదూక్తుల్.

ఉ॥ తామరసాక్షి వీనుగవతానవ వంక్యులనెంచఁజాలుఁద
త్కామినితళుక్కుచెక్కులల కామునిచేతిమెఱుంగుటద్దముల్
సామజగామన నాసికము సంపఁగిమొగ్గల నెగ్గులాడు నా
కోమలిలోచనంబులు చకోరగణంబులనేలు నెంతయున్.

క॥ వనితారత్నంబునకుం । గనుబొమలందమున మీరుకందర్పునిచేఁ
దనరెడి సింగిణివిండ్లో । యనుచున్ జనులెల్లఁజూచి యభినుతిచేయన్.

మ॥ నెరినజ్ఞాహ్వయమిర్వ్యరందు నలరన్నీరేజతారేశులా
తరుణీరత్నము ముద్దునెమ్మొగము చందంబందవాదించుచో
సరసీజావళి మోడెఁగాదనియొరుల్ చర్చింప సర్వోర్వికిం
గరమాహ్లాదముచేయుచంద్రుఁగని ప్రుక్కున్ వానికళ్లేటికిన్.

క॥ నీలంబులమృదుతరశై । వాలంబులఁ జారుచమరవాలంబులన
ద్రోలంబమేచకాంబుద । జాలంబులసేఁజాలు సఖిచికురంబుల్.

సీ॥ జలజాక్షిమనుకురుల్ శైవాలలతికలు రాజాస్యవళులుతరంగతతులు
కలకంఠిలోచనంబులు గండుమీనులుసుమ గంధివిమలహాస్యములునురువు
లతివకంఠము దక్షిణావర్తశంఖంబు భామచన్నుబ్బలు పర్వతములు

కామినీమణిజంఘికలు మకరంబులు చానపిరుందులు సైకతములు
గంధగజయానచరణముల్ కచ్ఛపములు।రమణిహారంబులెల్లను రమ్యమణులు
తరుణి ఘననాభిసుడియనఁదనరుచుండుఁ । గాఢనవిలాసజలరాశి యావెలంది.

వ॥ ఇవ్విధంబున ననన్యసామాన్య యావన సౌందర్య సద్గుణ కదంబయగు చల్లమాంబయు నఖిలగుణంబుల నప్పరమపతివ్రతారత్నంబున కెనయందగు మల్లికాదేవియుం దనకుఁ బ్రియపత్నులుగా నభీష్టభోగంబులనుభవించుచుండి యారాజపురందరుండొక్కనాఁడాత్మగతంబున నిట్లని వితర్కించె నంత.

చ॥ సిరిగలనాఁడె మానవుఁడు శేషజగద్విదితంబుగాఁగను
స్థిరతరమైనకీర్తులను జెందుటమేలగు నట్లుగానిచో
సిరియును లేమియుందలఁపఁ జీకటివెన్నెలవాసిగాకయె
వ్వరికిని లేతప్రాయమును వార్ధకమున్ గురిగాదెమేదినిన్.

గీ॥ ధనముగల్గియుండ ధర్మంబు సేయక । యున్ననదియుఁబరుల కౌదవుఁగాదె
తేటులెల్లఁగూడి తేనియఁగూర్చిన । నొరులకబ్బినట్టులెఱుఁగుకొనిన.

గీ॥ చెలఁగుచౌశీతిలక్షల జీవరాసు । లవనిఁజరియించి నరకంబులనుభవించి
యంతమీదట మనుజుఁడై యవతరించి । తేటపడఁగ సమస్తంబు తెలిసియుండు.

ఉ॥ అట్టిమనుష్యదేహమటు లబ్బినయప్పుడె భక్తిమీరఁగా
గట్టులరేనియల్లునిజగద్విభు నీశ్వరునిందుశేఖరుం
గట్టిగఁబూజ సేయుచునుఁ గౌతుకలీలలఁగీర్తికాంతఁజే
పట్టితుదిం దిరంబయిన భవ్యపదంబునుఁజెందమేలగున్.

క॥ అడిగినవస్తువులొరులకుఁ।గడువేడ్కనొసఁగి ముజ్జగంబులకుందా
నొడయఁడగునట్టి శంభునిఁ । దడయకహర్షింపఁజేతుఁదథ్యముమీరన్.

క॥ ఈవిధమున వ్రతకార్యముఁ।గావింపఁదలంచుచోటు గావలయుఁదగ
న్పావనతరగురుదీక్షను । ధీవరులగువారలకు నధికతరభక్తిన్.

క॥ పొసఁగగురుచరణయుగళము । వెసఁగాంచిన యపుడెతొలఁగువెఱచియఘంబుల్
విసవిసఁబవనుఁడు జవమున । విసరినవిడిపోటుజలదవిసరముభంగిన్.

మ॥ వనజాతప్రభవాండమండిత జగద్వ్యాకీర్ణుఁడైయొప్పుభ
ర్గునిఁగాంచన్ గురునాశ్రయింపవలయుం గుంభాంతరాపూర్ణద
ధ్యనిశోద్యన్నవనీతమారయఁగఁదధ్యంబొప్పనెల్లప్పుడున్
ఘనమందారమునాశ్రయించుకరణిన్ గౌతూహల ప్రక్రియన్.

సీ॥ బహుజన్మజనితమౌ పాపాబ్ధికినినావచర్చింప సద్గురుచరణసేవ
కమనీయపుణ్యలోకప్రాప్తికిని త్రోవచర్చింప సద్గురు చరణసేవ
చిరతరైశ్వర్య లక్ష్మీప్రదంబగు శ్రేవచర్చింప సద్గురుచరణసేవ
దుష్కర్మరుక్సంహతులకు నౌషధసేవచర్చింప సద్గురుచరణసేవ
వనజసంభవ ముఖ్యగీర్వాణబృంద । ములకుఁగానంగరాని శంభునిపదాబ్జ
దర్శనంబాత్మఁగోరినధన్యమతుల । కిరవలరుతేవసద్గురుచరణసేవ.

క॥ అనితలఁచి యాక్షణంబున।దినకరకులజలధి శీతదీధితియగున
జ్జనపాలవరుఁడుకౌతుక । మునఁదనరారుచును వేగమునఁబయనంబై.

సీ॥ గములుగూడుకకురంగముల చందమునవేగమునఁబారెడు తురంగములతోడ
నరులకచ్చెరువుగాఁ దరలియాడెడు పెద్దగిరులఁబోలెడుగంధకరులతోడ
నతులు సేయఁగఁజాలు గతులఁజెల్వలరారు నతులశతాంగ సంహతులతోడఁ
గుటిలారివరులఁ గోమటులఁజేసెడి మహార్భటులుగల్గిన వీరభటులతోడ
హితులతోమాన్యులగు పురోహితులతోడ । బుధులతోడనువంది మాగధులతోడ
మఱియుఁదక్కిన పరివారమరుదుమీఱఁ । గొలువఁజనియెనిలాభర్త గురునికడకు.

క॥ అటులగిరికనియె నరపతి । పటుశైవకథారహస్యభాసురహృదయున్
ఘటితాఖిల జనకామున్ । నిటలాక్షపదాబ్జభక్తినిధి నాచార్యున్.

క॥ కనుఁగొనివినయంబునఁబద । వనజంబులకెఱగి లేచివసుధాధిపుఁడో
య్యనముకులితకర తలుఁడై । వినుతింపఁగఁజూచిగురుఁడువెననిట్లనియెన్.

మ॥ క్షితినాథోత్తమ! నీకునీసతులకున్ క్షేమంబె? నీమంబుతో
సతతంబుం బ్రజనేలుచుందువె? నీసైన్యంబులెల్లంబలో
న్నతినొప్పారుటఁజేసి శత్రువరులన్ మర్దించియిష్టార్థముల్
కుతుకంబొప్పఁగధారుణీసురులకుం గొంచింపకీఁజూతువే?

క॥ పరమర్మభేదనుండును । చిరమతిమంతుండు హితుఁడుశిష్టవ్రతుఁడున్
పరకులజాండుమఁగరుణా । నిరతుండును నైనమంత్రినీయెడఁగలఁడే?

క॥ దేవాధీశ్వరునకుమును । జీవుఁడుదామంత్రియగుటచే ఘనుఁడయ్యెం
గావునవిభవముఁగోరిన । భూవిభునకు మంత్రివరుఁడు భూషణమరయన్.

ఉ॥ స్నానము సేయునీమమును శంభుపదార్చనఁ జేయుమర్త్యుఁడున్
దానలఁగల్గుసన్యమును వారిరుహాహితుఁడుండు రాత్రియున్
మానినిగల్గుసౌఖ్యమును మంత్రివరేణ్యుఁడు గల్గనొప్పున

భూనవనాథు రాజ్యమును మానుఁగఁ జేటవహించు నెంతయున్.

వ॥ అట్లగుటం జేసి నేర్పరి యగుమంత్రిగల రాజు రిపులం జయించి యక్షీణ రాజ్య సుఖంబు లనుభవించుం గావున సప్తాంగ బలంబులకన్నఁ బెద్దయగు మంత్రాంగబలం బు పరిగ్రహించితివే యని మఱియు భవదాగమన ప్రయోజనంబును సవిస్తరంబు గాఁ దెల్పుమనిన నద్ధరావల్లభుండిట్లనియె.

క॥ జనసుత! మీరాజ్ఞ యొనం। గినరీతి నొనర్చినాఁడఁ గృతపుణ్య! భవ
ద్ఘనకరుణను నేనిచటకిఁ। జనుదెంచుట మీపదాంబుజంబులఁ గొల్వన్.

సీ॥ గురునాథ! జంగంబు గోరిన వస్తువు లెద్దియైన ముదంబు నివ్వటిల్ల
నొసఁగి జగంబులం దసమాన కీర్తులఁ జెంది గిరీశుఁ డానందమొంద
నట్టుగావించెదనని తగనూహించి వ్రతము గైకొనఁగోరివచ్చినాఁడ
మీర లిందులకిచ్చ మెచ్చి యాదరమున నీక్షింప నిప్పుడే దీక్షయొసఁగి
భూతినొక్కింత నొసటిపైబొట్టుబెట్టి। పాదతీర్థంబు మూర్ధంబు పైని జల్లి
యాజ్ఞదయసేయుమనుటయునతనిఁజూచియద్భుతంబొందియాచార్యుఁడనియెనపుడు

ఉ॥ ఓనరనాథ! భూరిసుగుణోన్నత! నీవిపుడాత్మలోపలం
బూనినకార్యమూపవనభుగ్వరకంకణుఁడైననిష్ఠతోఁ
డానొనరింపఁజాలఁడట ధారుణిలోజను లెట్టు నేర్తుర
ట్లైనప్రయోజనంబునకునర్హమె నీకిటులూహసేయుటల్.

ఉ॥ ఇప్పటిభక్తిమార్గమునరేశ్వర! చిత్తమునందునెప్పుడుం
దప్పకనిల్పఁజాలుదువె? తద్విధమెంతయుదుర్లభంబునీ
కెప్పగిదింబొసంగు? వసుధేశ్వరులెక్కడ! చెప్పఁబోద్యమై
యొప్పువ్రతంబులెక్కడ? మనోభవరూప! యెఱుంగఁబల్కుమా.

క॥ ఇచ్చెదరనుచోటికిఁగడు। వచ్చెదరార్యులుచెలంగివారికిఁగృపతో
నిచ్చల్గలుగుపదార్థము। లిచ్చెంబెంచుకయులేకయొసఁగన్వలయున్.

ఉ॥ ఆరయఁబుత్రినైనసతినైనఁధనాభవునైనఁగాంచనా
గారములైనఁజెల్వమగుకాయమొకించుకఁగోరిరైనయా
ధారుణినైననిట్టిశపథంబొనరించినచోటవేటుగాఁ
గోరికమొంతచేదనకగొబ్బునభీవలయున్ముఖాళికిన్.

చ॥ ఘనులగుదెంచియాఁదరముగానిపదార్థములానతోఁడఁగో
రిరమొదనీయఁజాలకధరిత్రిపయిన్నగుబాటుఁజెందుకం

కొను విను భూవరా! మునుపటింబలె నూరక మరతో వసిం
చినదియె మేలు సుమ్ము శశిశేఖరు నెమ్మదిఁ బూజఁ జేయుచున్.

క॥ అదియును గాక యొకమొడగుంటి। వదలి వెనక్ శిష్యవరుఁడు వ్రతభంగము చేఁ
బొదవినయప్పుడె కోపించుకఁ। గొదవంటుఁ జుమీ! తలంపఁ గురునాథునకున్.

ఉ॥ నావుడు రాజశేఖరుఁడు నవ్వలరన్ గురుఁ జూచి పల్కె నో
దేవ! భవత్ప్రసాదమున ధీరత మీఱఁగఁ దద్వ్రతంబు పూ
ర్ణ్వవరులెల్ల మెన్నఁగను వేడ్కనొనర్చెద నంశయంబు మీ
భావమునందు నిల్ప కకృపామతి నా నతియా వెశిగ్రహతన్.

మ॥ అరవిందోదర తుల్య పుణ్యయుత కార్యారంభ సంరంభవి
స్ఫురితాకీర్ణ దృఢాంతరంగ మితరంబుల్ గోరుటల్ సేర్చునే?
చిరగీర్వాణతరంగిణీ విమలవీచీజాలలీలానిరం
తరసంతోషిత రాజహంసమిర వాందం జేరునే వాగులన్?

వ॥ అదియునుం గాక.

సీ॥ సతిసమ్ముమును హరిశ్చంద్రభూనాథుండు సత్యంబు నిలువఁడే జగమెఱుంగఁ
దనతండ్రియానతిఁ దప్పక మహి వీడి రాజ్యంబు వదలఁడే రాఘవుండు?
శిబిచక్రవర్తి వాసిగఁ దొల్లి డేగకుఁ గొనకొని దేహంబుఁ గోసియీఁడె?
ఘనతమీఱఁ బరోపకారార్థము దధీచి తాన స్థులొసఁగఁడే తను విడిచి?
వారలెల్లను బుద్ధిమన్నారె యిట్లు?। నలితంబగు ప్రఖ్యాతి వెలసెఁగాక
వినుము గురునాథ! యిఁకనెక్కలనఁగనెందు। కటులవక్కర్తి నిలిపెదన నియంద.

ఉ॥ జలనిధులింకినన్ ధరణిఁ జంద్రుఁడు గ్రుంకిన మేరుజంకినన్
జలజలమంచుఁ జుక్కలు కృశించుటయైన భూమి గ్రుంగినం
గులగిరులెల్లఁ బెల్లగిలి కూలిన జక్కరులోలి బ్రుంగినం
బొలుపుగ నీవ్రతంబు విరమింతునె శంభుని వుండు మెచ్చఁగన్.

వ॥ మహాత్మా! మీయనుగ్రహంబు వలన మస్మారణంబు నంతోషించుచున్నయది మీరింతల
మువంశంబు నంతక శ్రీగురుం డానతియవలయునని ప్రార్థించిన.

క॥ ఇన్నివిధముల నీమది నెన్నుచుండి। నట్టి గురువిహితముగల్గు టైన
భూమిపాలక! నాకు తెలిపితివి। భూలోకనాథున సెప్పింపు ఖ్యాతి మీకు.

క॥ కరుణారసపూరితహృ। త్సరసిజుఁడై యప్పుడు గురుఁడు జనపతితో నటుల్
పరగున వాలితుంకించుక। విరమునని డియాజ్ఞ నొసఁగదినకరములుఁదున్.

క॥ శరణార్థియగుచుశిరమున । గురుపదతీర్థంబుఁజల్లుకొనిసద్భక్తిం
బరివర్ణించుచునొయ్యన । మరలెంబురికధికసంభ్రమంబలరారన్.

ఉ॥ అంతఁగొంతలేకబలమంతయుఁజెంతననంతవాజులన్
దంతులనెక్కియొంతయునిశాంతజవంబుననంతకంతకుం
బంతముమీరవింతలుగబంతులుసాగినొకంతరాఁగభూ
కాంతుఁడుసొచ్చెనప్పురముకాంతలుసేసలఁజల్లుచుండఁగన్.

చ॥ అలికులవేణులెల్లమణిహర్మ్యతలంబులనిల్చిచెల్వుగాఁ
గలువలునాణిముత్తెములుగాథములుగాఁబయిఁజల్లనప్పుడ
జ్జలజహితాన్వయుండలరెఁజారుతరంబుగఁదారకాగణం
బులుబలుదిక్కులంగొలువఁబొల్పుగుచల్లనిచంద్రుఁడోయనన్.

గీ॥ రమణఁదవుకొత్తమేదినీరమణునకును । బసిఁడిపళ్లెరములనుదీవములనుంచి
రమణులతనునికంఠహారమణులనఁగ । నిచ్చలలరుచునారతులిచ్చిరపుడు.

గీ॥ ఇందుకాంతావళులభావమొల్లఁగఁఅఁగ । రాజువయఁబర్వతముసుఁజేరంగఁజెలఁగి
యిందుఁగాంతావళులభావమొల్లఁగరఁగ ।రాజువయఁబర్వతముసుఁజేరంగఁజెలఁగి.

వ॥ ఈచందంబునఁ బౌరసుందరీ సందోహం బందంబగు నానందంబు డెందంబులం
గ్రందుకొన నందందపయిం దొలంగించెడు కుందాది సుమబృందంబుల గంధం
బుబుపొందుగా హృదయారవిందంబులకు విందొనర్ప వందిమాగధులు సుందర నం
దడిగొనివినుతింప దివ్యదుందుభి నాదంబులు చెలంగఁ గందర్ప సుందరుండగు న
వ్యసుంధరాపురందరుండు మందహాసం బొదవ నిజమందిరంబు ప్రవేశించి తనయం
దుముఖులుం దానును సుఖంబున వసించెనంత.

మ॥ సరసీజోద్భవరుక్మకారకుఁడుసుప్రస్త్రీమణింబ్రేమతోఁ
గరమింపొందనలంకరించుటకుఁజోకంగాఁచితానీతిలోఁ
బరగన్ముంచివేయట్టిమేల్మియగుబల్బంగారపుంబూఁతయ
స్ఫురణన్భానుఁడువచ్చెమూఁడునిధిజక్రుంగుంచెనాకుక్షుణ్ణన్.

గీ॥ రాజకువలయములరింపరాఁదలంచు । పెంచినయుయాధికారికట్టించినట్టి
భవ్యకల్హారతోరణపంక్తియనఁగ । సాంధ్యరాగమువిలసిల్లెసాంద్రముగను.

మ॥ గురుపద్మాకరిణింబ్రదోషకరుఁగన్గొంచుదుర్వారుఁడై
కరురాకల్ మదినెంచివక్షనిసువక్త్రింబుంగమన్వంచెనా
ట్లరయంబున్యావరమాయనుల్ ధరణినత్యంతోగ్రతోసాక్షులన్

నరవిసన్నాననొల్లకుందురుగదా చర్చింపనెంతేనియున్.

సీ॥ విటులపైమదనుండు వెడలుచో దిక్కులఁ గ్రమ్ముపికాళిసంఘమ్మునంగ
మిగులనిశాకాంత మేల్ముసుంగు దొడుకొన్నలాలితనీలచేలంబనంగఁ
బద్మబాంధవునితోఁ బాసి వర్తించు వాసరలక్ష్మి ఘనదుర్యశంబనంగ
నజుఁడు విష్ణుపదంబున మరఁ బూజించినఁ బరగు నిందీవరప్రతతియనఁగ
నవనిఁ దము నెందుఁ జూరనీక దవిలెనంచుఁ। దపనుఁడు పరాఙ్ముఖుఁ బడెనింకఁ దాఁగ నేల
ననుచు గిరిగుహలందుండి యొనరవెడలు। కలుషతతియనఁ బర్వె దిక్కులఁ దమంబు.

గీ॥ పేర్మిరేఁడు కుముదినిఁ బెండ్లియాడ। రమణఁ బఱతెంచు ననిలిమిరమణి చదలు
మంగళంబున వేచినమంగళార్థ। లాజలవరుసఁ దారకల్లనఁ జెలంగె.

గీ॥ దృఢతమోభూతబాధితదిగ్వధూటిఁ। బ్రోవఁ దక్కలఘనయోగి పూన్కఁ దెచ్చి
పట్టిబల్విడ్వి టీయననబ్జవైరి। యురుతరశ్రీలఁ దానంతనుదయమయ్యె.

సీ॥ అజుఁడు చకోరామరావనార్థము నిల్పఁగొమరారునమృతంపుఁ గుండయనఁగఁ
బతిరాకకును నిశాసతి హారతింబట్టు బాగైన రజతంపుఁ బాత్రయనఁగ
ఘనపాంథహృత్పద్మవనములు గలఁచంగఁ దవిలియేతెంచు చౌదంతియనఁగఁ
దొగకన్నెముదమందినగుగాక యనుచుఁ బ్రాజ్ఞగము చూపెడుదర్పణంబనంగ
విశదకాంతులనంతంత వృద్ధిపొంది। శీతకరబింబమింపొందఁ జెలఁగి దిశల
సాంద్రతరముగఁ జంద్రికాసమితిదనరెఁ। గోరికలమీఱి కేరంజకోరకములు

వ॥ అయ్యెడ.

సీ॥ పట్టైనసిగలపైఁ బట్టుబొందులు జుట్టి వలిపెగుడ్డలఁ బొంకమలరఁగట్టి
సొగసుగా నుదుటఁ గస్తూరిరేఖలు దీర్చి కడఁగి ముత్యాలచౌకట్లు గట్టి
కరములఁ బచ్చలకడియంబులొగిఁ దాల్చి కంఠమాలికలు చొక్కముగ నించి
చలువదుప్పటులుపైవలెవాటుగా వించి కరమొప్పు జందనగంధమలఁది
మల్లెపూదండలింపు శోభిల్లఁ బూని। పంచుటాకులు కపురంపు బాగలూని
పరగఁ జేపట్టియొయ్యారిభామలెనఁగ। విటులు విహరింప సాగిరవ్వేళయందు.

చ॥ చెలువగు పెన్నెరుల్ దళుకుఁ జెక్కులు నిద్దపు ముద్దుమోములుం
గులుకుమిటారిచన్గవలు గొప్పపిఱుందులు వాలుఁజూపులు
న్గిలకిలనవ్వులున్ మిగుల నేటగు గాటపుసూటిమాటలుం
గలిగి విటావళిం దిరము గావలపింతురు వేడ్కలర్తిలిన్.

చ॥ చిలుకలతేజి నున్జిలుకు సింగిణివిల్లును దేఁటినారియున్

బలుజిగురాకుజాలుసువర్ణప్రియసైన్యము పుష్పదూతులు న్
జెలఁగెదు మీను టెక్కెమునుఁ జెన్నొదవన్వెడలె న్విటారిపై
బలయమరుద్వసంతఘనమంత్రులఁ గూడి రతీశుఁ డయ్యెడన్.

క॥ పుండ్రేక్షుచాపమున నగడు । వేంద్రపుబాటమ్ముఁ దాటి విరహిజనులఁ జె
క్కాంద్రనపుడేసె మన్మథుఁ । డెంద్రాయని కొమరుఁ డుదయమ్మౌ నెదురుటయే మిన్.

చ॥ బలకులబాజుఁ దీర్చి నిజబాణపరంపరలెల్ల నేర్చి, దో
ర్బలమరుదార్పఁ జేర్చి, కనుబాగు కరింగిణిఁ జేర్చి, లీలతోఁ
బలుమఱు నేసి యార్చి, పరబంధరవేణిలఁ దార్చి, నాథులం
గలయఁగఁ గూర్చి నోర్చియల కాయజువైఖరి నేమనేరె! కొమరుల్.

ఉ॥ కౌక్షలనంగనాస్పృపుపుఁ గొప్పలఁ జేరి వినూత్నదివ్యగం
ధమ్ములఁ గేరి పోవిసమితమ్మగు తేనియఁ గ్రోలి సోలితా
ముష్మరమైన కోడి చను ముగ్గల మిప ప్రావలి తాల సా
ఖ్యమ్ములఁ దేలె లీలఁ బురుమావలి యన్ మధుపంబులయ్యెడన్.

గీ॥ అంతఁ గడఁకి నంత కాంతకుఁ డంగజుఁ । డరయఁ దనదు భక్తి నగు నిషుకము
జనుల నేచు టెఱిఁగి సరగ వేగనుచుకై । వడి నివేగుచుక [illegible].

మహాస్ర॥

[illegible] లెంత [illegible] దిక్కులను [illegible]
జుక్కలను సోముఁడు [illegible] లంగిరలజక్కవలు గేరమరుఁ [illegible]
జక్కఁగ విహంగములు జిక్కువడియున్నతమ [illegible] చుకొని [illegible]
[illegible] తేటి [illegible] మల రాజపయిఁ [illegible] చుఁ [illegible]

చ॥ అతులత [illegible] లెల్ల నల రారఁగ నెంత [illegible]
నతజన [illegible] కీర్తి [illegible]
[illegible] యస్వథం [illegible]
[illegible] జంభ [illegible] దంతటన్.

క॥ [illegible] ములఁ [illegible] । [illegible] కలనంతిపురములలోఁగ
[illegible] । పురము [illegible] కుంభము [illegible].

సీ॥ [illegible]
[illegible]

చింతగానలరించి వృషభకేతనములఁ గీములయందెల్లఁ బ్రేమనునిచి
శిఖులకుఁ జక్కఁగావించి చందనమునుఁ గస్తూరియును గూడఁ గలిపి చల్లి
యఖిలజనములు పురినెల్ల నమరఁ జేసి । రప్పటికి ముస్నె యొప్పులకుప్పలయిన
తనవధూరత్నములుఁ దాను ధరణివిభుఁడు । వేగ మేల్కాంచి తత్కాలవిధులఁ దీర్చి.

ఉ॥ తానములాఁడి నీమమున ధౌతపటంబులు గట్టి యంత సం
స్థానమునందు ధర్మ్యమణిసంఘటితంబగు వేదిమీఁదటన్
భానుకులాగ్రగణ్యుఁ డగు పార్థివశేఖరుఁ డాత్మలోన సం
ధ్యాసన వేడ్కతో డశవిధపూజ నొనర్పఁ సాగెనుబ్బుచున్.

సీ॥ ఆవాహనంబువ్వ [illegible] పాద్యము [illegible] ఆసనంబ [illegible] నను
[illegible] నేకిలో కాధార [illegible] కిఁ బాద్యంబు [illegible] గుణసంపాద్యునకు
[illegible] ఆచమనీయ మీశ్వరునకు స్నానంబు వేడ్కతో స్థాణునకును
[illegible] వస్త్రయుగ్మము [illegible] యజ్ఞసూత్రము పరబ్రహ్మమునకు
[illegible] గంధము [illegible] | పుష్పము శ్రాంతమునకు [illegible]
[illegible] ధూపము [illegible] దీపము [illegible] నకు.

[illegible] బాహుమీ పారఁద
[illegible] దీ యుక్తి సీరాజనం
[illegible] రత్నద్రాక్షాదికిన్ విస్ఫుర
[illegible] సమస్కారంబులర్పించుచున్.

[illegible] సిల్లోప్పు [illegible] కపురసౌగంధికముఁ
[illegible] దివ్య దుకూలోల్లసద్బహువిధపల్లవముల
[illegible] గుంగుముల్ కస్తూరికాదికపు [illegible]
[illegible] నారికేళాంబుఫలసెడు పంచామృతములఁ
[illegible] పనపుష్పములను । [illegible] వులను
[illegible] లలితలను । [illegible] భుపూచ.

[illegible] వాద్య నృత్తాది బహువిధానందంబుల నంబికారమణు నారాధించి
యు [illegible] డఁగె.

[illegible]! [illegible] కైలాసవాస! శరదిందునిభహాస! శరణుశరణు!
[illegible]! [illegible]! సనకాదినుతనామ! శరణుశరణు!

వరయోగిజనలోల! దురితాభ్రవాతూల! సురరాజవరపాల! శరణుశరణు!
రణరంగరిపుభంగ! రమణీయధవళాంగ! చతురాగమతురంగ! శరణుశరణు!
నలలితాంభోధితూణీర! శరణుశరణు! । శాశ్వతైశ్వర్యసంయుక్త! శరణుశరణు!
సాధులోకసురోద్వజ! శరణుశరణు! శరణు! విశ్వేశ! భూతేశ! శరణుశరణు!.

సీ॥ పొంకంబుగలమంచిజింకనంకంబుగాఁగొంకకప్రేమతోఁజంకనిడితి
దిట్టతనంబుతో గట్టిగా సామునగట్టులదొరముద్దుపట్టినునిచి
వింతఁగాశిరసుఁబూబంతిగా జాబిల్లి నెంతయునంతసంబెసఁగనిలిపి
మేలైనయేనికతోలుశాలుగఁబూనలీలతోఁ ముమ్మొనవాలుఁదాల్చి
పొసఁగభసితంబుఁబూసియాఁబోతునెక్కు । గాలిమేతరిసొమ్ములఁగనుసరించి
లచ్చిమగఁడుననలువయుమెచ్చిపొగడ । జగములేలెదునిచుఁగొత్తనిగమవినుత.

శా॥ నీరేజోద్భవముఖ్యలౌసురమునుల్ నిన్బ్రస్తుతుల్ సేయఁగాఁ
దారొక్కింతయు నేరరంచును బుధుల్ తథ్యంబుగాఁ బల్కుచో
నో రాజార్ధకిరీట! మర్త్యుఁడిఁక నెట్లో పున్ప్రశంసింపఁగా
గౌరీమానసపద్మషట్చరణ! శ్రీకంఠా! జగద్రక్షకా.

గీ॥ శివశివాయనిసన్నుతి సేయనేర । వినయముప్పారఁబూజఁగావింపనేర
మూఢుఁడననన్నుఁగృపఁజూడుముదముతోడఁ । పార్వతీలోలసంతతభక్తపాల.

క॥ జయజయపురదైత్యాంతక । జయజయశృంగారశైలనవసలశీలా
జయజయనాకాధిపనుత । జయజయలోకాధినాథజయపరమేశా.

వ॥ ఇట్లనేకప్రకారంబులఁబ్రస్తుతించితదనంతరంబ.

క॥ తరుణారుణాంశునిభభా । సురనవరత్నచయఖచితశోభితదివ్యా
భరణోజ్జ్వలాంగుఁడయిన । త్వరతరచిత్రాంబరములుధరియించెవెసన్.

గీ॥ అరయరుద్రాక్షమాలికలలుతమెఱయ । ఫాలమునభూతిరేఖయుఁజాలఁదనరఁ
బసిఁడిపావలుదొడిగివైభవముచెలఁగఁ । గృపఁబువిడెంబుసేయుచుఁగౌతుకమున.

సీ॥ దివిపిక్కటిలఁజెక్కుటెలుఁగులనిడఁబేశ భేరీమృదంగముల్ ఘోరుచెలఁగ
గంతునిచేతిచేమంతిబంతులసంగవంతుదెక్కినశివాంతుఁడుండఁ
తుంబురునారదాదులఁదిరస్తుతిసేయుగాయకుల్ గీతముల్ కడఁగిపాడ
వందిమాగధులుచెల్వొందిప్రస్తుతిసేయఁజేరిభూదేవులాశీర్వదింప
రమణఁజేరివారకాంతలుముందఱనుబిరుదండ । బసిఁడిబెత్తులవేత్రహస్తులగర్వ

రాజితంబునసంతతపురంబు వెడలి । ఘనతనుర్వీశుఁడాస్థానమునకుఁ జనియె.

సీ॥ చాలుచాలునఁ జాలునీలంపుఁబగడంపుఁగంబములొప్పితిలేనికాంతిఁదనర
గారుత్మతపుమణుల్పదియించినట్టిమీలేర్పడగోడలుసొంపుమీఱియలర
నిందుకాంతములఁబాల్పొందనొనర్చినసోపానములువింతశోభలెనఁగ
వెలలేనివజ్రంపువేదికల్పలువాఱగోమేధికపుగవాక్షులుచెలంగ
నతులవైడూర్యపుష్యరాగాదినీల । రత్నవస్త్రపులెంతయురమణమెఱయఁ
గ్రొత్తముత్తెంపుజెత్తులుగోమమిగుల । కొలువుకూటంబునందునఁగూర్మితోడ.

క॥ కురుమగధచోళమాధవ । కరహాటమరాటలాటకర్ణాటకఘూ
ర్జరయవనముఖ్యధరణీ । వరులెల్లఁగొలువభూరివైభవలీలన్.

సీ॥ వేదశాస్త్రపురాణవివిధరహస్యముల్వారునతోఁగవిబుధావళులుదెలుప
సంగీతనృత్తాదిసరసవిద్యాప్రౌఢికదుపేర్మిగంధర్వసంఘములునెఱప
శైవవైష్ణవజైనచార్వాకబౌద్ధశాక్తేయులుతన్మతక్రియలుసెప్ప
కరవాలశూలతోమరఖండిపాలాదిశస్త్రసాధకులుప్రశస్తిఁజూప
రమణులిరుగడవింజామరములువీవఁ । గడఁగిదెబ్బదిరెండగుఘననియోగ
ములఁబనిబిరత్నపీఠాగ్రమునఁజెలువుగఁ । గొలువుఁగూర్చుండెమేదినీతలవిభుఁడు

ఆ॥ అహిబలిపదవిభవంబునసి । గొలువునందియచటఁగలజనములను
గుఱుతిడఁజూచెధరణి । పతిదానపుఁడిట్టులనుచుఁబలికెంబ్రేమన్.

ఉ॥ విసుఁడిపెదయాదిగాఁగబ్బధరిఁగలజంగముకోట్లకెల్లనం
గొనకొనసర్వదార్థములఁగోరినయంతకుపూర్తితోడవే
డనకరయంబుమీఱనయచుసనిర్తుపాధిరాజవా
హనకన్రీతిగాఁగజగమంతయుమెచ్చఁగనుత్సవంబునన్.

గీ॥ ప్రజలకెల్లఁదెలియఁబ్రకటనగావింపుఁడు । నడుగకున్నవారికరయనొట్టు
ఘనయాసతోడఁగోరినవారల । కీయలేనివానికిదియెనొట్టు.

క॥ అనిపలికినఁగలజనులం । బనివడిచాటింపఁబనిచిబాగుగమొగసా
లనుగటుప్రెలఁగట్టిం । చెనుజనములెల్లఁగడువిచిత్రముమీఱన్.

వ॥ ఇట్లు శపథంబుగావించి డిళిలం జాటించిన దన్వృత్తాంతం బంతయువిస్రకమం
బున

సీ॥ కష్టపాలుపైతికట్లవెత్తంబులుకొనఁగనఁక్కఁదుంపనశక్తిముములను

బిడిగంటలును నేకపింఛంపుఁగుంచెలు ఛత్రముల్ పులితోళ్ళ చామరములు
యోగదండంబులు యోగపట్టెడలును గండపెండేరములుఁ గుండలములు
తనువుల భూతిపూతలు కావివస్త్రములమేలైన రుద్రాక్షమాలికలును
శ్వేతకేతనములు రుద్రవీణియలును । పాత్రమగునట్టి రజతంపుఁ బాత్రికలును
తెలుదామరఁబలు వైనశూలములును । మొలక బంగరు గిలుకు పావలును గలిగి.

సీ॥ అతులితవిమలపంచాక్షరీమంత్రంబు మించి కోరికఁ బఠియించువారు
తరుచుగా శైవకథారహస్యార్థముల్ శిష్యవరుల కేర్పఱచువారు
సారెసారెకు "నమశ్శర్వాయ రుద్రాయ పశుపతయే" యనిపల్కువారు
నతుగడ్డునకుఁ గాహళాదిరవంబులు చెలఁగించుచును వేడ్కనలరువారు
చిత్రగతులను గానంబుఁ జేయువారు । సరవితో గద్యపద్యముల్ చదువువారు
నగుచుఁ గోటానకోట్లొక మొగి నినదుచ । సారె రా నేల యీనినచందమునను.

సీ॥ మల్లయ్య వీరయ్య మఱివిరూపాక్షయ్య జడముడి బసవయ్య శంకరయ్య
పిడిఘంటచిక్కయ్య భీమయ్య సోమయ్య శివ్వయ్య హరిణాంకశేఖరయ్య
మరులయ్య సంగయ్య మార్కండలింగయ్య పర్వతనాథయ్య పశుపతయ్య
శరభయ్య రుద్రయ్య కరపాత్రసిద్ధయ్య శితికంఠయోగయ్య శ్రీగిరయ్య
గీ॥ విశ్వనాథయ్య వీరమాహేశ్వరయ్య । యాదిగాఁ బేరుగల్గి మహాత్ములయిన
జంగమస్వాములా రాజనముఖమునకు । నరగఁ జనుదెంచి రత్యంతసంభ్రమమున.

వ॥ ఇవ్విధంబునఁ బఱతెంచిన నృపాలుం గాంచి.

శా॥ ఏరా! భూవర! మాకుఁ గాంచనతురంగేభాంబరాందోళికా
భూరిస్యందనమందిరోపవనభూషామణిశ్రేణులన్
జేరంగా వ్రునఁబల్లెలన్ బశువులన్ లెక్కింపకర్థంబు మా
కీరా । కోరికదీఱ మీఱకిఁక నీవెంతేనియున్ ధీరతన్.

క॥ పాలుపెరుగు క్షురనమునఁ । జాలఁ గరనములు దేసె శర్కర ఘృతమున్
మేలగు కజ్జాయలును నీ । వేళకుఁ దెప్పించరోరి వేగమె మాకున్.

మ॥ అనుచుం గోనజంగమయ్యలకు నత్యానందచేతస్కుఁడై
మనుజాధీశ్వరుఁ డర్ఘ్యపాద్యవిధులన్ మన్నించుచుం గాంచనా
సనములెన్నఁట్టి బహుప్రకారములఁ బూజల్చేసి యశ్రాంతమున్
ఘనధాన్యాంబరముల్ సువస్తువులచేతన్ దృప్తిఁ గావించుచున్.

క॥ అడిగినవస్తువొకింతయుఁ । దడయక యాక్షణమునందె తాత్పర్యముతోఁ
గడువడినొసఁగుచు భూసతి । పుడమిన్ బ్రతివాసరంబు బ్రోదిసెయునర్పన్.

క॥ జంగంబులెల్లనవటభు । జంగమరాజాంగదుని వెసంగొల్చుచునో
జంగములైవసియించెను । బంగరపుమతంబులందు భాసురలీలన్.

వ॥ ఈక్రమంబున నద్ధరాధీశుండతులితధర్మమార్గ ప్రచారుండై ప్రతిదినజంగమారాధనచేయుచుండెనని సూతుండెఱింగించిన నైమిశారణ్య మహామునులంత మీఁదికథావృత్తాంతంబెట్లని యడుగుటయును.

ఉ॥ హారతుషారహీరశరదభ్రనిశాకరతారకాబ్జడిం
డీరమరాళపారదపటీరవియత్తటినీసితాభ్రమం
దారసురేంద్రనాగకలధౌతసుధారసనన్నిభోజ్జ్వలా
కారలసద్విహారసుమకాండవిదారయుదారశంకరా.

స్రగ్విణి॥
చారుకారుణ్యవిస్తారతారేశకో । టీరసైత్యైభకంఠీరవేంద్రాదిబృం
దారకానీకమందారసత్యవ్రతా । చారగోరాజసంచారగౌరీశ్వరా.

తురగవల్గనము॥
ధరణిధరవరశరణచిరశుభదాయకాహరిసాయకా
తరణిశశిశిఖినయనదురితవిదారణాలయకారణా
పరమపురుషహరిహయవినుతపురభంజనాముసరంజనా
హరగరళగళమదదనుజభయంకరాజయశంకరా.

గద్య॥ ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాదలబ్ధ కవితా సామ్రాజ్యధురంధరఘన యశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతంబైన రాజశేఖరవిలాసంబను కావ్యంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీరాజితాఖిలాగమ। పారగ! సురరాజమౌళి భాసురతరకో
టీరా! మణిరుచిరచరణ! । క్రూరాహిత మదవిభంగ! కుక్కుటలింగా!

వ॥ అవధరింపుము నైమిశారణ్య మహర్షులకు నిఖిలపురాణవ్యాఖ్యాన విఖ్యాతుండగు సూతుండిట్లనియె. అట్లు నిరంతరజంగమారాధన దీక్షితుండై యాత్మవల్లభుండు వర్తించుచున్న సమయమున నొక్కనాఁడు.

సీ॥ ఘనమైనతనుకాంతిఁ గనుఁగొన్నచో శరద్ఘనమైనతారకేశకదళిపాఱఁ
బాడవైనజడలదీప్తులుసాంద్రతర బాలజలజాప్తరుచులతోఁ జెలిమిసేయ
నిందుచందురుఁబోలు నిటలభాగంబునరమ్యభస్మత్రిపుండ్రంబు మెఱయఁ
బవమానవశమునఁబల్కు చేతివిపంచిగళరవంబునకు రాగంబుగూర్ప

గీ॥ మండితంబైనదండకమండలువులు। నలరుపటికంపుసరులుమృగాజినంబు
గల్గియరుదెంచెనమ్మహీకాంతుకడకు। భూరిలీలాప్రచారుండు నారదుండు,

ఉ॥ వచ్చుటెఱింగి యానిజనవర్యుఁ డెదుర్కొనసేగ్రమొక్కితో
డ్తెచ్చియనర్ఘ్యరత్నరుచిదీపితపీఠమునందునుంచితా
హెచ్చగ నర్ఘ్యపాద్యవిధులిచ్చి కడున్వినుతించి భక్తితో
నచ్చతురాస్యసూనుకిధరాధిపుఁడిట్లని పల్కె నేర్పునన్.

చ॥ మునివర! సర్వలోకములముఖ్యుఁడ వీశ్వరభక్తిమార్గనం
జనితయశఃప్రకాశుఁడవు నంతతపుణ్యుఁడవీవు మద్గృహం
బునకిపుడిట్లు రాఁగనుట భూరిశుభంబులకెల్లఁ దానకం
బనుదినభోగభాగ్యవిభవాతిశయంబులకెల్ల మూలముల్.

క॥ అనఘ! మిముఁ గోటిపుణ్యులఁ। గనుఁగొను భాగ్యంబుమాకుఁ గల్గుటయెల్లన్.
ఘనమగునిధిఁ గాంచినపే।దనుఁబోలుటగాదె తలఁపఁదాపసముఖ్యా!.

సీ॥ అనవుడుఁ గలహభోజనుఁడు సర్వంసహావరునికిట్లనిపల్కె వలనుమీఱ
రాజాధిరాజ! యారమణీయరతిరాజ! రాజశేఖరపదాంభోజమధుప!
యాచకామరభూజ! హరిదశ్వసిభతేజ! కాంచనాచలధైర్యకలితశౌర్య

పండితజనగేయ భల్లాణరాయ! నీసరివారు లేరు ముజ్జగములందు
నసుగునయ్యలకెల్ల లేదనక యీయఁ। జాలినా పెద్దయైన నీ చరితమునకు
నంతనంబయ్యె నీ పుణ్య మింతయంత । యనుచు వర్ణింపఁ దరమె యయ్యజునకైన.

క॥ కొట్టితివి రిపులఁ జోరులఁ। బట్టితివి మహేశ్వరాంఘ్రిపంకేరుహముల్
పుట్టితివి వంశమణివై । కట్టితివర్థులకు నొసఁగు ఘనమగు బిరుదున్.

క॥ వచ్చితివి నన్ గనుఁగొనుటకు। మెచ్చితి నీ సుగుణములకు మేల్పడి! యిటు లీ
విచ్చినయర్థ వలదుఁ గదు। హెచ్చుగఁ బరితోషమయ్యె నిచ్చో మదికిన్.

సీ॥ పార్థివోత్తమ! నిశ్చలభక్తితోడ। నిందురేఖావతంసు గిరీశు నీవుఁ
గోరి సతతంబుఁ బూజించు ధీరమతుల। కనఁగ నిహపరసౌఖ్యంబు లందఁ గలుఁగు

సీ॥ ఫణిహరునకుఁ బ్రదక్షిణము గావించుట దేవాదిదేవునిఁ దెలిసికొనుట
చంద్రశేఖరుపదాబ్జంబు లర్చించుట తవిలి శంభునిచరిత్రములు వినుట
పురదైత్యహారుని సేర్పునఁ బ్రస్తుతించుట భర్గుని దివ్యరూపంబుఁ గనుట
ధరఁ జాగి పార్వతీధవునకు మ్రొక్కుట నెఱి నీశుఁ దనయందు నిల్పికొనుట.

గీ॥ వలయుఁ జావ్వెన్నపాల! పావనతమీఱ। సరవుగా నీశ్వరుని నాశ్రయించువారి
కంఘ్రి ధీహస్త కర్ణ జిహ్వాగ్ర నేత్ర। శీర్ష హృదయంబు లలరు విశేషముగను.

సీ॥ వినవయ్య! శితికంఠుఁ డనెడు నిక్షేపంబు గురుకృపాంజనము చేఁ గోరి కాంచి
హృదయపీఠికయందుఁ బదిలంబుఁ గావించి యదె జగత్కారణం బని తలంచి
గరిమ మీఱఁగ దదేకధ్యానమున నుండి కడఁగి షడ్వర్గతస్కరులఁ దరిమి
చారుశంభుకథాసుధారసంబానుచు నవిరళభక్తివైభవముఁ జెంది.

గీ॥ వామదేవార్చనంబె జీవనము గాఁగ। నొసరముక్తిపదనూటికెనుంకువొసఁగి
యలర నిహపరసౌఖ్యంబు లందవలయు। మహితసుజ్ఞానమతివైన మానవుండు.

మ॥ పురవిధ్వంసపదారవిందయుగళీపూజావిధానోల్లస
ద్వరమార్తాండమహోగ్రచారుకిరణవ్రాతంబుచేఁ గాక యో
నరనాథోత్తమ! తొంచి చూడ భువి నన్యాయక్రియాయుక్తదు
స్తరవిస్తారనితాంతఘోరకలుషధ్వాంతౌఘముల్ బాయునే.

గీ॥ వినుమిలాధీశ! కరుణవివేకులయిన । గురులెఱుంగరు గాక శంకరుని భక్తి
భక్తలోకాభిరక్షణప్రౌఢిమలరు । దైవమింకైనఁ గలఁడె చిత్తమున నరయ.

క॥ చదువులు పెక్కులు నేర్చియు । మది ధర్మముఁ బట్టలభ్యమహిమము మొయుంగు

స్వదలకవిద్యలు నేర్చియుఁ। బదపడి కానరము ముక్తిపద్ధతిఁ గనునే ?

మ॥ బలభిన్మౌళిమణిప్రభావిసరశుంభద్దివ్యపాదద్వయు
న్బలవద్దైత్యారినిశాచరాంబుదజగత్ప్రాణుం ఫణీంద్రాంగదు
న్నళినాప్తేందుకృశానులోచను సువర్ణగ్రావకోదండు నిం
గలుషారిన్ ఘనునిం గడుం దెలియ శక్యంబౌనె యెవ్వారికిన్ ?

మ॥ సురదైతేయులు వారిధిం దఱచుచోఁ జోద్యంబుగా నత్యుడం
గరళంబుద్భవమై జగంబుల వడిం గాల్పంగ దానవ్విసం
బరయం గుత్తుకయందుఁ బూని దయతో నంతర్బహిర్లోకముల్
పరిరక్షించిన యట్టి శంభుని ప్రతాపం బెన్న సామాన్యమే ?

క॥ నెరి ద్వాదశవర్షాయుః। పరిమాణు మృకండుతనయు బ్రతికించి యముం
గరువఱబఱచిన శంభుని। చరితం బహివరున కైనఁ జను నే పొగడన్ ?

క॥ సర్వేశుఁడు దానని కడు। గర్వంబునఁ బలుకుచున్న కమలజు శిరముం
గీర్వాణు లెన్నఁ దుంచిన। శర్వుని విక్రమ మెఱుంగ శక్యమె చెపుమా ?

మ॥ హరిజంభారివిరించిముఖ్యులగు దేవానీకముం గూర్చి శం
కరు నింబిల్వక దక్షుఁ డధ్వరముఁ దాఁ గావించుచున్నంతన
గ్గరళగ్రీవుఁడు వానిఁ బట్టి శిరముం ఖండించి గీర్వాణులం
దఱి నింగొట్టిన యట్టి తద్విజయమే తన్మాత్రమే భూవరా !

తరళ॥ సురల కేరికిఁ గెల్వరాక తిచోద్యలీల జెలంగు న
ప్పురములొక్కట శరముఖంబునఁ బూని యేసి జగంబులా
దరము మీరఁగఁ బ్రోచినట్టి సుధామయూఖకిరీటు నిం
దరమె సన్నుతి సేయ నింతయు ధాతకైన నరేశ్వరా ?

సీ॥ మహిమ మీరఁగ సర్వమంత్రరాట్టనఁ బొల్చు గాయత్రి కెవ్వాఁడు నాయకుండు
తను దమిఁ బూజింపఁ గైటభారాతికిఁ దిరముఁగా జక్రమే దేవుఁ డిచ్చె
బ్రహ్మాద్యఖిలజంతుపరిపాలుఁ డౌటఁ జేఁ బశుపతినామ మే ప్రభున కలరు
శ్రుతి యేక ఏవ రుద్రో న ద్వితీయ యంచ నిశంబు నే వానిన భినుతించు
నట్టి గిరిజేశుఁ డఖిలేశుఁ డఘవినాశుఁ। డార్తరక్షాధురీణుఁ డనాథమూర్తి
గరళగళుఁ డొక్కరుఁడె కాక కలఁడె మఱియు। దైవ మెందైనఁ బరికింపఁ ధరణినాథ !

ఉ॥ చీమ మహీరుహాగ్రములఁ జేరి ఫలంబుల సార మెంతయుం

ప్రేమ భజించురీతిఁ గడుఁ బెద్దమొదల్ గలయుష్ట్రమేక్రియం
దామెనఁ గంగ నేర్చు ? విదితంబుగ నిశ్చలుఁడైన భక్తున
ట్లామినువాఁకఁ దాల్పు విభమజ్జభవుండు నెఱుంగ నేర్చునే ?

ఉ॥ తొల్లి గుణాఢ్యుఁడైన చిరితొండఁడు వేడ్కను శైలరాట్సుతా
వల్లభుఁ గొల్చి యాత్మజుని వంచనలేక వధించి భక్తిరం
జిల్లఁగఁ బాకమర్పణము చేసి నిరంతరకీర్తిమంతుఁడై
యెల్లజగజ్జనంబెఱుఁగ నీశ్వరసత్కృపఁ జెందఁడే తగన్ ?

క॥ కావున నీవత్తెఱఁగున । భావజమదహరుని చరణపద్మంబులు స
ద్భావమునఁ గొల్వుమికనా । దేవుఁడు గరుణించి యొసఁగు దివ్యపదంబున్.

వ॥ అనుటయు మునీంద్రునకు నరేంద్రుండిట్లనియె.

సీ॥ తాపసోత్తమ ! ధరాధరకన్యకాధీశుఁ డనిశంబు చాంచలికునివిధమున
జగదుద్భవస్థితిసంహారకరుఁడును సకలభూతాంతరస్థాయియగుచుఁ
గర్తయు భోక్తయు గణుతింపఁ దానయ్యు వర్తించుఁ గాకెట్లు నేర్తురొరులు ?
కావున నద్దేవు కరుణాకటాక్షవీక్షణము చే వ్రతమెట్లు జరుగఁగలదొ ?
కాశమును బోంట్లకిది పూనఁ గాఁదరంబె ? యనుచు వినయంబు మీర మేలైనయట్టి
కష్టములొవంగుటయు మాని కౌతుకంబు । మదినిదైవార వికసితవదనుఁడగుచు.

క॥ వీణియ సుతిఁ గూర్చి జగ । త్ప్రాణాశనధరుని మహిమఁ బాడఁగ విని భ
ల్లాణుఁడు మదిఁ జొక్కుచు గీ । ర్వాణమునీంద్రుని నుతించె రభసముతోడన్.

వ॥ ఇవ్విధంబున నారదుం డవ్వసుంధరావల్లభుం డొనంగు పూజలఁ గైకొని యనేకాశీర్వచనంబు లొసంగి యతనిచేత నాజ్ఞవడసి తద్వృత్తాంతం బీశ్వరుని కెఱింగించువాఁడై చనుచుఁ దనమనంబున.

సీ॥ చిలువలదొరమంచి విలువమించినసొమ్ము సొగసైన సిగపువ్వు తొగలఱేఁడు
పొలుపుగుల్కెడు నాలజోతు చొక్కపుజక్కి పరగు నేనిక తోలుపట్టుశాలు
తెలిపక్కె బలురాతు తలపువ్వుపక్కెంబు బాగైనయవ్వనంబోగిరంబు
వగతుగుబ్బలిపట్టి వలపులయిల్లాలు మొగములారిటిమేటి ముద్దుకొడుకు
పరఁజక్కులజొక్కిమీఁదు వంగకీఁడు । పసిఁడిమలవిల్లు వెన్నుండు పొసఁగువమ్మ
కడలిదొనపాము నారియుఁ బుడమితేరు । గాఁగఁ జెలువొందుముక్కంటిఁ గొలుతు మదిని.

వ॥ అనిమహేశ్వరధ్యానంబు సేయుచు.

చ॥ చనికనియెన్నిలింపమునిసంతతభవ్యయశోవిశాలముఙ్
సనకసనందనప్రముఖసాధుగణస్తుతిమూలముస్సహా
వనతరసానుదేశపరివర్తితకిన్నరకంబుకంధరీ
జనమృదుగానమోదితభుజంగమజాలము శ్వేతశైలముఙ్.

సీ॥ ప్రకటితసహకారపల్లవోద్యత్ఖాదనామోదపరభృతోద్దామరవము
ఘననితంబస్థలోద్గాఢలీలాలోల గీర్వాణకామినీగీతరవము
చారుమారుతపూరితోరుతరాశేష కీచకానీకప్రకీర్ణరవము
నదమలవరఝరీసందోహసంరూఢ మానితఘూర్ణాయమానరవము
సతతగంగాతరంగసంగతబలాక । చక్రసారసహంసాదిశకునిరవము
నొక్కటఁజెలంగుమిగులఁగర్ణోత్సవముగఁ । సురుచిరంబైనయమ్మహీధరమునందు.

చ॥ గుఱుతుగపద్మరాగమయకూటతటంబులఁగ్రీడసేయున
క్కూరినికరంబులాప్రకటకాంతులఁజెందివసింపఁదుమ్మెద
ల్సరగునవానినూత్నమదసారభలీలలఁజేరినిర్ణయం
బెఱుఁగకయుండుఁద్రిమ్మరుచునెంతయునబ్బురపాటుతోడుతన్.

ఉ॥ చందురుకావలచప్పరపుఁజాయలఁగిన్నరదంపతుల్కూడుం
బొందుగనాశ్రమంబులనుబుష్పశిలీముఖకేళిఁదేలితా
రుందురురేలునుంబవలునుక్షతురంగశిరస్సుధాంశురు
గ్బృందములన్మణుల్గఱఁగి పెంపలరంబయిఁజిల్కునగ్గిరిన్.

సీ॥ కొదమసింగములతోఁగదిసిమేలములాడుఁగేరుచునున్నమత్తవారణములు
పాడిమెకంబులఁగూడివేడుకతోడఁగ్రీడించుఁబోడలైలేడిగములు
పేర్మితో బావురుబిల్లులమెల్లన నయ్యాటలాడుమూషకచయంబు
గారవంబలరారఁగా తెంపుబోతులఁ జేరిలీలలనుండువారువములు
చిలువలునుముంగిసలుచాలఁజెలిమిసేయుఁ । దగరులెప్పుడుతోడేళ్ళఁదగిలియుండుఁ
బగలొకింతయునెఱుఁగకప్పర్వతమునఁ । దుహినకరశేఖరునిమహామహిమఁజేసి.

మ॥ కమనీయామలతోయసంయుతములై కాసారభాజంబులం
దమమీఱన్విలసిల్లుచుండుఁబొగడొందందత్ప్రదేశంబులం
గుముదేందీవరపద్మహల్లకలసత్కూర్మాండజగ్రాహన
క్రముహావ్యాళకుళీరహంసబకకోకస్తోమధామంబులై.

ఉ॥ ఘనమగుపోఁకమ్రాఁకులును గాంతినిఁజెన్నగుపొన్నగున్నలుం
బనసలు నారికేళములు పాటలముల్వకుళామ్రసాల చం
దనములు పారిజాతములు దాడిమముల్సురపొన్నలాదిగాఁ
దనరు ననేకభూజములు తచ్ఛిఖరీశసమీపభూములన్.

వ॥ మఱియును.

ఉ॥ సకలితపత్త్రముల్ప్రకటజాలకశంచువులున్వసింప నిం
చుకశుకనామమబ్బుటనెసొంపునమాకునమంబె? తాళకిం
శుకములటంచు నెంతయును జూడఁగనోర్వక తమ్ముఁ బల్కరున్
శుకములు పల్కనందములశోభలఁగేరు పలాశజాలముల్.

ఉ॥ సకలసుమంబులందురుముశంభున కెగ్గొనరించి వానిపూ
జకు వెలియైన కేదఁగిసి నమ్మతినందునటంచు ఫుల్లచం
పకములు ఘ్రాణకేళిమధుపమ్ములఁ బాయఁగఁబోలుఁ జేరనీ
యకయటుగాని చో మధుకరావళి సేసినదేమి వానికిన్?

గీ॥ పొందుకొనికందు తుమ్మెదపిందునిండి । యుండఁగన్నులపండువై పొండుమల్లె
పొదలలరు నందు హారిరత్నములు ఘటించి। నెరినిడినమున్త్రిఁబుంపుపఁదిరులనంగ.

ఉ॥ సురుచిరపల్లవప్రకటచూతలతాస్థితకోకిలావళు
ల్వరునఁజెలంగు మాధవుఁడు వారిరినవ్వనలక్ష్మికెంతయున్
గురుతుగఁ బ్రేమతోడుతను గూర్చి యొసంగి నశోణనీరజ
స్ఫురదసితోత్పలౌఘములఁ బొల్పగు మాలికలోయనంగడున్. [పులను

రగడ॥ మఱియుఁ జివురించు నెలమావులను రావులను । బూరిపొదిని విలసిల్లుపూవులను దా
పాలయుచును జారుతరసూనములలీనములఁ । దలరునిందిందిరవితానముల గానముల
నారూఢఫలరసాహారముల కీరములఁ । గేరిపొలుపారు మదకీరముల వారములఁ
బగలు రేయులతాగ్రభాగముల భోగములఁ । బొగరెక్కు మాయుపికపూగముల రాగముల
మాటికిని బాదరిల్లమాటలమనీటులను । గూటములఁ బెనగుసురకోటులను బోటులను
తానకములై సమందారములతీరముల । మానైనపుష్పాళిదుమారముల పూరముల
మరిగి విద్యాధరకుమారికల చేరికల । సరసగతిఁ గలరారుశారికల కోరికల
మిటిమీరఁగ నెపుడు వేదముల నాదముల। మొరయు మునిజనులనమ్మోదముల వాదముల
సంఘ మొప్పనంతతానందముల డెందములఁ బ్రియలీలఁ దగు వరభూబృందముల దందము-

బలమయినపూఁదేనెవానలనుగోనలను । జెలఁగి తడియునిలింపసేనలనుజాణలను
దరుచైనఘనసారతరువులనుబోరువులను । దిరమైనవలచదురుతెరువులనువిరువులను
సేరిఁబూచునంపెంగనీడలనువాడలను । సరవిఁదిరిగెడుచెలులజాడలనుగ్రీడలను
దూలఁగకతిమందవాతూలములలోలముల । నలరియాడెడుమహావ్యాళములజాలములఁ
దొడరిమార్గములెల్లఁదుండములకాండములఁ । దడిపివిలసిల్లువేదండములతండముల
బరఁగుగిరిచెంగటనుబాత్రమునగోత్రమున । మరలకవసంతమతిమాత్రమునసూత్రమున

క॥ వెండియుఁబ్రచండమండల । మండితమార్తాండకరసమంచితమై యు
ద్దండజగదండభయదా । ఖండగతిన్గ్రీష్మఋతువుకడునొప్పారెన్.

వ॥ మఱియుమింటనంటిన యమ్మహీధరంబు జంటన శక్రచాపంబులంబన్ని చెన్నుగఁ గారుగ్రమ్ముచున్న పెనుమబ్బులును, మబ్బుల నిబ్బరంబుగాక యబ్బురంబుగా గొబ్బున మెఱసిమఱలి చనుక్రొక్కారుమెఱుంగులును, మెఱుంగులరంగు గుబ్బునఁ గనుంగొని యంతరంగంబునఁ బ్రియాంగనల మేనుల మెఱుంగులఁ దలంచి యల్లన నుల్లంబులు ఝల్లన నొల్లంబోయి మల్లడిగొని తల్లడిల్లెడు పాంథవ్యూహంబుల గేహినులకు మోహంబలరఁ బ్రియులరాక యెఱింగించు తెఱంగున ఘోషించు ఘనతర స్తనితంబులును, స్తనిత శ్రుతిజనిత కుతూహలాఘూర్ణంబులగు బర్హిణంబులు విప్పి తప్పక నర్తనంబులుసేయు నీలకంఠంబులును, నీలకంఠధ్వానంబులు హీనంబులుగాక సోకిన లీనంబులైయుండు భీకర దర్వీకరానీకంబులును, దర్వీకరానీకంబుల నొక్కొక్కటి నాలోకించి మూకలై పారుభేకంబులును, భేకంబుల శోకంబులఁ బాపి లోకంబు లేకంబుసేయుకరణి నదీహ్రదంబులునిండి యఖండంబులై పారునట్లుగా గురియుననివారిత వారిధారాపరంపరలును, వారిధారాపరంపరల వలన నుండి మెండుగఁదండంబులై పుడమి ముద్దియకు సమయనాయకుండొసంగిన నూత్నహారరత్నంబులనంబడు కరకలును, కరకల నరకుగొనక యురికి జలబిందువు లందంబుగాఁ గ్రోలి సోలిన చాతకవ్రాతంబులును, చాతకవ్రాతంబుల కౌతుకంబలరె ననిదిశల నెఱింగించువిధంబునం బఱచు కేతకీ గంధ బంధుర గంధవాహంబులును, గంధవాహంబులకుఁ జలింపక పెంపున గుంపులై మృగయా విహారలంపటంబునఁ గ్రుమ్మరు కిరాతులును, కిరాత యువతీ చరణ పంకజ సంకలిత కుంకుమాంకిత పంకంబులగు తెరువులును, తెరువులంబరువులై విరువులుగఁబూసి కురువులలరు కదంబతరువులును, తరువుల నిరవులుచేసి మొల్లంబుగఁ బిల్లల నిడి యుల్లసిల్లు ఖగం

బులును, ఖగపోతంబులకు మేతలిడు దాతలనంబగి నానాకీటక కోటులం బాటిల్లు పచ్చిక పట్టులును, పచ్చికపట్టుల దట్టంబులై మరకత ప్రదేశంబుల భాసిల్లు పద్మ రాగంబుల చెలువున నలరు నింద్ర గోపంబులును, గలిగి వితరణ హస్తంబునుంబో లె నిరంతర వారిధారాకరంబై, మహాశైలగేహంబునుంబోలె సముచిత నీలకంఠశ బ్దంబై, దివ్యజ్ఞానమూర్తియుంబోలె వికసిత సుమనోక్తంబై, యుత్కర్షంబునఁ గర్షక హర్షదంబగు వర్షాగమంబు నొప్పునొక్క భాగంబున.

చ॥ కొలకులఁబద్మముల్ తొవలుకోమలకాంతిఁజెలంగసస్య ము
ల్ఫలపరితంబులై పొదలభవ్యవిపాండురలీలమీరు చు
క్కలదొర యొలువెన్నెలలు గాయఁగ వేల్పులత్రోవచాల ని
ర్మలతవహింపనందుల శరత్సమయంబల రారునొక్కెడన్.

సీ॥ ఉత్తరానిలములాయత్తంబులలరారె సాంద్రతుషారవర్షంబుగురియ
లీలమీరరసాలసాలముల్లనలెత్తె నదులెల్లనింకి కాల్వలు గాఁగఁ
జలికినోడినభంగిశాంతరూపముదాల్చె చండభానుఁడు వేగజరుగుచుండఁ
గొమ్మలగుబ్బచన్గొండలపండల నెల్లవారును మనిరుల్లసిల్లఁ
దెలివలపునంగజుని కేళిఁదృప్తియలరఁ। జేయవలెనని తలఁచినిల్చెడువిధమున
యామినులుదీర్ఘములమీరనన్నగమున। నలరు హేమంత ఋతువొక్కతలమునందు.

వ॥ మఱియు నమంద సుందర కుంద బృంద నిష్యందన్మరంద పానానందిత హృదర విందేందిందిర సందోహంబగు శిశిరసమయంబును నొక్కభాగంబునఁ గలిగి, యి ట్లు షడృతువులుందప్పక యెప్పుడును వర్తింపనలవిగాక మనోహరంబై చెలంగున మ్మహీధరాగ్ర భాగంబున.

సీ॥ మరకతహరినీలముక్తికాంబుజరాగ వజ్రవైడూర్యప్రవాళపుష్య
రాగగోమేధికరత్నసంస్థాపిత మహితకాంచనదివ్యమందిరముల
శక్రాదిదిక్పతుల్పరవితో సేవింప ప్రమథగణంబులుబలిసికొలువ
వీరభద్రకుమారవిఘ్నరాజవిరించి జలజనేత్రాదులుచనవునెఱపఁ
గశ్యపాగస్త్యమాండవ్యగౌతమాత్రి। వాలఖిల్యభరద్వాజవామదేవ
గాలవవశిష్ఠమైత్రేయకణ్వముఖ్య। లైనమునిసంఘములుభక్తినభినుతింప.

వ॥ మఱియును.

సీ॥ గొనకొనినశివపరోదేవయంచును వరవితోఁబల్కెడుశారికలును

దక్వ్రీతినిశివాత్పరతరంనాస్తియం చాటెడుమదమదాళావళియును
హరవామదేవమహాదేవయనిభక్తిఁ గీర్తించుఘనరాజకీరములును
భర్గశంకరపరబ్రహ్మత్రినేత్రయం చారయఁగేరుమయూరతతులు
నభవభూతేశహరివిరించ్యర్చితాంఘ్రి । పంకరుహయుగ్మయనికేరుపరభృతములు
గలిగియఖిలవశృంగారగరిమఁదనరి । మహితగతినొప్పుశశిమౌళిమందిరంబు.

క॥ అద్దివ్యధామమెంతయు । సుద్దామతఁజొచ్చియందునొకచెంగటఁ దా
నుద్దీపితమణిమయమగు । గద్దియపైసౌఖ్యలీలఁగదిసినవానిన్.

సీ॥ ఘనరత్నరజితకాంచనభూషణవ్రాత నతతవిశాలయశస్సమేత
నిజభక్తలోకమానితకల్పభూజాత భూరికారుణ్యవిస్ఫురితచరిత
మహిషదానవగర్వమర్దనవిఖ్యాత ముదితాప్సరీజనముదితగీత
కమనీయతరదివ్యకరధృతశుకపోత వితతకటాక్షపోషితవిధాత
బుధజనవ్రాతకేవలభువనమాత । యగుమహాసితనగజాతనమితవ్రాత
నఖినవానందబంధురస్వాంతుఁడగుచుఁ । గనియెసురమానికన్నులకరువుదీఱ.

సీ॥ సర్వగీర్వాణప్రచయసమర్చితదివ్యచరణారవిందయేహరిణనేత్ర
హరహీరపటీరతారకాహిమచారుకీర్తివిస్తారయేకీరవాణి
సతతమానితదానజనగృహాంగణనవ్యకల్పభూజాతయేకంబుకంఠి
సమరారివందోహసంహారకకరలసద్విక్రమోల్లాసయేవిధునిభాస్య
చిరతరైశ్వర్యయుక్తయేచిగురుబోణి । విమలసౌందర్యమూర్తియేద్విరదయాన
భూరికారుణ్యచిత్తయేపుష్పగంధి । యట్టిశర్వాణినతిభక్తినఖినుతింతు.

మ॥ సురరాజార్చితపాదపద్మయుగళీ ! సూరిస్తవానందినీ !
శరదిందుప్రతిమానసుందరముఖీ ! చంచత్కురంగేక్షణీ !
పరదైతేయభయంకరీ ! శివకరీ ! బ్రహ్మాండభాండోదరీ !
దురితవ్రాతలసన్మతంగజహరీ ! దుర్గా ! జగత్పావనీ !

తోటకవృత్తం॥ జయశాంకరిభూరియశస్స్ఫురితా । జయసర్వవరప్రదసాధుమతా
జయసంతతపావనిశర్వరతా । జయచంద్రధరప్రియశైలసుతా.

చ॥ అనివినుతించుచున్నఁగనియంబికయిట్లనునోమునీంద్ర ! నీ
వెనయగనెందునుండియిటకిప్పుడురాకజగంబులందు స
జ్జనులగువారివార్తలునిజంబుగవేగనెఱుంగఁజల్కవే

యనవుఁడు నారదుండు వినయంబునఁ జెప్పఁదొడంగెఁ బొంగుచున్.

మ॥ వినుశర్వాణి! యశేషలోకములు నేవీక్షించితింగాని ధా
త్రినిమర్త్యుల్కడు శంభుభక్తినియతిందీపించుచున్నిత్య సం
జనితానందము నొందిరందు నొకయాశ్చర్యంబుఁ గన్గొంటినో
జననీ! సత్కృపఁజిత్తగింపుమది విస్పష్టంబుగాఁ దెల్పెదన్.

సీ॥ ఘనతమీరఁగ సింధుకటకంబనఁగ నొప్పు పురవరమొక్కటి ధరణియందు
నప్పట్టణంబేలు నమితకృపాస్వాంతుఁ డర్కవంశజుఁడు ధర్మాద్రిధీరుఁ
డనుదినశైవవ్రతాచారశీలుండు భల్లాణుఁడను రాజు భక్తిమిగుల
నడుగనిజంగానకలరగా నొట్టగు నడిగినలేదన్న నదియొతనకు
ననిదిశల నెల్లఁ జాటించి యద్భుతముగఁ। దనదు మొగసాలనందంబుఁ దనరగంట
వ్రేలఁగట్టించె నెంతయు వేడ్కతోడ। నెద్ది వేడిన నర్థులకిచ్చుచుండు.

గీ॥ మఱువఁడెపుడైన శివనామమంత్రజపము। వెఱవఁడెందైన నర్థులు వేడుటకును
బలవఁడరిసంఘములకు సంగరమునందు। గిరిశపదభక్తినిరతుండు నరవరుండు.

క॥ కోపమని కైనలేద। రోపమనిరతప్రతాపుఁ డొగినీతనికిం
గోపమని తలఁచి శాత్రవ। భూపతులరుగుదురు తమదు పురవరములకున్.

గీ॥ అర్ధరాధీశు నగరి సమృద్ధియతని। భక్తిమార్గంబు భాసురయుక్తిఁ దెలిసి
మీకు నెఱిఁగింపవచ్చితిఁ బ్రాకటముగ। సమదపికవాణి! శర్వాణి! జలజపాణి!

ఉ॥ నావుఁడు శైలపుత్రి మునినాథుని పల్కులకాత్మలోన నెం
తో వెఱగందిసంతసముతో నపుడాతని వీడుకొల్పి భ
క్తావళిఁ బ్రోచు తత్పరతనందము మీఱఁ బయోరుహాక్షియా
భావజగర్వభంజనుని పాలికి శీఘ్రమ యేగి యిట్లనున్.

సీ॥ జయజయ ఫణిహార! సర్వలోకాధార! జయజయ నగచాప! శశికలాప!
జయభక్తసురభూజ! సంతతోజ్జ్వలతేజ! జయమహోన్నతవేష! సాధుపోష!
జయమానిజనపాల! సామగానవిలోల! జయచక్రధరబాణ! శరధితూణ!
జయచారుదరహాస! సామజాజినవాస! జయవిధుస్తుతిపాత్ర! సత్పవిత్ర!
జయజయ సురవముఖ్యనిర్జరకదంబ। భర్మమకుటాగ్రసుఘటితప్రకటరత్న
చిత్రరత్నప్రభావిభాసితసుదివ్య। చరణపద్మద్వయోల్లాస! జయమహేశ!

వనమయూరవృత్తం॥ సామజహారాహరతుషారకరభూషా

కామితఫలప్రదజగద్విదితవేషా
తామరసనంభవనుతాగగనకేశా
నీమహిమలేఁబొగడనేర్తు నెగిరీశా.

క॥ జగములువడిఁబుట్టింపను । దగసంరక్షింపఁ ణఁచఁ దైవమవని ని
న్నొగడుదుగాదెముదంబున । నిగమంబులుదేవదేవ ! నీలగ్రీవా !

క॥ అరయనొకవార్తఁ విని మీ । కెఱిఁగింపఁగవచ్చితినిపుడెంతయువేడ్కం
బరిపాటిఁజిత్తగింపుము । పరమేశా ! నగనివేశ ! భవ్యవిలాసా !

క॥ హెచ్చుగఁగొల్చినవారికి । మెచ్చుగనర్ధాంగమయినమిగులంకృపతో
నిచ్చుఘనమైనదేవుఁడ । వచ్చుగనినుఁబొగడఁదరమెయబ్ధిధరైనన్.

సీ॥ దంటయైయొకఁడునేత్రమునన్నిపూజించె నింటనొక్కఁడుగొట్టెవెఱపులేక
యింటగావలినుంచెనిరవుగానిన్నొక్కఁడొంటిగాదండెత్తెనొకఁడుగినిసి
కంటకంబలరఁజోకటగుమెన్నొనొక్కఁడుకుంటెననిన్నంపెఁగోర్కినొకఁడు
గొంటితనమునఁబాల్గానిఁబొప్పెనొకఁడు నిన్నొంటిగవెలిఁజేసెనొకఁడువూని
మఱియునిటమీదనద్భుతకరముగాఁగ । నొక్కభక్తుండుధాత్రిపైనిక్కముగను
నిన్నుఁగొల్చుచున్నాఁడుచెన్నుమీర । నతనిమహిమముసెఱిఁగింతునభవ ! వినుము.

క॥ నెరిసింధుకటకమనియెడు । పురిఁయేలున్నపాలుఁడమితపుణ్యుఁడుతగ నీ
శ్వరభక్తుఁడుభల్లాణుం । డరయగనతతంబుజంగమార్చనపరుఁడై.

చ॥ అడుగకయున్నజంగమునకారయనొట్టగుఁగోర్కమీరఁగా
నడిగిననియ్యకున్నయెడనల్లియగుం దనకంచుఁబల్కి తా
నెడతెగకెద్దియైనవడినిచ్చుచుగర్వముతోడనున్నవాఁ
డుడుపతినక్కిరీట ! కమలోదరపూజిత ! భక్తవత్సలా !

గీ॥ అతనిపట్టణమునకునీవరుగుదెంచి। నరవిఁదద్భక్తిమార్గంబులరసిచూచి,
రమ్మువేవేగననిగిరిరాజపుత్రి । పల్కటయుమోదమునసుందెభర్గుఁడపుడు.

క॥ అద్భుతమునొందనేటికి । మద్భక్తులజాడలెఱుఁగమదవతి ! నరసీ
జోద్భవహారిజంభాసుర । జిద్భోగీంద్రులకుఁదరమె ? చిరతరయుక్తిన్.

క॥ నాకన్ననధికులెన్నఁగ । లోకానీకంబులెల్లలోఁగొనఁగలరో
కోకస్తని ! మద్దాసులు । నేకానియిటులాడుచున్నఁజెల్లుంజుమ్మీ !

ఉ॥ నిక్కముఁదెల్పెదన్వినుమునీరజనేత్ర ! విధాతకేనియుం

జిక్కనో కింతభక్తునికిఁ జిక్కనపద్ధతినట్టులౌటచే
మిక్కిలిభక్తినగ్గలిచి మీరినరుండు విధూతపాపుఁడై
యెక్కువిధంబులన్మహినిఁ బేర్మివహించు నుదగ్రలీలలన్.

గీ॥ అశ్వమేధాదియాగంబులైన ధేను। భూహిరణ్యభూయతులాపురుషశకట
ముఖ్యదానంబులైన నోమోహనాంగి। నరవిమద్భక్తికింతైన సరియె చెపుమ।

క॥ అలిగినచో విధినైనం। దలఁ ద్రుంతు నిజంబు మీరదయ చేసినచోఁ
దలఁ దాల్తు నెవుఁడు వేడుక। లలర గురుద్రోహినైనఁ నంబుజనేత్రా।

క॥ కంటికి రెప్పవలె న్నా। ల్గంటిరో। మద్భక్తవరునిఁ గాఁచుకొని యు వె
న్వెంటం దిరుగుదు నెప్పుడు। వింటే। చర్చింపనిఁక నువేయేమిటికిన్.

ఉ॥ కావున నీదు వాక్యము నగాదనకిప్పుడ యేగుదెంచి త
ద్భావరుభక్తి చూచుటకుఁ దోడ్కొని శీఘ్రముగాఁగవత్తు ని
చ్చోఁ తరవర్ణినుల్గాలువ శోభనలీల వసింపుమింపుతో
నీవని పల్కియద్రిసుత నెమ్మది నమ్మతిచేసి యంతటన్.

గీ॥ హరిసురేశాబ్జసంభవాద్యమరవరుల। వేడ్కమీఱంగ నప్పుడే వీడుకొలిపి
కొలువు చాలించి వేవేగ నిలకు డిగ్గి। తనరథగ్లాణు వీటికిఁ జనుచునుండె.

క॥ చనిచని కనెశివుఁ డొకచో। ఘనతరకల్లోలమాలికాపరిభాసి
స్వానుతయశోరాశిం ద్రిభు। వనదురితవినాశిఁ బ్రుధులవణవారాశిన్.

సీ॥ వేలాతలోదంచ దేలాలతాగ్రాతి హేలావిలోలాళి జాలకంబు
కుంభతిక్రియారంభకుంభీనగ్రాహ కుంభీరసంరంభజృంభితంబు
రంగన్మహోత్తుంగభంగావళీతట శృంగారితాంభోమతంగకులము
భూరిప్రకారసంచారధారాధర హారచారుతరప్రతీరభూమి
కలితఖలయుతఘనతిమింగిలవిలీన। చలనసతతస్ఫుటీకృతఝషజలౌక
శేకకర్కటకమతనీహారకశుక్తి। శంఖవరరత్నసంఘమాసాగరంబు.

చ॥ సకలజగంబులన్మనుచుసామికి నీకు విసంహావంగ నే
ప్రకటితలీలనంచునలపాల్కడలిన్నగసించి తాఁబురాం
తకునకుఁ గానకలియ్యగఁ ముదంబునఁ బట్టుసుధాసముత్కరం
బకొయనసొప్పు ఫేనతతి బాగుగ నజ్జలరాశి నెంతయున్. [రుతమున

లయగ్రాహి॥ ఇమ్ముల గుఘూర్ణితరవమ్ముల మృదంగనినదమ్ములు గనండజచయమ్ముల

లక్రీముఁగొనిగీతపురవముఁగసారెకుఁబ్లవమ్ములధ్వనుల్ఘనరవమ్ములుగఁబ్రియ
స్నేమ్మిఁయలరారనటనమ్ముఁలొనరించునలకొమ్మఁలోయనంగఁజెలువమ్ముఁగనవూహా
రమ్ముఁనఁజెలంగునిరతమ్ముఁనువిలాసగతిఁద్రిమ్మరుచువీచికలొకుమ్మడినిఁజూడన్.

చ॥ సలలితనూత్నరత్నమయసైకతముల్వ్వెలసిల్లునచ్చటం
గలితబలాకజాలములఖండగతిన్వసియింపఁజాలని
మ్ముఁలమణిమేఖలాఘటితముంబరిశుద్ధనవీనచేలముం
గలజలజాక్షిచొక్కపునిగారపుగొప్పపిఱుందులోయనన్.

ఉ॥ జాలరుపుష్వబోణులువెసందమబిత్తరివాలుగన్నులం
బోలికచేసియోయనఁగఁబూనికెవాలికెగండుమీల బ
ల్గాలమునందుఁగ్రుత్తురధికంబగుకోరికమీరఁబట్టి దా
రేలలువాడుకొంచుమదికింపుగనవ్వనరాశిచెంతలన్.

శా॥ ఆరత్నాకరతీరభూములనముద్యల్లాంగలీతాళ జం
బీరామ్రక్రముకప్రవాళకదళీబిల్వామ్లకాకేతకీ
సారంగప్రముఖాఖిలాగమవితానచ్ఛాయలందెల్లఁబ
ల్మారుంగోర్కెలవిశ్రమింపుచునులీలన్శూలిదానంతటన్.

సీ॥ రమణీయమౌక్తికరచితసౌధంబులు మేలైనహరినీలజాలకములు
విమలచంద్రోపలవేదికాస్థలములు గురుతరాంబుజరాగకుడ్యములును
సురుచిరవైడూర్యసోపానవితతులు పాటింపవజ్రకవాటములును
బటుపుష్యరాగసంఘటితాగశాలంబులు భూరిగారుత్మతద్వారములును
శుంభదున్నతవిద్రుమస్తంభములును । గలితనంతతశృంగారగరిమతోడఁ
బొలుపుమీరెడుభల్లాణపురవరంబుఁ । దగఁబ్రవేశించెనగ్గజదైత్యహరుఁడు.

క॥ అప్పురవీధింజనుచోఁ । గప్పురముజవాదియగరుకస్తురియును తేన్
గుప్పలుగనుంచియమ్మెదు । గొప్పపసారములుగాంచెగురుఁడొకచోటన్.

చ॥ నిరుపమరత్నపుంజరమణీయతళేందుశిలావితర్దిపై
నరయనమస్తవస్తువులనమ్మెదువైశ్యునిఁజూచిశూలి తా
నురుమణిశృంగసంగరజితోర్విధరాంచితమధ్యసీమయం
దిరువుగనుండునట్టియలకేశ్వరుఁబోలినవానినొక్కెడన్.

క॥ హాటకమయచిత్రాంబర । కోటులుమేటులుగనుంచిగుఱుతుగనెపుడు

స్ఫాటించియున్నచుండెడు । చోటులుగానినాకటనెందుఁ జూటుఁడుమీటక.

క॥ పొంగారు వేడ్కఁ తోడను । జంగమరాజాంగణంబు వెసఁగనుఁగొని యా
రంగత్తురంగఘనమా । తంగశతాంగములగములఁ దగనాకచోటన్.

చ॥ కనుఁగొనెనాకచోటనవకాంచనరత్నసమందదూర్మికా
ఘనతరమేఘలాకటకకంకణకంఠవిభూషణాది మం
డననిచయంబు నెంతయుదృఢంబుగ నిల్పిక్రయించుచోటులం
దనఁదుదిలేని వేడుకలతో నలశారిపురారిసారెకున్.

ఉ॥ ఒనరఁగ విప్రకాంతలసమున్నతదేహరుచుల్ తటిద్రుచుల్
ఘనతరవేదనాదములు గర్జితముల్ పటుహోమధూమముల్
తనరఁగ నీలనీరదకదంబములంచు గృహాహిభుక్తతు
ల్పనివడి వేనటింపఁగ నెబ్రాహ్మణవీధిఁ గవర్ధి యొక్కెడన్.

వ॥ మఱియు నగరితురగరథారోహణాస్త్రశస్త్రవిద్యాభ్యాసపరాయణజన భాసురంబులగు క్షత్రియనివాసంబులును, ధనకనకాంబర ప్రముఖ సమస్త వస్తుసుందరంబులగు వైశ్య మందిరంబులును, గోమహిషోష్ట్రఖాగాద్యఖిల పశు సమూహంబులగు శూద్రగేహంబులును, గంధ పుష్పాక్షత ధూపదీప ఫలరసాపూపోప హారసమేతంబులగు దేవతా నికేతనంబులును, కలిత మణిగణకిరణ విస్ఫారంబులగు కాంచన ప్రాకారంబులును, ఝషకమఠ కర్కట గ్రాహమకరాదిగ భీకర భేకానీక కుముద కల్హార సారసప్రచయ విశాలంబులగు పరిఖా జాలంబులును, సముంచితసూత్న నవరత్న మాలికలగు కపోతపాలికలును, ముక్తాఫల చూర్ణరంగద్రంగ వల్లికానంగతంబులగు వితర్దికాప్రాంగణంబులును, లీలావిలాస సంచార సుందరీ సందోహ సౌధశిఖరంబులును, నిరంతర పల్లవిత కోరకిత పుష్పిత ఫలిత లలిత క్రియాప్రమోదిత శుక పిక మధుకర నికర ప్రకటారవ భావభూతంబులగు నుద్యానవనంబులును, గ్రమక్రమంబునఁ జూచుచుఁ బ్రచ్ఛన్న వేషంబునం జని మఱియు.

చ॥ తలిపలిపుల్వదోటరొమువరంగభుజంగులకొద్దుమీట సం
తరమదనజ్వరంబుకనుపట్టువుముంకులమాటపాఖ్యసం
హాతులమబల్కరాట్టమిరవై తగునప్పురినొక్కచోట గో
భతగతిఁ జెందె వేశ్యతతిపేటబుధుల్నుతి సేయ నేటుగన్.

సీ॥ చిత్తజాతుఁడు విటశ్రేణి కానలు గొల్పఁ బూని నిల్పిన పైడిబొమ్మలనఁగఁ

చెలువొప్ప రతికాంతచేవిలాస ప్రౌఢఁబరగు చేమంతిపూబంతులనఁగఁ
బొలుపుఁగాఁబరిపూర్ణపూర్ణిమారాత్రుల నలరారుశీతాంశుకళలనంగ
జగములామోదింపఁజతురాస్యుఁడొనరింపఁ దనరారుమించుటద్దములనంగ
బాగుమీరినపగడంపుఁదీఁగెలనఁగ । నొప్పుగలిగినతొలుకరిమెఱుపులనఁగ
రూపలావణ్యయౌవనరూఢినలరి । యందముగవారభామినులుందురందు.

సీ॥ అళులుతామరలుచెల్వారుమారునివిండ్లు కలువరేకులుమంచిగంధఫలులు
కుందములెక్కుంపునింపొందునద్దంబులు శ్రీలుశిరీషముల్చిగురుటాకు
లలశంఖములుజక్కవలునీలసర్పము ల్వీచులుసింగముల్వెలయుగొలఁకు
లిసుకదిన్నియలుబాగెనఁగుదింటెనవిరులక్కరికరాలుకలమగర్భములును
గచ్ఛపంబులునొనఁగూర్చికమలభవుఁడు । మిగులనేరుపుదనరనిర్మించఁబోలు
భూరిశృంగారగరిమచేఁబేరుగలిగి । యలరునమ్మించుబోణులయవయవములు.

గీ॥ అతులగతులఁబతులనత్యుపరతులనం । గతులచేఁబ్రమోదయుతులఁజేసి
మతులఁదనరురూపవతులగునవ్వార । వతులప్రతులుగలరెక్షితులయందు ?

ఉ॥ఆసవపానరోషిదధరామృతపానసహోపగూహనో
ల్లాసములన్సమంచితవిలాసములన్మృదుగంధసారపు
న్వాసనలన్స్ప్రహానములవావిరినగ్గజరాజయానల
న్వాసురలీలఁగూడుకొనిపల్లవసంఘములుందురందఱున్.

క॥ ద్యూతంబులమృదుతరవం । గీతంబులచేతమఱియుఁగేరుచువిట నం
ఘాతంబులువసియింతురు । శీతంబులులేకకొల్చుచెల్వుననెపుడున్.

చ॥మదనకిరాతతీవ్రతరమార్గణపంక్తులకాత్మనెంతయుం
గదిసినభీతిఁబల్లవమృగంబులువారవధూప్రదేశము
లుక్కడరుఁగఁజేరిగుబ్బచనుఁగొండలచాటునదాఁగరాఁగఁద
త్సదనములందుబెబ్బులులచాడ్పనవేశ్యలతల్లులుండ్రొగిన్.

వ॥ అనివేశ్యవాట్యంబు వాటంబుగాఁ బ్రవేశించి శశిజూటుండందుల బోటులనెల్ల నొక్కచోటికి రావించి,

సీ॥ బన్నసరంబులుపచ్చలకడియంబు లాణిముత్తెపుఁబేరులందియలును
గమ్మలుబవిరెలుగంటలమొలనూళ్ళు రంగైనభుజకీర్తులుంగరములు
ముంగపులతీగెలుబాగడలుబావిలీ ల్నీలంపుటుంగరల్నేవళములు

చెవులపువ్వులుమంచిచేర్చుక్కబొట్టులు సొగసొప్పుబంగారుమొగలిరేకు
లాదిగాఁగల్గుదివ్యభూషావళియును । వన్నెచీరెలుఱవికెలువలసినంత
విత్తమును వేగ నొసఁగెనవ్వేలఁదులకును । గట్టుగమికోఁతినిగారాపుపట్టిమగఁడు.

ఉ॥ అటులనొసంగి యొక్కకనకాంబుజపత్రవిశాలనేత్రకుం
బటుతరకామశాస్త్రచయపారగుఁడై విలసిల్లునట్టి స
ద్విటు నొకనొక్కనిన్మగులవేడుకతో నొసఁగూర్చి వారిఁ బ్ర
స్ఫుటరతికేళిసౌఖ్యములఁ బూనివసింపఁగఁజేసె వాసిగన్.

గీ॥ కూర్మిఁబల్లవకోటి నక్కొమ్మలకును । దనరనొసఁగూర్చినట్టిమాధవుని లీలఁ
గూర్మిఁబల్లవకోటి నక్కొమ్మలకును । దనర నొసఁగూర్చె నయ్యుమాధవుఁడు వెనను.

మత్తకోకిల॥ మానితంబుగలోకముల్నిజమాయచేఁబలుమారును
న్మానిమోహమునొందఁజేసివినోదవైఖరిఁగేరు త
ద్భానుకోటిసమానతేజుఁడు బాగుమీరఁగనయ్యెడం
దానునువ్విటజంగమాకృతిఁ దాల్చె నెంతయు వేడుకన్.

చ॥ నెఱవులతేటిగుంపులగణింపఁగజాల్నుసోగవెండ్రుక
ల్నెఱిఁగొనగోళ్ళదువ్వికొనినేర్పలరన్సిగవైచియాపయిం
దఱుచుగమేల్మిబంగరపుతాయెతులున్విరిదండలుంగరం
బఱుదుగఁజుట్టిపూనెఁ జెలువారశిరోంశుకమింపుమీరఁగన్.

చ॥ ననుపగునిల్వుటద్దముఁగనుంగొనిసన్నపుభూతిరేఖ యొ
య్యనసొగసొప్ప నెన్నుదుటియందునఁదీరిచిచూచునప్పురీ
జనులకుసొంపుగాబొమలసందునజంత్రపుచుక్కబొట్టు నే
ర్పుననిడెనమ్మహేశ్వరుఁడుపొల్పుగుమిక్కిలికంటివైఖరిన్.

క॥ గండస్థలదీధితులకు । మెండుగవిందొనఁగుగతినమితతరశో భా
ఖండితవరకాంచనమణి । కుండలయుగళంబుఁదాల్చెఁగొమరుదలిర్పన్.

గీ॥ కనకభూషణహారినీలకాంతితతుల । తోడబోడుగఁగూడుకొ క్రీడసేయు
కరణిఁదనరెడురుచులఁజొక్కముగమెఱయు । బవిరిగడ్డంబుసొగసులేర్పడఁగదువ్వె

వ॥ మఱియును.

సీ॥ మణిమయోజ్జ్వలవిభూషణములొప్పఁదాల్చిగట్టిగాఁగటిబట్టదట్టిఁజుట్టి
జిలుగుబంగరుశాలు వలెవాటుఁగావించి కుదురంబుగభూతిమేననలఁది

నజ్జలింగముసూత్రజన్నిదంబులుబూని రుద్రాక్షమాలికలుధరించి
గండపెండెరమునుగంటలుజంగులు గిలుకుపావలునుజెల్వడరఁదాల్చి
చెలఁగినెలవంకకత్తియుఁజేకటారి। గుఱుతుఁగనఱుతఁగడుమొల్లవిరిసరులును
వెలయఁగెంజేతశూలంబుఁగల్గిగరళ। కంఠుఁడేలరొందెమోహనాకారలీల.

గీ॥ మొదలపారదమొశరించిపిదపఁదన్నుఁ। దవిలిప్రార్థింపనయ్యవతారమునను
దాల్చెనలకేతకీగర్భదళములనఁగ। మారవైరికివాలారుగోరులలరె.

ఉ॥చెక్కులదక్కులంమిగులఁజెల్వగుమోవినిఁబంటినొక్కులం
జొక్కులటెక్కులంబెళుకుచూపులఁజెన్నగుచిన్నినవ్వులం
జక్కగవిక్కుమక్కువలఁజక్కెరలొక్కటఁజిల్కుపల్కులం
గ్రక్కునవెల్లవారలకుఁగామవికారవిహారమేర్పడెన్.

సీ॥ ఒకభృత్యుఁడూరుయుక్తిజికిలినిద్దపుటద్దమొగిఁబూసనీడఁజాగొనరఁజూప
నొకసేవకుఁడుప్రేవనకలంకమతిఁజెల్వమెఱయనేరుపునఁజామరమువీవ
నొకదాసుఁడభిలాషమొదవంగఁగపురంపుతమలంబువేమారుతవిలియొసఁగ
నొకకింకరుఁడుపొంకమొప్పఁజెంతలనుండిభూషణానీకముల్పొందుపఱుప
మఱియునొకభక్తుఁడత్యంతమధురగీత। రవముఁగావింపనెంతయురభసమునను
జారుసౌందర్యరేఖాప్రశస్తుఁడగుచుఁ। దనరిజంగంబుపురవీధిఁజనుచునుండె.

వ॥ అట్టియెడ.

ఉ॥నీరజగంధులిందుమణినిర్మితనిర్మలభర్మహర్మ్య వి
స్తారతరాగ్రభాగములఁదారలరంజరియింపుచుండి సిం
గారముమీఱునవ్విటశిఖామణిచెల్వముఁగాంచి యెంతయు
న్మారవికారసంచలితమానసలైతమకించిరందఱున్.

క॥ మఱియునబౌరవధూమణు। లఱుదుగనమ్మిండజంగమయ్యయొయ్యారం
బిఱుపుఁగగనుఁగొనుటకుఁద। త్తరమునఁబఱతెంచిరధికతత్పరమతులై.

ఉ॥ప్రేమఁబడంతియోతుణమకరీమయపత్రమునంతమొప్ప ను
ద్దామగతింగుచాగ్రములఁదానిడికొంచువసించియవ్విట
గ్రామణిఁజూడఁబయ్యెదఁదిరంబుగఁజేర్పకవచ్చెఁగాన్కలా
స్వామికిరత్నకీలితసువర్ణపుబంతులుదెచ్చెనోయనన్.

ఉ॥ఒల్లెచెఱంగుపైనడలియుఃవ్వపయున్నటియింపలీలధ

మ్మిల్లముజారిమల్లికలుమొల్లనసెల్లెడలంతదుల్లఁగాఁ
బల్లవపాణిజాతుఁకరభారభరల్లలితావలగ్నయై
యుల్లసనేసుఁడెంచెఁగుసుమాయుధసన్నిభుఁజూఁడవేడుకన్.

క॥ సెరినొడ్డాణముగళ్ళమునఁ। జెరముగధరియించిమెఱుఁగుఁదీఁగెఁగదుం భా
సురగతివదుమునడిరెుక। హరిమధ్యముహాకుఁజూఁడనరుదెంచెవడిన్.

క॥ బాలునిఁబాలకుఁబిలుచుచు। లీలంగతయుగముసాచిలేమయొకతె య
ట్లాలింగనఁగనవేగం। బాలింగనమునఁగవచ్చునటులరుదెంచెన్.

సీ॥ కమనీయసావర్ణకర్ణపత్రద్యుతుల్తళుకులేఁజెక్కుటద్దములమీఁదఁ
జారుముక్తాహారభూరిశోభావళుల్ప్రకటవక్షోజకుంభములమీఁదఁ
బటువైనమేఖలాఘటితరత్నప్రభల్ఘనతరజఘనభాగంబుమీద
సురపనీలాభవిస్ఫురితవేణీరుచుల్సలలితపృథుకటిస్థలముమీద
జిలుగుచెంగావిపావడసిరులుమిగుల। చెల్వుగలచల్వవలువపైఁబలువిధములఁ
గలిసివర్తింపనొకశీతకరనిభాస్య। నరవినరుదెంచెనమ్మహేశ్వరునిఁజూడ.

మ॥ ప్రమథాధీశునిఁజూడనొక్కచెలికుంభత్ప్రక్రియన్వచ్చుచో
నమరన్నవ్వుమొగంబుపైఁగురులుచెల్వారంగదువ్వాడి న
త్కమలేందీవరవజ్రపుష్పనవమాఖ్యప్రోల్లసద్భూషికా
సుమమధ్యంబులసంచరించుమధుపస్తోమంబులోయన్గతిన్.

ఉ॥ గొబ్బునగిబ్బగబ్బిచనుగుబ్బలుజొబ్బిలనబ్బురంబుగా
నిబ్బరమొప్పచందనమునేర్పునఁబూసివెలందిరూర్తు మే
నుబ్బగదివ్యసౌరభములొక్కటదిక్కులఁజిక్కియొల్లెడం
బ్రబ్బబొజుంగుజంగముఁదిరంబుగఁగన్గొనఁజేరఁగేరుచున్.

సీ॥ ఘనలీలఁదనరారునునుపోఁగవెండ్రుకత్తెక్కలైనసురరాజనీలములుగ
సదమలతరవిరాజిన్నఖాంకురములుప్రకటితమౌక్తికప్రకరములుగ
సతతశోభానమంచితదంతపంక్తులువన్నెకెక్కినసమంచివజ్రములుగ
భూరిప్రభాపరిస్ఫురదధరోష్ఠంబురమణీయతరపద్మరాగముగను
రతివధూమణిచేనూత్నరత్నఖచిత। మగుచుఁజెలువొందుచొక్కఁపుఁబుఱిగిపసిండి
బొమ్మయననొక్కముద్దులగుమ్మవేడ్క। నవ్విరూపాక్షుఁగన్గొననరుగుదెంచె.

శా॥ చంచల్లీలనొకర్తునీలజలదచ్ఛన్నోడురాడ్బింబమో

ఘుంచన్నిఁంచినచంచరీకతతిచేనింపొందుఁ రాజీవమో
యంచునొప్పఁగఁజాలిమోమువయిఁజెల్వొకుంతలశ్రేణి న
తిఁగాంచన్నీలగభంగమంగొనుటకేతెంచెన్విరుల్మించఁగన్.
చ॥ నకియయొకతుఁగానూపురలసన్మణికంకణకింకిణీధ్వను
ల్పరికటగతిం జెలంగఁబరిభాసితసవ్యసువర్ణభూషణ
ప్రకరములుల్లసిల్లవలవల్లవశేఖరుఁజూడవచ్చె ద
ర్పకకరముక్తమైనరవిఁబర్వెడుచొక్కపుదేగయోయనన్.
సుగంధి॥ ఈగతిద్విరేఫవేణులెల్లనంతవంబుతో
వేగనేగుదెంచియంతవింతకాంతిసెంతయు
న్బాగుమీరినట్టిమేటిపైఁడిగట్టువిల్తునిన్
యోగినాథుఁజూచిరాగయోగమొప్పనొక్కటన్.
ఉ॥ అంగనలెల్లవేడుకననంగశతప్రతిమానభంగ ది
వ్యాంగునినభ్రజంగునిఁబ్రియంబుననీక్రియఁజూచిజాళువా
బంగరుపళ్ళెరంబులనుబాగుగరత్నములుంచి హారతు
ల్పంగతితోనొసంగిసరసంబుగసేసలుచల్లిరంతటన్.
ఉ॥ అద్దిరవీనిచెల్వము! జయంతధనేశకుమారమారుల
స్పృద్ధయుఁగెల్వఁజాలుధరణిన్వెలసిల్లెడుమౌనితేజ మా
ప్రొద్దునకుంనమంబెనఁగఁబోలునయారెవిలాసలీలనో
ముద్దియలారరండుకడుముద్దులుగుల్కెడునమ్మసారెకున్ !
సీ॥ పాదలెడుకొదమతుమ్మెదగుంపు నదలించుఁబరికింపవీనిపెన్నెరులకాంతి
తొగలరాయనితోడఁదులయౌనవఁగవచ్చు మొనసిమేడ్కనువీనిముద్దమోము
వెలిదమ్మిరేకులఁబలుమారునిరసించు రమణిరో! వీనినేత్రములచెల్వు
తళతళమెఱయునిద్దపుటద్దములనేలు లీలతోవీనికపోలయుగము
వెలయుతిలపుష్పమును గేరువీనినాన। వింతయగుసింగిణీవిండ్లువీనిబొమలు
కొల్లలుగమొల్లమొగ్గలఁగోడగించు। సెంతయునుబంతమునవీనిదంతపంక్తి.
క॥ సెలఁతా! పున్నమ పోవె। స్నెలతానరియగుసెపోల్ప సెఱిసీతని చె
ల్వలరెడునగవునకున్నను।బలుకులకున్సరియొచిలుకపలుకులు ధాత్రిన్?
గీ॥ శంబునన్నిభమైనగళంబుకాఁదు। ఇమ్ముమీరువిశాలవక్షమ్ముకాఁదు

రమణఁబొడవగు బాహుదండములవాఁడు। తొడరిసింగంబుఁ గెల్చు నెన్నడుమువాఁ [డు.

ఉ॥ తమ్ములఁ గేరుపాదలసితమ్ములవాఁడు నవీనబంధుజీ
వమ్ములనదల్చు మోవిచెలువమ్మును గల్గినవాఁడు పేర్మిఁ జా
కమ్ముఁ గమ్మవిల్తుతమకమ్మున నంచెడువాఁడు లీలతో
నమ్మక చెల్ల! వీఁడు మదినమ్మకపోవఁడిదేమిచోద్యమో?

సీ॥ ఎమ్మెమీఱఁగ వీనికెమ్మోవి యానుట భావింప నమృతంబు సేవగాదె?
పొలుపొందవీనితోఁ బొందొనర్చుట వేడ్క నలకల్పభూజాశ్రయంబుగాదె?
లీలవీనినిగౌఁగిలించుట నిర్జర గవియిచ్చు నిష్టానుభవముగాదె?
వలనైన చెల్వముఁ బనిపూని కన్గొంటఁ దలఁపఁగ ననిమిషత్వంబుగాదె?
కుసుమశర కేళి వీనితోఁ గూడియుంటఁ। బ్రకటితంబగు సామ్రాజ్యపదవిగాదె?
యిమ్ముగా స్వర్గలోకసౌఖ్యమ్ము వేఱె। కోరవలయునె వీఁడు చేకొనియె నేని?

ఉ॥ కొమ్మరొ! మోము ముద్దుగొని కోరికఁ జెక్కులు గోటమీటి చె
ల్వమ్ముగ నెంతయున్ గళరవమ్ములు మీఱఁగఁ బూని తేనియల్
క్రమ్మెడు మోవియానియధికంబుగ వీని యురమ్ము సోకుం
గ్రుమ్మఁగ రాదె గబ్బిచనుగుబ్బలనుబ్బుచు గొబ్బుగొబ్బునన్?

క॥ కుతుకమునఁ బ్రతిదినమును నీ। చతురుని పొయిజంటనుండు నతిభాగ్యము సం
స్తుతిసేయఁదరమె తిరముగఁ। జతురాస్యునకైన వాణిచానకునైనన్?

ఉ॥ ఈ నెఱజాణఁ డీ చెలువుఁ డీ దరహాసవిభాసితాననుం
డీ నళినీకశత్రునిభుఁ డీ ప్రభుఁ డీ నవయావనాంగుఁ డే
మానినినైన నెంతయును మన్మథబాణవికంపితాత్మఁ గాఁ
డానొనరింపకున్నె? వనితామణులార విలాసనంపదన్!

శా॥ వీనిం జూచిన పూవుఁబోఁడి మదనావిర్భావలోలాత్మయై
మానంబుల్ కలుగ్రమ్మమేటి జిగిచన్నెట్టల్ గగుర్పట్టఁగా
సూనాస్త్రాలయమెల్లఁ జెమ్మగిలఁ దాఁ జొక్కుం గదే కొమ్మ! యిం
పూనం జంద్రునిఁ గన్న చంద్రశిలయుం బోలెం బ్రమోదంబునన్.

ఉ॥ కంజదళాక్షి! యీనవపుశానిఁ గనుంగొనినంతనుండియుం
రంజిలి మానసంబు పరిరంభణలాలసమయ్యెఁ జయ్యనన్
మంజులపుష్పబాణములు మన్మథుఁడేయఁ దొణంగెఁ బైపయిం

బింజియుఁబింజయుందవులఁ బేర్చి కడుందృఢలీలనొక్కటన్.

క॥ అరిదా ! శతధృతియీతనిఁ । బరిఁగానూహింపకున్నపాపమునవెకా
మఱిఁదలకోఁతలఁబడియెన్ । సతతము భువనంబులెల్లఁజర్చింపంగన్.

వ॥ అని మఱియు నిట్లనివితర్కించిరి.

సీ॥ పణఁతియీతండువాక్పతియొ ! యిట్లనఁగనల్మోగములుఁబుక్కిటముగ్ధయేది ?
తరుణియితండుమాధవుఁడొ ! యిట్లనశంఖచక్రముల్ బాహుమ్నఁజానయేది ?
ధవళాక్షియితఁడువాసవుఁడొ ! యిట్లనవేయుగన్నులుఁగులిశంబుఁగలుగు టేది ?
శుకవాణియితఁడుదర్పకుఁడొ ! యిట్లనఁగఁగ్రొవ్విరితూపులునుదియ్యవిల్లు నేది ?
యితఁడు భల్లాణునిజభక్తిమతినిఁదెలియఁ । జల్లమూంబనిజంబెల్లసరవినరయఁ
బూనిచనుచున్నశివుఁడుగాఁబోలునిదియె ! తథ్యమగునిందుముఖులారతలఁచిచూడ. !

క॥ తొలినోములఫలమిపుడీ । చెలువునిఁగనుగొంటయిందుచే భాగ్యంబో
చెలువారఁగల్గెనిట్టులఁ । దలఁపఁగనద్భుతముగాదె ధారుణియందున్ ?

క॥ అనియివ్విధమునఁబురసతు । లెనలేనిముదంబుతోడనీక్షించుచుఁదన్
గొనియాడనంతశివుఁడా । జనపతిమొగసాలదరికిఁజనియెన్ లీలన్.

వ॥ అని సూతుండెఱింగించిన విని నైమిశారణ్య మహామునులట మీఁది వృత్తాంతంబె ట్లని యడుగుటయు.

శా॥ గౌరీచారుపయోధరద్వయమిళత్కస్తూరికాకర్దమ
స్ఫారోదగ్రభుజాంతరాళవిధిజంభద్విణ్ముఖామర్త్య కో
టీరస్థాపితనూత్నరత్నరుచిధాటీప్రోల్లసత్పాద మం
దారక్షీరపటీరహారహిమరుక్తారాభమందస్మితా.

క॥ తరుణారుణాబ్జసుందర । చరణాదురితాబ్ధితరణసంతతకరుణా
ధరణీధరశరణాశశి । భరణాకరివారణనిఖిలభయసంహారణా.

తరల॥ భువనపోషణసత్యభాషణభోగిరాజవిభూషణా
దివిజపాలనద్విడ్విఖాలనదివ్యతాండవఖేలనా
పవిధరార్చితమానిపూజితభామకోటివిరాజితా
శివగిరీశ్వరభూతిదాయకసింధుజాధిపసాయకా.

మాలిని॥ మనసిజశతరూపామర్దితాశేషపాపా
దనుజరిపుకలాపాదర్పితోద్యత్ప్రతాపా

ధనపతివరమిత్రా దానసంస్తోత్రపాత్రా
ఘనతరనిజకార్యా కాంచనాహార్యధైర్యా.

గద్య॥ ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వర ప్రసాద లబ్ధ కవితా సామ్రాజ్య ధురంధర కౌండిన్య సగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్య పుత్ర బుధ జన విధేయ తిమ్మయ నామ ధేయ ప్రణీతంబైన రాజశేఖర విలాసంబను కావ్యంబునందు ద్వితీయాశ్వాసము.

రాజశేఖరవిలాసము.

తృతీయాశ్వాసము.

శ్రీమత్కామిత జన సుర। భూమీరుహ భుజగవర విభూషణ సుగుణ
స్తోమహిమాచలకన్యా। కోమలముఖ పద్మ భృంగ కుక్కుట లింగా.

వ॥ అవధరింపుము నైమిశారణ్య మహామునులకు నిఖిలపురాణ వ్యాఖ్యాన విఖ్యాతుండగు సూతుండిట్లనియె నట్లు జగన్మోహనాకారుండగు నవ్విట జంగమేశ్వరుండు తన మందిర ద్వారంబునకువచ్చుటెఱింగి భల్లాణుండు.

చ॥ ఎదురుగనేగియాగురుజనేశ్వరుఁ గాంచినమస్కరించి న
మ్మదమునఁదోడితెచ్చిసుషుమంబగుపీఠికనుంచిశోభన
ప్రదముగనర్ఘ్యపాద్యములుభాసురలీలనొసంగివేగఁద
త్పదసలిలంబుమూర్ధ్నమునభక్తినిఁజల్లుకనిల్చియుండినన్.

క॥ తెలిఁగన్నుఁ బాలయంద। మ్మురుకాంతులఁదనరుభూతియొక్కింతకరాం
బురుహమునఁబట్టిరాగి। శ్వరుఁడానృపునకుటనిడినవరవినతండున్.

ఉ॥ పావనమయ్యె మద్గృహము పక్వములయ్యెఁ దపోవిశేషము
ల్లావిరివృద్ధిఁ బొందెఁ జెలువంబగు కీర్తియుఁ బూనియర్థినై
నీవు మహానుభావుఁడవు నేఁడరుదెంచుటఁ జేసి వేడ్కనో
భావజరూప! పూర్వకృతభాగ్యవశంబున మాకు నియ్యెడన్.

క॥ గురులింగమిమ్మొఁగన్గొని । పరితోషము నొందిమది శుభస్థితిఁ దనరెం
బరమేశ్వరుఁడిప్పుడు న । క్కరుణం బ్రత్యక్షమైన కైవడి మీరన్.

సీ॥ ఎండుండి యుచటకు నేగుదెంచితిరిట్లు మునిచంద్ర! సౌందర్యమూర్తిఁ దనర
నీమోవి పలుగంటు లీచెక్కు గవచీరు లీచిన్నివెన్నెల సెన్నునగవు
లీముద్దునును బల్కు లీచిత్తరవుఁ జూపు లీవలిపపుఁ జెక్కు లీయొయార
మరయంగ మీకె భాసురలీలఁ దగునయ్య మఱియెందునైన నీమహిమ గలదె?
నాఁగ నాశంభుఁడప్పు డానందమొదవ । చేతులారఁ జేసినవ్వియుఁ జెలువు మెఱయ
నట్టి విటచిహ్నలేర్పడ నఖిలజనులు । వినఁగ నెఱజాణ యగుచు నిట్లనియెఁ బ్రీతి

సీ॥ జననిగర్భంబున జనియించినట్టి తత్ఫలమెల్లఁ దెల్పెద నలరవినుఁడు
జారుఁడై నతతంబు వారకాంతలతోడఁ గామకేళులయందుఁ బ్రేమఁ గూడి
కొమరొప్ప నింతుల గుబ్బచన్నుల మీఁద గరిమఁ జేయిడుకొని విరులశయ్యఁ
బవళించి సుఖలీలఁ దవిలియుండినఁ గాక కోరిక[illegible]గుదియఁబట్టి
కలలఁ దరుణులఁ గామించి కలితుఁడగుచుఁ । బెరిగి పంచేంద్రియంబులు బిగ్గఁబట్టి
తియ్యవిల్కాని బారికి నొయ్య నొరిగి । తిరుగుచుండిన ఫలమె మిసిరులకరయ?

క॥ మానినులఁ దవిలియున్నను । మానుగ నిహపరములొదవు మనుజుల కెల్లన్
గానలభూములఁ దిరుగుచుఁ । దానములు జపంబు లేల తగ నాచరింపన్?

సీ॥ సరవిముత్తోవద్రిమ్మరిఁ దలనిడుకొన్న కరిదైత్యమథనుండు కామిగాఁడె?
కొమరొప్ప మోహించి కూఁతు నిల్లాలిఁగఁ జైకొన్న పరమేష్ఠి కామిగాఁడె?
మూరిఁ బదార్వేల గొల్లపూఁబోణులఁ గలసిన వెన్నుండు కామిగాఁడె?
గౌతమ మునిపత్నిఁ గడఁగి వరించిన గట్టులపగవాఁడు కామిగాఁడె?
కోరి యాచార్యుభామినిఁ గూడినట్టి । కైరవాప్తుండు మిక్కిలి కామిగాఁడె?
కామిగాకున్నయట్టి యక్షలితుఁ డెవఁడు । కామిగాఁడేని నిర్వాణకామి యగునె?

గీ॥ అదియునుంగాక కామశాస్త్రియందుఁ । గామిగా వచ్చునని పల్కు కతన నిట్లు
తనర విటజంగమాకృతిఁ దాల్చి యేను । నలర వెలయాంధ్రభక్తుల నడిగికొనుచు.

క॥ భోగింతు నెల్ల వేళల । బాగొప్పెడు కామశాస్త్ర పద్ధతి వెలయన్
శ్రీగల్గుట కరయఁగ ఫల । మీగతి సుఖియింపవలదె యింపలరారన్ ?
చ॥ రమణికుచద్వయంబు గొనురమ్మున నానుక మోము మోముపైఁ
బ్రమదము మీరఁ జేర్చుకొని పల్కరుకోర్కెలఁ బుష్పశయ్యపై
నమరఁగఁ బవ్వళించి యనయంబును మన్మథసౌఖ్యలీలలన్
గ్రమమున నోలలాడుటయె గాదె సుజన్మఫలంబు ధారుణిన్.
క॥ అని నెలవులఁ బాలఁగఁ జ । య్యన నవ్వుచుఁ బల్కి జంగమాధిపు నొరయం
జనదనుచు నృపుఁడు లింగా । ర్చన సేయఁగఁ బిలువ నతఁడు క్రమ్మఱఁ బలికెన్.
సీ॥ జననాథ ! మారాక చందమంతయు నీకు విను మెఱిఁగింతు నవిస్తరముగ
నన్నంబుపై నించుకైనఁ గోరిక లేదు వలనైన వెలఁది గావలయుఁ జూమ్మ
వేశ్య లేనిది నాలు వేళ్లైనఁ గాని భోజనమొనరింపను సైపకుండుఁ
గావున వేవేగఁ గన్నులపండువయగు దాని నొక్కతెఁ దగిన భక్తి
తోడఁ దెప్పింపు వేడుకతోడ నిపుడు । గారవంబుగ నీవిచ్చు కట్నమిదియె
యనుఁడు నృపశేఖరుఁడు నేర్పు దనర నతనిఁ । గాంచి యిట్లను సద్వచోగరిమ మీర.
చ॥ వినుగురునాథ ! నిక్కమగు విన్నపమొక్కటి చిత్తగించి యి
ట్లనుచితముల్ వచింపఁగ మహాత్ము[illegible] దగదయ్య మిమ్ము ని
ప్పనివిని యెవ్వరైన నగుబాటొనరించెదరయ్య మీరెటుం
గని దివుడెద్దియిమ్మహిని గార్యము లేదుగదయ్య తెల్పఁగన్.
చ॥ అడుగుమ తెద్దియేని యురయంబ యొనంగెదఁ గాక మీకు ని
ప్పుడు నొకకన్నియం దెలిసి పొందుగఁ బెండ్లియొనర్చి రత్నపుం
దొడవులు జీరలుం బసులతో ధనధాన్యములన్ గృహంబులన్
గడువడి భృత్యవర్గమును గైకొనుమిచ్చెదఁ గోర్కెమీరఁగన్.
క॥ ఊరూరుఁ దప్పకుండఁగ । మీరలు పేయింతు నిపుడు మీ శిష్యులకు
న్వారంబులొనఁగునట్లను । దారత వషాశనములు తగనొనరింతున్.
గీ॥ పెండ్లి కట్నంబులును గరుఁ జేర్మితోడ । రాగిశస్త్రలను మీకుఁ బ్రాకటముగ
నియ్యఁ జేసెదఁ బ్రజలచే నెల్లతఱిని । సూనశరరూప ! యట్లుగాదేని వినుము.
శా॥ గ్రామంబుల్ కరులందలంబులు శతాంగంబుల్ తురంగంబులు
న్స్వామింబేరగు వస్తుసంఘములు సంపూర్ణంబుగా నిప్పుడే

ప్రేమమీఱఁగనిత్తుఁజేకొనుమిటులొప్పఁ గేళ్కలనీరాజ్యమం
దోమార్తాండనిభప్రకాశకొనుమీయుర్వ్యాథఖాగంబొగిన్ ।

క॥ ఈరీతిసౌఖ్యలీలల । చేరూఢిగనుండుటొప్పుచిరతరమహిమర
గోరికమీఱఁగఁగైకొను । మారాధ్యజనావతంస! యనిబల్కుటయున్.

క॥ ఆపలుకులువినిగుఱుఁడతి । కోపోద్రేకమునన్నృపతికుంజరుఁగనియో
భూపాలక ! నీతేగం । బీపట్టునఁదెలిసెదరుచులింకేమిటికిన్.

గీ॥ ధరణిభల్లాణుఁడెంతయుదాతయనుచుఁ । జెప్పఁగావినియేతెంచునప్పుడొక్క
కాసాసంగినవెలయాలుగలుగునిటుల । లోభమేటికిఁగుసుమశరాభనీకు. ।

సీ॥ ఖేకంబుఁగనిచాలభీతిఁబర్వెడుబంటు దురమునరిపులఁబోఁదరుమఁగలఁడె ?
మడిగట్టువడిదాటఁదడఁబడుతెట్టువ మించివారాశిలంఘించగలఁడె ?
యిసుమంతపనుకొమ్మనఁగఁజాలనివైశ్యుఁడెనసియంగడిఁజూరలిడఁగఁగలఁడె?
యిలుశాసివెడలంగనలయుసోమరి వేగమునవారణాసికిఁజనఁగఁగలఁడె ?
నరవిమావంతుఁడెక్కఁనఁదరలలేని । వారణంబుభారంబునోవంగఁగలదె?
కావునకొకింతసూక్ష్మయూకామితంబె । యీయఁగానోపవిఁకనిచ్చుటేదిచెపుమ. ।

గీ॥ ఎండకన్నునునీడకన్నెఱుఁగకుండి । తనరనరచేతియర్థంబుఁగనఁగలేని
యలఘుతరరాజ్యగర్వాంధులైనయట్టి । నరవరులకేలవ్రతములుధరణియందు.

చ॥ గడియకుఁబెక్కుమాగఁములుకల్లలుపల్కుదుసాధుకోటి త
న్నాడయుఁడటంచుమెచ్చుక్కనపుడూరకయుండుచువింతచేష్టలన్
గడువడిఁదానొకొక్కయెడఁగళ్ళెఱఁజేయుచురాజ్యసౌఖ్యముల్
గడుకొనులాహిరీమనకఁగ్రమ్మినమత్తులుగారెభూపతుల్ ?

ఉ॥ బొంకులకెల్లఁదానకముపుట్టినయిల్లగుఁగల్మషాళికిం
గొంకొకసర్వదుర్గతులకుందగుమూలమురాజసంబు నీ
వింకనతిప్రయాసమునవిట్లగురాజసవృత్తినుండియు
న్బింకముతోవ్రతంబురకపేక్షయొనర్చెదెపార్థివోత్తమా ?

గీ॥ నీకునీవేళనొకకాసులేకయున్న । నిదిగొమాచేతికాసైననిచ్చివేగ
వెలపొలంతినిఁదెప్పింపుమలరనిదియు । వినఁగఁగాదేనిశపథంబువిడువుమిపుడు.

ఉ॥ వాహనములురథంబులునువారణములున్నదవుల్లనంబులున్
గేహములున్సురంబులునుగేవలరత్నవిభూషణంబులు

స్వాహానవృత్తితో నొవఁగి చాలఁ బ్రియంబునఁ బూర్వి యిప్పుడు
ద్వాహము సేయుకంటె నొకవారవధూటి నొసంగరాదొకో ?
చ॥ అనుడు దినేశవంశకలశాంబుధిచంద్రుఁడు యోగిచంద్రునిం
గనుఁగొని రామమహాత్మ ! తగుకార్యములింగినరీతి విన్నవిం
చినపని గాని లోభమునఁ జెందివచించుట గాదు మీరలిం
దునకలుగంగఁ బాడియె ? బుధుల్ క్షమ సేయరె తప్పు గల్గినన్ ?
క॥ కావున మీమదికింపుగ । వేవేగ వలంతియైన వేడుకకత్తెన్
రావించెదఁ గైకొనుమా । భావజనిభ ! యనిన నతఁడు ప్రమదముతోడన్.
క॥ అటు లేని తెలియవినుమా । కర్ణాటభూతలనాథ ! వారకాంతవిధము ప్ర
స్ఫుటగతిఁ జెప్పెద జంగమ । విటుఁడని యొన్నకతఁడున్వివేకము మెఱయన్.
సీ॥ సంపూర్ణపూర్ణిమాచంద్రబింబద్యుతిఁ బెద్దయు నిరసించు ముద్దుమోము
విరిదమ్మిరేకుల సిరిఁ బరిహాసంబుఁ గావించు నిడువాలుఁగన్నుదోయి
బింబికాఫలకాంతిఁ బెన్నఁగ మీఱి జయింపఁ దివిరెడు సొబగైన తియ్యమోవి
మేలిబంగరు బొంగరాలలీలల నేలఁ జాలిన కఠినంపుఁ జన్నుఁగవయుఁ
గొదమతుమ్మెదకదుపులఁ గదుము కురులు । కరికరంబుల కెనయనఁ బరగు తొడలు
గొప్పపిఱుఁదులు నల్పమై యొప్పు కౌను । పృథ్వినాథ ! గణికనాభి యును గల్గి.
తరల॥ మొలకనవ్వులు వాలుఁజూపులు ముద్దుగుల్కెడు పల్కులుం
దళుకుఁ జెక్కులు హంసయానము తమ్మితూండ్లజయింపఁ గాఁ
గలభుజంబులు కంబుసన్నిభకంధరంబును గల్గి తా
వలచియున్న లపింప నేర్చిన వామలోచన గావలెన్.
క॥ పురుషుండలసినమీఁదట । పురుషాయితబంధగతులఁ బొదువుచు వరున
న్సురతంబు సేయ నేర్చిన । గురుకుచ గావలయు నలరఁ గువలయనాథా!
క॥ నఖదంతక్షతచుంబన । ముఖనిఖిలరతిప్రకారములఁ దానెకదు
న్సుఖలీలఁ గలయు నీరజ । ముఖియే కావలయుఁ జుమ్మి భూపతితిలకా !
చ॥ కలకల నవ్వు కొంచుఁ దమకంబునఁ గంచెల పిక్కటిల్లఁ గాఁ
గులుకు మిటారిగబ్బిచనుగుబ్బలు పైఁ బడ నుబ్బఁ జేనియ
ల్చిలికెడు ముద్దుపల్కులును జెన్నగు మోహము మీఱఁ గేరున
వ్వులు కలకొల్కి గావలయుఁ జిత్తజకేళికి భూభుజోత్తమా !

సీ॥ నిక్కుజక్కవదోయి నెక్కొనఁ గ్రెక్కుములాడు చనుగుబ్బ లురమున నానరనాని
భుజయుగంబలరమూపునలీలఁ గీలించి చెలువొప్పఁ జెక్కునఁ జెక్కుఁ జేర్చి
పలుమాఱు గళరవంబులు మీఱి చెలఁగంగ నిమ్ముగా మరునిల్లు చెమ్మగిలఁగఁ
గొనగోటిపోటు లొయ్యన మర్మముల్నాటవగలచే బెదరుమై వడకుదోఁపఁ
జొక్కి బిగికౌఁగిలింతలఁ బెక్కుక్రియలఁ। బ్రేమదళుకొత్తవసియించి పిదపనుపరి
సురతమును బ్రోడయై సేయు సుందరాంగి। కావలయుఁ జుమ్ము ధారుణీకాంత యిపుడు.
వ॥ మఱియును.
సీ॥ ధనగర్వమునఁ బల్లవునిఁ దృణీకృతలీల గణనసేయని పెల్లుకత్తె గాక
కలహించి వేఁడుక కాని నెంతయు నెగ్గులాడుచునుండు గయ్యాళి గాక
నెమ్మది మొరుని పైనిలిపి మారుని కేళినలరఁ దేలింపని తులువ గాక
ప్రేమఁ జేఁబిలిచిన బేలయట్టులఁ బల్కనొల్లని మాయలబెల్లి గాక
యొకని చేవిత్త మందివే ఱొకనితోడఁ। గలిసి వర్తించు బల్లోసకారి గాక
పూనియే ప్రొద్దు నిద్దురపోతు గాక। మదటయును గాక పరికింప మలిన గాక.
గీ॥ విటునితోఁ గూడియున్నట్టి వెలఁది గాక। బానిసెయు రోగియును గాక పాపి గాక
బేలయును గాక తగమగనాలు గాక। యున్నవాల్గంటిఁ దెప్పింపు ముర్వినాథ!
క॥ వినుచిత్తిని శంఖినిహ। స్తినిపద్మినియనెడు నాల్గు తెఱఁగుల సతులం
దునఁ బేరెన్నిక యగుప। ద్మినిగావలెఁ జుమ్ము మాకు మిహిరకులేశా!
క॥ శివపాదభక్తినిరతయు। నవిరళసౌందర్యవతియు నతిపుణ్యగుణ
ప్రవిమలతరహృత్కమలయు। నవనీశ్వర మాకునిచ్చునది యిపుడెలమిన్!
సీ॥ ఘనసారమృగమదగంధసారానేకసంతతనవ్యవాసనల చేత
మౌక్తికాంబుజరాగమరకతనీలాదిదివ్యమాణిక్యదీధితుల చేతఁ
దరుణేందుబింబసుందరదర్పణావళితరళితఘనధగద్ధగల చేత
సౌవర్ణపర్యంకసంవ్యాప్తమల్లికాద్యతులితకుసుమసంహతుల చేత
సరవిఁ దెఱయిడ్డ చందువాసిరుల చేతఁ। బ్రకటితములగు జాలవల్లికల చేత
సొరదిఁ బేరైన నిఖిలవస్తువుల చేత। నలరు కేళీగృహంబు గావలయుఁ జుమ్ము.
వ॥ అనిన నృపాలుం డిట్లనియె.
గీ॥ అట్లె కానిమ్ము దేవ మీరానతిచ్చు। క్రమము మీఱంగ నిప్పుడే గడనసతిని
నలరఁ దెప్పింతు ననిపల్కి యాక్షణంబ। కౌతుకం బాత్మ నెంతయుఁ గడలుకొనఁగ.

క॥ తలవరులఁ బిలిచి ధరణీ । తలవరుఁ డవ్విధముఁ జెప్పి తగినధనంబు
ల్వాలనొప్పఁగ నిచ్చి ముదం । బలరఁగ వెలపొలఁతిఁ దెండటంచుం బలికెన్.
వ॥ అంత.
ఉ॥ పద్మము లెంతయున్ బిగువఁ బాసి వెసన్ముకుళింప విస్ఫుర
త్పద్మములందు భూసురులు తత్సమయక్రియ లాచరింపఁగా
పద్మము మీరువారలగు సామజయానల కెల్లఁ జాలహృ
త్పద్మము లుల్లసిల్ల రవి పశ్చిమవారిధిఁ గ్రుంకె నత్తఱిన్.
సీ॥ కరమొప్ప సాంధ్యరాగము మీఱఁ జెల్వారు నంధకారము పర్వె నఖిలదిశలఁ
జుక్కలాకసమునఁ జక్కనొక్కటనుండె ముదముతోఁ దొగలఱేఁ డుదయమయ్యె
జనులకెల్ల నప్రీతి యొనర వెన్నెలయొప్పె లలిఁ జకోరములు కోర్కులఁ జెలంగె
నలిని తాఁ దలవంచె నగియెను గుముదిని కోకంబు లెడబాసి కుందె మదిని
మరుఁడు వెడవింటవిరితూఁపు లరయఁబూని । యేపున నారవిరహుల నేయఁదొడఁగె
సతులకుఁ బురుషులకుఁ బరస్పరవిలాస । రసము చిలికెడు పలుకు లింపెసఁగ నపుడు.
సీ॥ ముత్యాలతాటంకములు గొమ్ము పూఁబోఁడి బన్నసరంబిదే నన్నుతాంగి
భుజకీర్తు లివె చూడు గజరాజగామిని యొడ్డాణమిదు గొమ్ము హేమోత్పలాక్షి
కరకంకణంబులు గైకొమ్ము హరిమధ్య చేర్చుక్కబొట్టిదె చిన్నెలాఁడి
మొగపులతీఁగ చెల్వుగఁ బూను శుకవాణి నేవళంబిదె రమ్ము నీలవేణి
రత్నహారంబు లివె యిదు రాజవదన । వన్నెచీరలు గొనుము సౌవర్ణవర్ణ
గంధసారంబుఁ బూయుము కాకంబుకంఠి । యనుచుఁ దుదలేని కోరిక నాత్మనలర.
ఉ॥ పల్లవులెల్ల మొల్లముగ బల్లిదులై కడుమంచి వస్తువు
లొల్లలు మీఱఁ బట్టుకొని కూరిమితోఁ బఱతెంచి వారనం
ఫుల్లసరోజనేత్రలకుఁ బొందుల రారనొసంగి వేడ్కరం
జిల్లఁగఁ జొక్కు మక్కువలఁ జెందిసుఖింతు రనేకలీలలన్.
క॥ తలవరు లట్ట్యొడ నర్థము । లలఘుగతిం గొనుచు నరగ నంచితకౌతూ
హలమానసులగుచు న్వే । శ్యాలగృహముల కరిగి పిలువసాగిరి వరుసన్.
సీ॥ రమ్ము పద్మావతీ రా వె చింతామణీ రాజగన్మోహినీ రాజరేఖ
రమ్ము చకోరాక్షి రా పుష్పమంజరీ రా వె లీలావతీ రత్నపుత్రి
రా సుందరాకార రమ్ము కైరవగంధి రా వె బింబాధరి రమ్యభూష

రావెకోకిలవాణి రాసరోరుహపాణి రామధువ్రతవేణి రమ్మతరుణి
రావెనారీశిరోమణి రమ్మరమణి । రమ్మనవచంద్రికాహాసరాజహంస
యనుచువేవేఁగనింటింటికరిగియిట్టులఁ । దలవరులువారకాంతలనలరఁబిలిచి,

క॥ ధనములుమణిభూషణములు । ఘనతరచిత్రాంబరములుఁగలవంబులునుం
గొనుఁడివెవిటజంగమునకుఁ । బనివడినిద్దురకునిపుడుప్రమదములీలన్.

గీ॥ వనజముఖులార! ధారుణీవరునియాజ్ఞ । యిట్లుకావునమనలకయీక్షణంబ
వలసినంతధనంబునువరునఁగొనుచు । వేఁగముగరండుజంగమవిటునికడకు.

వ॥ అనిపల్కుటయును.

సీ॥ నెఱజాణఁడొకఁడింటనిద్దురకున్నాఁడురాఁగూడదనెనొక్క రాజవదన
కోడెకాఁడొకఁడుదాఁగోరినధనమిచ్చివదలనీఁడనెనొక్క వాలుగంటి
మిగులఁగూరిమిచేయువగకానినెడఁబాయఁదగదురాననెనొక్క చిగురుఁబోఁడి
వల్లభుఁడొకఁడుదర్పకకేళికీవేళఁగాఁచినాఁడనెనొక్క కంబుకంఠి
నమభుకాఁడొకఁడాసించివినయలీలఁ । దవిలియున్నాఁడనియెనొక్క ధవళనేత్ర
విటశిరోమణియొకఁడిలువెడలనీక । దంటయైయున్నవాఁడనెదంటయొకతె.

ఉ॥ మిండనిఁబాసిరాఁదగదుమిన్నకపొండనెనొక్క లేమచె
ల్వొందిదెచూడుఁడల్లగదిలోనియతండనెనొక్క రామభూ
మండలిఁబేరుగల్గుసుషమంబగుమేలిపసిండిసొమ్ములీ
తండొసఁగంగడించిచనధర్మముగాదనెనొక్క భామయున్.

గీ॥ ఇట్లుచెలులెల్లఁదమవిధంబెఱుఁగఁజెప్పి । రందుగొందఱుప్రౌఢలానిందుముఖులు
మందమధురోక్తులలరారమానవేళ । కింకరులకిట్లుపలికిరిశంకలేక.

క॥ వినుఁడెఱిఁగించెదమింతయుఁ । బనివడిగణికాజనంబుపద్ధతులెల్ల
న్వినయంబలరారఁగనో । ఘనులారవిస్తరంబుగానిఁకమీకున్ ।

గీ॥ విటుఁడులేనిరేయివేదనఁజెందుచు । నిదురకంటికెఱుఁగనేరకుండి
కాసొసంగునట్టికడజాతివాఁడైనఁ । గల్గఁగోరువారకాంతమదిని.

సీ॥ కడుఁగురూపినినైనఁగందర్పనిభుఁడంచునభిమతియొనరింతురలఘులీల
నంత్యజన్మనినైననమలవంశజుఁడంచుఁబల్కుదురెంతయుఁబ్రౌఢివదర
నతిమూఢమానసుండగుమానవునినైననరసుఁడటందురునరభణనమున
బ్రహ్మహంతకునైనఁబరమధార్మికుఁడంచుగణుతింతురెవుడునుగ్రమములోఁద

నెన్నఁగఁ గ్గనసీతివిహీనుఁడైనఁ । దవిలి[illegible]వ్వర్తనుండంద్రుతమకు నొక్క
హీనమైననుగాపైన వీడెమైనఁ । జేతికొసఁగినచో వెలచిగురుఁబోండ్లు.

ఉ॥ చిన్నెలవన్నెలన్వగలఁ జిత్రవిధంబులముద్దుమాటలన్
వెన్నెలనెన్ను నవ్వులను వేమఱు బిత్తరిచాలుఁజూపులన్
సన్నలపైగలన్నిగులజాణతనంబున వారకామినుల్
చెన్నగఁబల్లవప్రతతిచేత ధనంబులు దోఁతు రెప్పుడున్.

సీ॥ ఒకమాఱు పయ్యెద నోరగాఁ దొలఁగించి నవరించు జిగిగుబ్బచన్నులలర
నొకమాఱు సోగవెంద్రుకలబల్లునకొప్పు సడలజల్లన విప్పి ముడుచు మఱల
నొకమాఱు మణిమయప్రకటభూషణములు వదలించి తిరుగంగఁ గుదురుపఱచు
నొకమాఱు నవ్యమౌక్తికమణీహారములొక్కనగోటఁ జిక్కులగుచ్చి తివియుఁ
జెలఁగి మఱియును శృంగారచేష్టలలరఁ । గేరుచుండును బెక్కువిహారములను
సొబగుమీఱెడు వగకానిఁ జూచినపుడు । మరుబుకొల్పును వెలయింతి మహితగతిని.

చ॥ పొలుపుగ నిన్నుఁ బాసి యొకపూట మహాయుగమంచు నెంచుచో
వలమగనీవు నన్నిటుల వంచన సేయఁగఁ బాడియే? యిటుల్
దలఁపఁగనీతియే? యనుచుఁ దక్కుచుఁ జొక్కుచు నిక్కువంబుగా
వలచినయట్లు మాయలను వారవధూటి భ్రమించుఁ బల్లవున్.

చ॥ ధనములవేలబో ఋపుడు దాసియునైనగడించు నీక్రియం
ఘనముగ మాకు నీచెలిమి గల్గుటయే పదివేలటంచుఁ బె
న్వినయపుమాటలాడుచును వేఁడుక కానిఁగ లంగఁ జేసి యా
య్యవవిభవంబుఁ గొంద్రు గణికాంగనలెంతయు నేర్పుమీఱఁగన్.

క॥ వలచినవానికిఁ బడఁతియు । వలచిన చందమున నదోఁచి వదలదుగా కెం
దులనైన వెలపొలంతికి । వలపుమగనకంబునకును వలపునుగలదే ?

వ॥ అదియునుంగాక.

సీ॥ పల్లవవ్రాతంబు పాలిబల్రాకాసి ప్రకటితోద్యన్మద్యపాననిరత
గురుతరానేకదుర్గుణగణాలంకారసకలమాయావాదజననసీమ
భూరికోపవికారపూరితనిజచిత్తకఠినవాక్యక్రియాగ్రథితరసన
ధరనసీతులకెల్ల గురుతుమీరినతావు దానధర్మదయావిధానహీన
శాకినీభూతభేతాళనముదదైత్య । భీకరాకారవిజయగంభీరనినద

సుమశరారామమార్గభాసురసమగ్ర । లగ్నకలకంఠయుతవల్లిలంజతల్లి.

సీ॥ కుఱుచలై తఱుచుగా నెఱిసిన వెండ్రుకలొప్పమీఱఁగ దువ్వికొప్పుముడిచి
యుఱఁ బ్రాఁతచెప్పుటట్టలఁ బోలి వ్రేలాడు కుచములఁ బవికచేఁ గుదియఁబట్టి
తొడిగినకుబుసంబు వడువున మడతలేర్పడియొడునొడలిపైఁ బసపురాచి
యెలుఁగుతోలును మీఱియెంతయు మాసిన పెద్దపుట్టము చాలఁ బ్రీతిఁగట్టి
బొరుసునొసటను జంద్రఁపుబొట్టుఁబెట్టి । యడుసుకన్నులఁ గజ్జలం బడరదిద్ది
బోసినోటను దమలంబుఁ బూని యిటుల । విటులఁ బిలుచు నగఁజేయు వృద్ధవేశ్య.

గీ॥ పద్మమయిన నుదగు మహాపద్మమయిన । శంఖమయిన నొసంగినఁ జాలకుండ
ధనదు మెచ్చదొకింతైనఁ దనకుఁగల్గు । విత్తమంతయు నీకున్న వేశ్యజనని.

క॥ వనఁద్రాగినపులుగుక్రియ । న్విసువక తగఁ గ్రోలుకొంచు వేశ్యాంబ కడుం
బినరేఁగి బూతులాడు । న్వనఁగల్గని యీగి యడఁగఁ బల్లవతతులన్.

ఉ॥ ఆకులు పోఁకలున్మణులు హారములున్బహుగంధసారము
లోఁకలు రూకలున్మదిని గోరినయట్టి సమస్తవస్తువు
ల్వాకిట మొప్ప మాయలొగిఁ బన్ని భ్రమించుచు నేర్పు మీఱఁగాఁ
జేకొనుఁ బో విటావళులచే గణికాళిబవిచిత్రవైఖరిన్.

గీ॥ మిండఁడొకనాటి రేయి రాకుండెనేని । గాసువీసంబు చేతికిఁ గల్గనందు
కించుకేనియు నిదురఁ బోనీదు మాఁతు । గడనపూఁబోఁడియవ్వ పెన్గ్రంచుముప్వ.

వ॥ ఇట్లగుటం జేసి పల్లవవిరహితమైన వేశ్య మీఱిచ్చు ధనంబుఁ గొని జంగమవిటునికడకు
రాకుండునే యని యథార్థంబుగఁ బల్కినవిని.

క॥ నమ్మికనృపభటులతిశీ । ఘ్రమ్మునఁ గ్రమ్మికొని సకలగణికాజనగే
హమ్ముల నిమ్ముగ దూరిమి । దమ్మునఁ బరికించుకొనుచుఁ దగనచ్చోట్లన్.

క॥ ద్యూతమధుపానమృదుసం । గీతసుసాహిత్యనృత్యకేళులచేతం
బ్రీతిఁ జెలంగుభుజంగ । వ్రాతంబులఁ గని రిచిత్రవైఖరి మెఱయన్.

ఉ॥ ఈగలినుండఁ జూచి ధరణీశ్వరు పాలికిఁ జారులెంతయు
న్వేగమ చేరి తద్విధము విస్మయలీల నెఱుంగఁ జెప్పిన
న్నాగము చానఁ దేకిటుల బొంకులు పల్కుట మీకొకింతయు
న్బాగగు నేయటంచు నరపాలుఁడు కోపము మీఱఁ జూచుచున్.

క॥ ఉన్నంతపారుగుపల్లెల । కున్నేగిన దూతలెల్లఁ గొబ్బున నపుడే

భిన్నతమీలఁగనటువలె । విన్నపములనరింపధరణివిభుఁడవ్వేళన్.

ఉ॥ ఎక్కడఁజూచినంబురినొకించుకయున్సందులేకయొప్పరు
న్నెక్కుడుసెక్కువైగడనలేమలుగాచుకయుందురిప్పుడే
చిక్కనొక్కవారసుదతీమణిగల్గకయుండుటెంతయు
న్నక్కజిలిచోద్యమంచుమదినివ్వెరదిగ్గునలేచియత్తఱిన్.

క॥ నల్లనిశాలఁకుసుంగిడి । యొల్లజనంబులనుడించియింపొందమహీ
వల్లభుఁడుతానెచనియెను । పెల్లానఁడువేశ్యవాటికున్నతలీలన్.

ఉ॥ ధీరుఁడుభూవరుండిటులఁదిగ్రగతింజనితద్గృహంబుల
న్నోరణగండ్లపద్ధతులఁజూడఁదొడంగెవిచిత్రలీలల
న్గేరుచుఁగోరికన్మదనకేళులఁదేలుచునుండువారలం
భూరిసుగంధపుష్పమణిభూషణధారులనిర్విచారులన్.

* * * *

వ॥ ఇట్లు చతురశీతిబంధ నఖదంతక్షతపరిరంభణాద్యనేక కామశాస్త్ర ప్రకారంబు లందవిలి క్రీడించుచున్నంగనుంగొని శివశివేతి మంత్రంబును జపించుచు విఫలప్రయత్నుండై ధాత్రీవల్లభుండు తనమనంబున వితర్కించె.

క॥ చారులుచెప్పినవిధమిది । యారయఁదథ్యంబయయ్యెనవ్విటునకునిం
కేరితనానఁగఁగన్గుడు । వారవధూమణినివ్రతమువదినిల్పుటకున్.

క॥ వెలపాలఁతిగల్గనందున । నిలయేలెదురాజునంచునెవ్వతెనైనం
బలిమిందెప్పించితనిది । కలుషంబులకెల్లమొదలుగాదెతలంపన్ ?

చ॥ కదునదురేఁయయ్యోనవికల్లరిజంగముక్రోధచిత్తుఁడై
వడినదలించినల్కనాకొ? వంచనమీఱ్ఱతంబుమీఁదట
న్విడువఁగఁబోలునో! భువినివిశ్రుతమానపకీర్తినొందఁగాఁ
బడునొకొ! నీలకంధరునిభాస్వదనుగ్రహమెట్టులున్నదో!

సీ॥ వేశ్యనావఁగెదననిమున్నువిశ్వసింపఁ । బలికియుప్పుడెట్టుబొంకుదుఁబాటిదప్పి
మహానసత్యముకన్నఁగల్మషముగలదె । నేటు సేయంగమానవకోటులకును ?

సీ॥ మునుహరిశ్చంద్రముఖ్యులౌమనుజపతులు । నిత్యసత్యవ్రతాచారనిపుణులగుటఁ
గాదెచిరకీర్తిసకలజగంబులందుఁ । జెందినిర్వాణరాజ్యాభిషిక్తులైరి.

క॥ కరితురగభటరథశిబికాం । బరభూషమణిభూషణాదిబహువస్తువులి

ద్ధరసెన్నఁగ నతతంబులె । తిరముగ నత్కీర్తి దక్కఁ దీరాత్ములకున్ ?
క॥ మునదీక్షయొనఁగువేళల । ఘనుఁడగు గురునాథుఁ డెంత గాదనియనినన్
వినకొల్లక వ్రతభంగం । బొనరింపఁదలంచుటిప్పు డుచితంబగునే ?
క॥ అదిగావున నవ్విటునకు । నొదుఁగక పట్టంపుదేవినొసఁగి ధరిత్రిన్
విదితంబగు శపథముకో । విదులెన్నఁగ నిల్పుకొనుట విహితంబనుచున్.
చ॥ అవనితలేంద్రుఁ డెంతయు రయంబ గృహంబున కేగి నంతత
ప్రవిమలశీలయైన తనభామినినొయ్యనఁ జేరఁ బిల్చి యో
ధవళసరోజనేత్ర! విను ధర్మయుతంబగు నొక్కవాక్యమున్
దవిలిన భక్తితోడ విదితంబుగ నీకెఱుఁగంగఁ జెప్పెదన్.
చ॥ సరసము మీఱ నొక్కవిటజంగము ధూర్జటిఁ బోలి నేఁడు దా
సురుతరలీల నెయ్యెడల నుండియొ వేగమె చేరి నన్ప్రభాం
తరమునఁ జూచి యెంతయు ముదంబున దీవెనలిచ్చి కేరుచున్
గురుతుగ నొక్కవారనతిఁ గోర్కె నొసంగుమటంచుఁ బల్కెనన్.
క॥ ఇయ్యకొని భటులచేతికి । నెయ్యంబున ధనము నంగి నెటినొకపడుపుం
దొయ్యలిఁ దెమ్మని పనిచియు । నయ్యెడ వారలను నమ్మకతిశీఘ్రమువన్.
సీ॥ చని వేశ్యవాటియెల్లను గ్రమక్రమమున వెదుకంగ నందున వ్వేలఁదులెల్లఁ
బల్లవసహితలై పరిపరివిధములగు ఱితుగా మరుకేళిఁ గూడుచున్నఁ
గనుఁగొని వ్రతభంగమునకు నెమ్మదిఁ జాల వెఱచి యెంతయు మవివేకినివని
నీకు నివ్విధ మెల్లఁ జా)కటంబల రారఁ దెలుపవచ్చితి నతితీవ్రఫణితి
నిందుముఖి యెన్నఁడు నెఱుంగని ట్టిచోద్య । ముభళుబలుమాయగాఁ బోలు! నైననీదు
బుద్ధితోడుత నూహించి పొసఁగ నొక్క । వాక్యమిట్లని పల్కె మావలను మీఱ.
క॥ అనుమనుజాధీశ్వరునిం । గని మృదుమధురోక్తులలరఁ గాంతామణియి
ట్లను హృదయాధీశ్వరము ను । విన వేశతిగళుని కథలు విబుధులవలనన్ !
చ॥ చిరతరలీల భక్తతతి చిత్తములారయఁ గోరి యీశ్వరుం
డరుదుగఁ బెక్కురూపులన హర్నిశము న్జరియించుఁ దొల్లియుం
దురితవిదూరుఁడైన చిరితొండని నిశ్చలభక్తిఁ జూడఁద
ద్వరసుతుఁ గూరఁగా నడిగి వానికి నీఁడె మనోరథార్థముల్ !
సీ॥ అవ్విభుఁ డెమున్నపాది దెనిమ్మ రవ్వసుతు నిఁ । బూని చంపించు కొఱకునై పోయి దాని

నధికతరహర్షమొప్పారనన్నమునర । వేఁడుకొన్నట్టిబలాత్మయలాఁడుగాఁడె !
క॥ అట్టిశివదేవునకునీ । పట్టుననిన్నడుగుటెంతవనిసుగుణుఁడవై
యొట్టెట్టెననొసఁగిశపథము । గట్టిగనిల్పుకొనవలయుఘునతరలీలన్.
మ॥ నను నెంతేనియుఁ బెద్దఁ జేసినలినీనాథాన్వయోత్తంస! యి
ట్లనఁగాధర్మమె? నీవు నాపలికితథ్యంబేమనీదాసినిం
దనుమానింపకమీమదింగలుగునట్లత్యంతమోదంబుతో
నొనరింపందగుఁగాకపల్కులనుమీరూహింపనింకేటికిన్.
క॥ పురుషుఁడుదైవంబతఁడే । కరణినియోగించునదియెకావించుటగా
కరయఁగమటియెందైనం । దరుణులకొక్కింతయునుస్వతంత్రముగలదే !
క॥ సలలితముగనిహపరసుఖ । ములురూఢినొసంగిసకలపుణ్యఫలంబు
ల్గలిగించువిభునికంటెను । దలిరుంబోఁడులకువేఱెదైవముగలదే !
సీ॥ కాంతామణులకుఁజూక్కఁపుఁబెన్నిధానంబుప్రాకటంబలరారఁబ్రాణవిభుఁడు
కుసుమగంధులకునుగొంగుబంగారంబుప్రాకటంబలరారఁబ్రాణవిభుఁడు
కమలాక్షులకునభీష్టములిచ్చుదైవంబుప్రాకటంబలరారఁబ్రాణవిభుఁడు
చిగురుబోఁడులకుఁజెల్వగుకల్పభూజంబుప్రాకటంబలరారఁబ్రాణవిభుఁడు
చంద్రముఖులకుబహుజన్మజనితదురిత । పటలతిమిరార్కబింబంబుప్రాణవిభుఁడు
పొలఁతులకుఁజాలవెలలేనిభూషణంబు । రాజశేఖర! పరికింపఁబ్రాణవిభుఁడు.
క॥ వ్రతములుసదానధర్మము । లతులితగురుదేవతార్చనాదులువినుమో
క్షితినాథ! యెంచుకేనియుఁ । బతిభక్తికిసాటియగునెభామామణికిన్ !
ఉ॥ కావుననెల్లరీతులనుగర్తవునీవెటులానతిచ్చినం
బావనలీలఁజేకొనకపల్కుటయెట్లదిగాదటంచుధా
త్రీవరముఖ్యనిక్కముగఁదెల్పుముచింతలవేటికిక్రియన్ ?
భావభవారిభక్తతతిపాలిటనెప్పుడుఁగల్గియుండఁగన్.
క॥ అనవినిజననాథుఁడువే । దననొందుచునవ్విశాలధవళేక్షణన
క్కునఁజేర్చివదలిక్రమ్మఱ । ననియెన్మదిదొట్రుపడఁగనఖిసవలీలన్.
ఉ॥ ఓసరసీరుహాక్షివినుమోకులపావనిరోవధూమణీ !
నీవరియేరికానినులుసేటానరింపఁగముజ్జగంబుల
న్వాసికగన్నెడునావలుకువాక్యముమీఱఁగవేశ్యకాంతవై

భాసిలిజంగమేశ్వరునిభావజకేళిఁగళంగఁజేయుమా.
ఉ॥ వారకయీపురిన్బటవారవధూమణిగల్గనందునన్
వారిజనేత్ర! నిన్నిటులవంచనసేయకవేఁడ్కకర్తగాఁ
గోరినవారజంగమునకుండగనీవలపెంగడామది
న్నేరములేన్నకిట్టెడలనిల్పుముమద్వచనప్రకారముల్.
ఉ॥ నీవుపతివ్రతామణివినీవలనందగమెచ్చిమెచ్చక
గ్రీవుఁడభీప్సితార్థములుబ్రేమనొసంగెదునంశయంబిఁకన్
భావమునందునిల్పకకృపామతిఁజూడుమునన్నునిట్టెడ
న్నావుఁడుఁబుష్పఁబోఁడితననాథునకిమ్ముగమ్రొక్కియిట్లనున్.
క॥ వలనొప్పనింతవనితై । తలుమఱుఁబ్రార్థింపనేల పావనమతితో
నలబాజఁగుజంగమునకుం । జెలువుగనన్నొసఁగవలయుశ్రీఘమునన్నృపా !
క॥ ధరమెల్లగుత్తఁగొనియొక । దరినించుకతావుదీనతస్వేదుక్రియ
న్బరికింపఁగనిటులన్బ్రదీ । శ్వరకాంచెవుఁబల్కఁబల్కవచ్చునెనీకున్ ?
ఉ॥ భూనుతలీలముఖ్యవ్రతముఁబూనితిరెద్దియునిత్తుమంచుజం
గానకువారకాంతనిడఁగానొనగూడనియంతమాత్రనే
దీనతఁబల్కఁబాడియెసుధీజనులెల్లహసింపరె? యెందునే
నేమఁగనెక్కడక్కనవనీశ్వరశక్యమెయిడ్డిదూరఁగన్ ?
చ॥ అమవినతాంగిపల్కులుదినాధిపవంశపయోధిపూర్ణిమా
పనజవిరోధియింతయునవారితమోహనిబద్ధచిత్తుఁడై
వినియొకయింతసామ్యసిలివేఁగమెతెప్పిరియోహోపెలంత యి
ట్లనఁగలిగెంటెఁగాకతగడామదినీక్రియనూహసేయుటల్ ?
క॥ అడిననూటతగన్విద । నాడకనైకొన్నమాత్రనకటామదిలో
నోడకవిటవరునకునీఁ । బాడియెసువివేకముడిగివంకజగంధీ !
గీ॥ పద్మదళనేత్రనిన్నెడవాసియొక్క । నిమిషమునియునోర్వఁగనేర్చుటెట్లు?
పరమసాధ్వివినిన్నిట్లుపల్కనక్త । తప్పుషుమసేయుమామదిదయదలిర్ప.
క॥ ఈమెడనింతయునానతిఁ । బ్రోయకనైకొంటివెమ్మతోమఱియెందున్
నీయట్టిసతులుగలరే । వేయాఱులలోననైనవినుమేంచముఖీ !
ఉ॥ చంచలనేత్ర! నామదికిసమ్మతిగానిపుడొక్కమాటయీ

హించిదయన్వచింపుముమహింజిరకీర్తులనేకభంగులన్
నించుమటంచుఁబల్కుటయునీలమధువ్రతవేణిసేయుచు
విన్నంచఁగనన్నరేశునిలలింగనియిట్లనెంప్రౌఢజాడలన్.

గీ॥ క్షితిప! యిటులవిచారంబుసేయుచుండి । చిన్నమాటలుపలుకంగఁజెల్లదిదియుఁ
గాకమత్స్వాంతవృత్తియుఁగనఁగొనంగఁ । దలఁచితేనియువినుముదెందమునసలర.

సీ॥ జననాథవినుహరిశ్చంద్రావనీంద్రుండుగాధేయుకొఱకులోకంబులెఱుఁగ
ధారుణీభారమంతయువేఁగఁబోనాడితనపాలంతిని బుత్రునొనరనమ్మి
మునుకొనియంత్యజున్కనివెంటమధుమాంసములుమోచుచునువానిగొలుచుచున్న
నంతనవ్విభునినత్యవ్రతంబునకాత్మఁగరుణించినిజభక్తవరదుఁడైన
కాశికావల్లభుఁడుజగత్కారణుండు । విశ్వనాథుండుచండికాధీశ్వరుండు
ప్రేమసాక్షాత్కరించియభీష్టమొసఁగి । కావఁడేవారినత్యంతకౌతుకమున !

క॥ నీవాడినవాక్యంబపు । దేవిధముననైననిర్వహించినదానన్
భావజహరణుఁడుకరుణం । బ్రోవఁగలండాత్మనలరిభూవరతిలకా !

గీ॥ భక్తివిడకయుండుభల్లాణయివ్వేళ । మదివృథంబుమీఱమట్టువఱచి
సేయుకార్యమిఁకనుజింతింపవలవదు । నాకునైనఁగడువిశ్రమగతిని.

సీ॥ అనఘనజఘనఁగన్గొనియనుజనపతివినువిటాంగిశోభనతదనర
నీచిత్తమరయంగనీచందముననొత్తిచూచితినిజమదిచోద్యమలర
నిరుపమవ్యాధయంబులేకమైయుండినఁగోర్కులన్నియునొనఁగూడఁగలవు
మొనసినిన్నివేషముననొనంగినయప్పుడవ్విటవరుఁడుక్రోధాత్ముఁడగుచు
వారకామినిదేకిటులూరిలోన । వరునిపెడబాసియొంటిమైవరవినున్న
యట్టిమగనాలిఁదెచ్చితీవనుచునొల్ల । కాజ్ఞరొమునరింపఁగలఁడమితాగ్రహమున.

క॥ కావుననినిన్నిరూపము । తోవిటశేఖరునికడకుఁదోడ్కొనిచనఁగా
దీవేశవేశ్యకామిని । వైవేఁగమొరమ్మటంచుననిచినయంతన్.

క॥ అంతిపురికరిగియయ్యాలి । కుంతలివెలయింతియగుటకుంజమచున్న
న్నంతంగనిమొంతేనియు । వంతనముపమల్లికాంబవతికినిమొన్.

మ॥ కల్లల్గాభువిరాఁగొన్నవిటజంగంబుంగవంగోరుచో
మల్లంబెల్లమబల్లవింపకమునీవొప్పింపకోభల్లమా
భల్లాణక్షితిపాలశేఖరునకుంబట్టంపుఁబూఁబోఁడివై

చెల్లంబోయిటువంటిచుల్కనిపనుల్సేయఁగనీకహాహామే ?
క॥ ఓయప్పవారకామిని । గాయిప్పుడలంకరించికరమొప్పమనో
నాయకునికడకుఁదోడ్కొని । వేయరుగఁగదమ్మననువికచాబ్జముఖీ.
గీ॥ అనెడుమాఱిమిసవతినెంతైనఁగరుణ । మీఱనవ్వారిజాక్షి తాఁగారవించి
పలుకునిట్లనియోముద్దుకలికిమేలు। చెలఁగనీబుద్ధిచేవేలుసేయఁజాలు !
ఉ॥ నీరజగంధినీవనుచునేననుచున్నదిభేదమెద్ది? యొ
వ్వారికతంబునన్వ్రతమువంచననొందకయుండిభక్తియొ
ప్పారినఁజాలునీవచనమాత్రగ్రహించిపుడట్టులుండఁగా
నేరవుకామశాస్త్రగతినిక్కమెఱుంగవుగోలవారయన్.
క॥ ఇభరాజయానమునునీ । విభుకౌఁగిటనెలఁగుచుండువిధమంతయుఁగా
దభినవవిలాసుమశర । నిభుఁడయ్యతిరతిరహస్యనిపుణుఁడుసుమ్మీ.
ఉ॥ చొక్కులఁదక్కులన్నగులసొంపగుతేటమిటారిచూపులన్
జక్కనిమందహాసములఁజారువిలాసములన్వలీలఁజెం
పెక్కుడుదివ్యవాసనలనింపగుతియ్యనిముద్దుపల్కుల
న్నిక్కపువారకాంతకరణిన్వలపింపవలెన్భుజంగునిన్.
గీ॥ మఱియుననమాస్త్రశాస్త్రప్రమాణసరణిఁ। దవిలిబురుషాయితాదిబంధములయందుఁ
బ్రౌఢమైకూడవలయునేర్పునఁజెలంగి।పల్లవునియుల్లమల్లనఁబల్లవింప.
క॥ అటుగాకహృదీశ్వరుచెం । గటనేనియ్యకొనివచ్చిక్రమ్మఱనిపుడో
కుటిలాలకనిన్నంపినఁ । బటువైఖరినలుగఁజేస్రపాలుఁడుచెపుమా ?
గీ॥ అనుసవతినూరడిలఁబల్కియాక్షణంబ । చల్లమాదేవితుదిలేనినంతసంబు
దనరఁబతిహితమునకునై తానెవేఁగ । మునసలంకృతియొనరించుకొనఁదొడంగె.
గీ॥ సుందరులుగొందఱప్పుడయ్యిందుముఖికిఁ।గుందనపుబిందియలయందుఁబొందుమిగుల
నెంచఁగలిగినపన్నీరునించిచాల । నంపమొప్పారజలకంబులార్చిరొగిని.
క॥ ఉడురాజవదనయొక్కతె । తడియొత్తెన్రాజవతికిధౌతాంబరముల్
వడిఁదాల్పనొసఁగెసొగసుగ । గడువేఁడుకతోనొకర్తుకాంతామణికిన్.
ఉ॥ సొంపుగనింద్రనీలమణిశోభలనేలఁగఁజాలిపోఁగలై
పెంపెనలాడుముంగురులఁబెద్దయుఁగ్రొమ్ముడిదిద్దిచక్కలం
ముంపుచుఁజెంపుమీఱెడుసమున్నతదివ్యసుగంధయుక్తమా

సంపెఁగదండఁ జుట్టె నొకసారసనేత్ర సుశీలవర్తికిన్.

ఉ॥ ముద్దులగుమ్మ రూపుచెలిముందఱఁ గొప్పు పాలుం గుట్టద్దముం
దద్దయు నిల్పె నొక్కవనితామణి కస్తురిబొట్టు మోమునం
దిద్దెఁ బడంతి యొర్తు సొదిదిన్నకరీమయరేఖ లెంతయు
మృద్దియతళుకుఁ జెక్కులను మోహనలీలలిఖించె నేర్పునన్.

చ॥ కలువలఁ గేరు చంద్రముఖి కన్గవ నొక్కవధూలలామ చె
ల్వలరఁగఁ గజ్జలంబిడియె నబ్జనిభాననయొర్తు వేడ్కఁ దం
తిలఁగను నీలవేణి జిగిబిబ్బెపుగుబ్బలపైని జొబ్బిలం
గలపములందె నంచితసుగంధయుతంబుగఁ జిత్రపైఖరిన్.

సీ॥ చారుముక్తాహారవారముల్ గళమున నించె వేడుక నొక్క మించుబోఁడి
సౌవర్ణకర్ణభూషణము లందమున మీఁదగిలించె నొకశీతధామవదన
ఘనమైనపచ్చలకడియంబు లిరవుగాఁ బెట్టెఁ జేతుల నొక్క బిసరుహాక్షి
కమనీయరత్నసంఘటితమై చెలువొందు మొలనూలిడియె నొక్క మోహనాంగి
పాదములనందియలు బెట్టె భామయొకతె । మడుటఁ జేర్చ్వక్క నిడె నొక్క సుదతి మట్టెయఁ
వేరుగలభూషణము లెల్లఁ బ్రేమనిడిరి । రమణు లింపార నప్పదారాజసతికి.

వ॥ ఇట్లు గన్య శృంగారధారిణియై యనంతరంబ.

సీ॥ ఘనసారచందనకస్తూరికాముఖ్యదివ్యగంధంబులు దోఁపఁ బర్వఁ
గింకిణీనూపురక్రేంకారనాదములుఁ దునింపు మీఱ నొక్కటఁ జెలంగ
ఘనరత్ననికరసంఘటితమై తనరారునవ్యకాంచనభూషణములు మెఱయ
భూరికుంతలబంధభారంబు శేమించి మందమై నడకలు నందడింపఁ
దీనకుచకుంభయుగళంబు పేర్మిఁ బాదల । లలితశృంగారలీలావిలాసములను
వాసిమీఱంగ నమ్మహీవరునికడకు । నింతియరుదెంచె ముదమున దంతియనఁగ.

క॥ ఈరీతి నతులతరశృం । గారము దనరార వారకాంతయుఁ బోలెం
జేరితనమునకు నలిచిన । నారిమణిఁ జూచి ధరణినాథుఁడు వేడ్కన్.

క॥ ఈలలనారత్నంబీ । నీలాలక యీవినిద్రసరసిజముఖి యీ
లీలావతి తగు నాకున । పాలిఁటిజంగమునకంతుఁ బ్రభుమించి వెసన్.

గీ॥ భూమివిభుఁడంతఁ దనయంతిపురము వెడలి । చెలులతోఁ డొక్క నియతుడు చోనంగియుండి
దూవిపురకాంతలెంతయుఁ జొచ్చియుండి । చెల్లఁ బాదుపదములో నసట్టులనిరి.

సీ॥ ధారుణీశ్వరుబుద్ధిపూరితాత్ముం గెఁబోనరగఁ గెంటుండితెంబలి జంగముచేఁడు
చేరివారాంగనఁగోరతదతంబియ్యఁగోరకాదియొప్పుటఁగోరుదలైనఁ
దనభక్తి చెడకుండఁబనుపువేశ్యాజాలిల్లాలినొనంగెనిట్టిచిత్ర
మొప్పెదునసువారలోకకొండయునుభకాచారయుక్కుతెలైనమూనసేంద్రుఁ
జేటికినానంగుమబుద్ధియతిద్ధలిగుటఁ । జేసివారులుతమలోనఁజెలఁగిపోరు
చున్నఁగన్గొనియుపుడిచ్చుచున్నవాఁడు । గానినిక్కంపుభక్తిగాఁగలదెయిటుల ?
క॥ ఇచ్చినదిరుపురనొక్కట । నచ్చంబగుభక్తితోడనర్పింపకయీ
కుచ్చితములుదగవనుచుఁ । మెచ్చకయుకకొండ తమిమిలయవారున్.
చ॥ పురములువాహనంబులునుభూషణముల్ధనధాన్యముల్మహాం
బరములుఁబాఁడిధేనువులుఁబ్రార్థనసేయకజంగమయ్యలే
తెలఁగునవేశ్యఁగోరి! నతిధీరతనట్లతఁడింతిఁగోరిన
న్దరణిపుఁడెట్టులియ్యకొనెఁ! దానినిపల్కుదు వారుకొండయున్.
క॥ ఇయ్యకొనివారసుందరి । యొయ్యెదలంగల్గకున్నసిల్లాలినిటు
లొయ్యననొసఁగుటఘనతయొ! యియ్యలపతికనుచుఁగొండ యిస్నెదువారున్,
సీ॥ ఆనరోరుహానేత్రిదైనఁగాదనకిట్లుపతివెంటవేశ్యమైభవ్యగతిని
జనినంతభక్తిరేయనువారుగొండయుగట్టిగాభక్తిమార్గంబుపూని
నవ్వుదేభక్తుండుచెప్పినవిధమొల్లఁజేసినసిల్లాలుసేయకున్న
నదియపోచిత్తినియనువారుగొండయునతిక్షభర్తకునొక్కమతియదైనఁ
గల్గునధిమతమిదికల్లగాదన్నపుడు । లీలనీజంగమునకుసిల్లాలినొసఁగి
వారునిమెప్పించిబొందితోనరుగఁగలఁడు । నరగఁగైలాసమునకెల్లజనులుచూడఁగ.
క॥ అనువారొకకొండయునై । కనుఁగొనననవ్వేశ్యపతికాంతామణిఁదో
డ్కొనిచనియులజంగముతా । యనినన్నతిధినునిచియిట్టులనియెంబ్రీతిన్.
క॥ తగుచిగురుఁబోఁడిఁదెచ్చితి । నాగిమీకుఁబరిశ్రీమింపుఁడో సామి! యనన్
నగుమొగములరఁగనపుడ । జ్ఞగతినతితో [illegible] చంద్రుఁడుపల్కెన్.
గీ॥ రమ్ముశల్లాణనిక్కంపు [illegible] । నెమ్మ [illegible] మాటనవిన్నయుంటి
మెంతదడవయ్యెఁబడఁతిఁదేనేనియుపుడు । [illegible] ?
క॥ రంగుగజంగముబిట్టుఁదను । [illegible]
వెంగలిభూవనితే । నంగ [illegible] వాఁడుఁదన్.

సీ॥ కామాంధకారి నైకడఁకతో నీరాకఁ గాచుచుండఁగ మూఁడుకన్నులయ్యెఁ
దలయేఱుబరువయ్యెఁ దగమేను సగమయ్యెఁ గకమాలములఁ జెందు నిలుకడయ్యె
వలనొప్పమునుపటి వగదప్పె వలపునవిరిగె మసరుం రేయివరవి నయ్యె
నా కేటికీ వేశ్యని కేటి నిజభక్తి బాటకంబుల చేతఁ బ్రొద్దుఁగడపి
నాడవింతిరొ కాకభూనాథులెచట! వ్రతములెచ్చట! ఘనశైవమతములెచట!
నెందుఁగొఱగాని పాలఁదుకనిటులఁ దెచ్చి । యందుకొమ్మనువారెందు నైనఁ గలరె!

వ॥ అని వెండియు నిట్లనె.

గీ॥ అనవలసి నిన్ను నిటువలె నంటిఁ గాక । తగునె వేశ్యలతోఁ బొందు తాపసులకు!
వలసితివి భూప! మాకు నైయధికముగను । దీనిఁ గైకొమ్మనీవైనఁ బూనియుంకను.

సీ॥ అమరిటవరుని గన్గొని వినకహాకొక్తి నిట్లనుమనుజాధీశుఁడనుపమీలు
నయ్యలుమీరట్టులాడినఁ దగుగాని క్షితినయ్యలకుఁ దెచ్చు చిగురుఁ బోండ్లు
నవ్వలుగాఁ జూడనర్హంబు మాకును దవిలి మీకిట్లాడఁదగునె మమ్ము?
నాఁకలిగొన్నచో నన్నమెవ్వరికైన నొసఁగలిగిన విడనాడఁగాదు సుమ్ము
మీమదికినంతవంపై నమీననేత్ర । నరయుచుండంగఁ దడవయ్యె నయ్యయింకఁ
దప్పులెన్నక కైకొమ్ము తరుణి నిపుడు । కరుణ ననిభక్తి నడుగులకొరుగుటయును.

క॥ నృపతిఁ గృపఁ జూచియపుడా । కపటపుఁదిటజంగమయ్య కడునవ్వుచునో
తపనకులవర్య ఱోయఁగ । నిపుడా తిలిఁ గాక సాటియేరీ నీకున్.

ఉ॥ కావలెనన్న మాత్రమునఁ గొకుకమున్ జెలువార వారరా
జీవదళాక్షిఁ దెచ్చితివి చెన్నలరన్ పదివేలుపేయుని
. భావజు చేతి ములికుసు బంగరుబొమ్మను ముద్దుగుమ్మన
జ్ఞేపునకున్న భాతమున కేమనకుందరమేమరింపఁగన్ ?

క॥ ముదమొదవఁగ నరచందురుఁ । గదుమఁదిపురుమవిదను దురుకటుఁ బొదలెదుతు
హొమ్మదకొదమకదుపుఁ జెదరఁగ । నదలించుమ్మదతిమృదుపులొపె స్నేరులున్.

క॥ వాసిగనీ సుదతీమణి । నావరు నావరు మొయంచు నవగంధఫలి
న్యాసుదగతిఁ గన్గొని వరి । నానం బొనరించు నంత కాంచితలీలన్.

గీ॥ చెలఁగి జగములు గెలువంగఁ జాలు చిలువ । మరునిబలు సింగిణీవింట్లు తరుణి బొమలు
కడఁకనవ్వింద్లఁ జాన్పి నకలు నకూఁపు । తీవరాజానవమి టారమూపులరయ.

క॥ చిగురాకు తెంపు లింబమౌ । వగడంబులు తెంబరములు బంధూకము ని

మ్మగుపయోధరమ్ముతో డుతఁ । దగు సేతులయనఁగ నెట్టి తావులనైనన్?

క॥ పలువరుస మొల్లమొగ్గల । పలువరుసలఁ గెల్వఁజాలు భామినిమఱచె
క్కులు తళుకుటద్దములతోఁ । గలహించుం దామ్ముదులను గర్ణము లెంచన్.

గీ॥ చెలువపలుకులు గండుఁగోయిలల నేలు । నెలఁతచిరునవ్వు లేఁత వెన్నెలల నవ్వుఁ
గలికి కంఠంబు క్రముకంబు నలరు భిన్న । ములుగఁ గావించు నెంతయుఁ జలము మీర.

చ॥ పరువడి సంచితంబులగు బాహుమృణాళములొప్పగొప్పలై
యలితమ త్రేలు మౌక్తికభూహారములంచులఁ జీరులాడఁగా
గురుతుగ నవ్వెలందికుచకుంభయుగంబలరున్ మనప్పరో
వరమున సంభవించి చెలువంబగు తామరమొగ్గలో యనన్.

సీ॥ నునునల్లచీమబారు నగేరు నూగారు వళులబ్ధి వీచికావళుల నేలు
నిసుకదిన్నియలతో వెనఁబోరుఁ బిఱుఁదులు కరితుండముల నెగ్గులరయుఁ దొడలు
మొఱయుకాహళులతో మొనయును జంఘలు పాదయుగ్మము కచ్ఛపములఁ దోలు
నఖపంక్తి పలుమాఱు నగుఁ దారకంబుల నడలు రాయంచలఁ దొడరి యెంచు
మేలిమిపసిండి చాయలఁ గేలి సేయుఁ । బూని నిక్కంబు గాదని మేని కాంతి
యెందునిటువంటి చెలువైన యిందువదన । కలదె పరికింప మార్తాండకులవరేణ్య!

క॥ అని వనిత నెంచి యా గురు । వను న్నో జననాథ! నీగృహమునకు మముఁ దో
డ్కొని చను వేఁగమ యింకఁ ద । క్కిన తావులు వలదు సుమ్ము గిన్ మాకనఁడున్.

క॥ నరపతి వల్లెయని యొ । గ్గురునకుఁ గైదండ యిడుచుఁ గొమరొప్పఁగ నా
యిరువురఁ దోడ్కొని తన సం । దిరమునకుం దెచ్చి యుచితిరమగు భక్తిన్.

గీ॥ అర్ఘ్యపాద్యాదులొనఁగి ప్రమదముఁ జేసి । యిలువెడలి వచ్చి తగఁ దన వెలఁదికని యొఁ
గలికి! యిన్నాళ్ళు నాయక్కు గౌఁగిలించు । వరుస నీ జంగమయ్యకీవలయుఁ జూమ్మ!

క॥ కాదేని దునియలుగ వడి । మోదెద నని చేతఖడ్గముం బూని మహా
హ్లాదమున నుండెనొకదరి । నాదిత్యకులాంబునిధిశశాంకుఁడు పేర్మిన్.

ఉ॥ అయ్యెడఁ జల్లమాంబవిభు నానతిఁ గైకొని వాడిచూపులా
యయ్యనమీఱలేనగవులొప్పఁగఁ జెక్కులఁ బారతీవి మైఁ
బయ్యెద జారముద్దుసుఁ బల్కులు చెల్వల రాకనవ్వటుం
జయ్యనఁ జేరి మ్రొక్కి నెఱజాణగు కెల్ల నెఱింగిరంగుగన్.

క॥ చెఱకులు గొబ్బరియును శ । ర్కరయుం బాలును ఘృతంబు కలవంబులు మున్

నెలఁతలరసాన్నముగ్రో । వ్వరులన్నదునావఁగెయంతవేఁడ్కలుమీఱన్.

గీ॥ పండుటాకులుకుఱంబుగాఁగమూలములును । బుత్త్రయుఁగ్రుంగఁజూర్ణముమహార్ఘ్యముగ్ధదేవు
చుట్టమునెఱుఁగుచుఁబ్రబోధించెఁగలిల । మన్నయద్దత్రుచరణంబులొత్తుచుండె.

క॥ పరిభాషింపఁగఁదోఁచిన । మఱియావిటుఁడింపుమైనమాటాడకను
స్థిరముగనుండినవ్నద । కరిగామినియతనితోడఁగదుపదీననిటుల్.

సీ॥ ఏవిచారము లేకయిటులున్నఁ జెంతను జేరినను లేమివారనఁకెఁ
బల్కరించినమాటపల్కవుమానగలాగునరతిసేయంగఁగోరవిభుఁడు
సిగ్గుచేఁబోరియంగశికువవింతయుఁగాన్రుకదురూఢమన్నాన్రుగండుమీఁద
యత్తతీనీకింతమత్తదనంబేలబాగుమాయమానిత్రిద్దు చాలనరిగెఁ
బురుమఁడొగెఁగెఁ జేయిసెయితోపాలఁ జేయి । చేయరాదనిమాచినఁజెలఁగియున్న
కొదువలెన్నఁదలంచియూగుట్టుతోడ । నన్నుబాఁడవునీకిదియుప్పదనఘ!

చ॥ వరనముమీఱఁగేరుచుమకయ్యముఁదారిచెకొఁగలించిను
స్థిరముగమానియానిమముఁజెక్కులుగోళులనొత్తిలీలఁబ
ల్కులమురుకేళిఁగూడిచెలిమానవముంగఁగింపమన్నని
న్నరమిరులింతయునన్నగతనంబనిళ్ళోనిఘఁజంగఁగుంగవా!

క॥ అగుఁగానిలెమ్మటంచుం । జగురాకుంబోడియతనిఁజెనకినఁదాని
మున్నగలేవకస్థానమునం । దగియున్నమహాకుమ్మఁజూచితనలోననిటుల్.

చ॥ శివశివ! సేవయెంతయును జేసినఁ గైకొనఁగానఁగోయీవిట
ప్రవరుసకింతకొంకయును బొందుమోహము నెమ్మనంబునం
దవలిపుడెంతలెమ్మనుచుఁ దాబలిమాలిననంగఁడింగఁడే
[illegible]పనిఁజేసిఁ బొందలరాదరము నన్నలేపడిన్.

సీ॥ నిక్కవంబుగఁ దూర్పుదిక్కువెల్వలుకాఁ బెఁబెక్కనొక్కటఁగుబాక్కపాడిచెఁ
జాప్రమాదంబులుతలవిలయాయఁడొదంగెఁజదలునముదులు తెరంబులొప్ప
జారచోరాదులవంచారములుమానెఁగమహాత్ర్పఁదుదయింపుచునమయమున్న
నిష్ఠతైనమురుకేళినిచ్చసేయఁదమమంనజంగమువ్వటదియ్యారమనెరుంతు?
నిశ్వరామిట్టిదిలోఁదోయంది! యటంచుఁ । దత్తరింపకవిధానచిత్తమయగా
బలిమినైవనగామింతునలనోనని । వనమునలిహవ్యపైనెక్కియున్నదూని.

సీ॥ [illegible]

గాంచినమంచితఘంటానినాదముల్మ్రోయఁబుష్పాదిభూతికరణిఁదనరఁ
ఖరిమశాదులవింతబాగులుచెలువారసాగుసుపల్కులుశివస్తోత్రములుగ
నలరవన్మణిగణంబులుహారతులలీలనమతంగఫలరసాన్నములుచాల
లింగనైవేద్యములభంగిరంగుమీఱ । నతివశివరాత్రిచేసెడుగతినిదనర
దేహమభవునకర్పింపఁదివిరియపుడు । కరయుగముచాచితుదిలేనికౌతుకమున.

క॥ ఆలింగనినానరఁగఁడా । నాలింగనమునకుఁదివియనమ్ముద్దులపో
యాలింగనిమెచ్చిహరుం । డాలోనెలనాళ్ల బాలుఁడైతగనిల్చెన్.

గీ॥ శంభుఁడాచల్లమాంబహస్తములలోన । నివ్విధంబునబాలుఁడైనివ్వటిల్లి
యవ్వేలందుకమదిగట్టిదనుచునోలిఁ । జనులఁజేపూరవాపోయెఁజవ్వఁగుడువ.

సీ॥ అదివినిచాటుననాదిగియున్ననృపాలుఁడనెసతికద్భుతస్వాంతుఁడగుచుఁ
బోలఁతిరో! యిదియేమిపుట్టుగొడ్రాలవైయున్నదానికిఁజోద్యమిప్పనిట్లు
శిశువువాపోయెడిఁజెప్పుమటంచుఁదాలోపలికేగకలోతుఁదెలియ
నడిగిననిట్లనువనీశకంటివా! మెచ్చుగామిండఁడైవచ్చినట్టి
యొడయఁడిప్పుడుబాలుఁడైయుండిపొగులు । చున్నవాఁడనఁగ్రమ్మఱనువిదతోడఁ
దరణివంశాంబునిధిశీతకిరణుఁడైన । ఘనుఁడుభల్లాణధారుణీకాంతుఁడనియె.

క॥ బాలునికివ్వీటపద్ధతు । లేలావలదనుచుఁజెక్కులిరుగడనానరం
బ్రేలుమునవేసిఘృతమును । బాలునబోయుముచెలంగిబాలేందుముఖీ.

గీ॥ నాళ్ళుదులతాంగియిట్లనుభూవరేణ్య । పాలుద్రావఁడుకొట్టంగఁగేలురాదు
మూఁడుకన్నులనలరియున్నాఁడుచూడ । నితరులకుఁజెల్లదివ్వింతయింతయైన.

గీ॥ అనుడునృపుఁడింతిఁదోడితెమ్మనియొడయని । నివ్వలికిమూఁడుకన్నులయీశ్వరుఁడు
వెట్టిగొట్టినుజేసినన్వేశ్యనడిగి । కొనరిమనభక్తిదెలియంగఁగోరనిటుల.

క॥ అనుటయుబాలునిఁదోఁడ్కొని । వనితారత్నంబువేఁగద్వారమువెడలన్
ఘనుఁడాశంకరుఁడంతట । మునుపటితనచెలువచందములుమానెవెనన్.

సీ॥ జడలలోమిన్నేటిబాలబిల్లిసికవువ్వుపులితోలునునుశాలువునుకనరులు
చేతముమ్మోనవాలుచిలువనూడిగములునొసటమిక్కిలికన్నువిరవుఁగుతుక
పలిమిడిమెయిపూఁతతెల్లబ్బతత్తడినగమునగట్టులసామిపట్టి
మొగముసఁజెలువవ్వమిగులఁగూరిమిచూపుపన్నెమీఁదుపాఁపజన్నిదములు
నలతనలువయువెన్నుండునఖిలసురులు । మునులుప్రమథులుగొల్వననూర్మ్వదమునను

భవుఁడె సాక్షాత్కరించెఁ గృపానమగ్రుఁ । డగుచు భక్తాళు కెదుట నత్యద్భుతముగ.

గీ॥ అవ్విధంబునఁ బ్రత్యక్షమైనయట్టి । యవ్విరూపాక్షుఁ గాంచి సాష్టాంగ మెఱఁగి
ముదముతోడుతఁ గేల్మోడ్చి ముగిచి యవని । నాయకుం డిట్టులని నుతి సేయఁదొడఁగె.

చ॥ జయజయ నీలకంఠ! పురశాసన! శంకర! ద్విడ్భయంకరా!
జయజయ శాంభవీరమణ! చంద్రవిభూషణ! భక్తపోషణా!
జయజయ దేవదేవ! మదసామజభంజన! యోగిరంజనా!
జయజయ ఫాలనేత్ర! విలసద్గుణమండన! దైత్యఖండనా.

లయగ్రాహి॥ నారదతుషారకరపారదపటీరదరశారదవిశాలతరనీరదనిభాంగా
వారణసురాహితవిదారణజగద్భరణకారణమహాభయనివారణభృతైనా
శూర! గణనాథ! శ్రుతిపారగ! జగన్నుత! ఘనోరగవిభూష! రిపుహార! గరళాంకా
పారసభవార్చిత! సుధీర! సముదంచితకృపారసనమగ్ర! ఘనసారనమహాసా.

దండకము॥ జయగిరిశ సురేశ ముఖ్యామరస్తోమ మౌళిస్థితస్నిగ్ధచామీకరోదగ్ర ర
త్నప్రయుక్తావతంసప్రభాసంచయాంచత్పదాంభోరుహా! భక్తలోకామరోర్వీరుహా!
హారనీహార కర్పూరడిండీర మందారగోక్షీర హారావళీ చారుకీర్తిప్రకాశా! మహే
శా! కపర్దాంచితేందుప్రభామండల ప్రస్ఫుటద్దివ్యకల్లోలినీ శైరవేందీవరా! ధీవరా! గ్రా
వరాట్కన్యకా చారువక్షోరుహద్వంద్వలిప్తాంగ రాగప్రదీప్తోరుదోరంతరా! నంతతో
ద్యత్సరోజాతజాతాండభాండోదరా! భూరివేదండచర్మాంబరా! తాండవాడంబరా
రంభజిద్రత్నశోభావిడంబోజ్జ్వలత్కంఠ హాలాహలా! వాలఖిల్యాది యోగీంద్రహృ
త్పంకజేందిందిరా! సుందరాకార! లోకైకవీరా! సువర్ణాద్రిధీరా! భుజంగేంద్రహా
రా! మహోదార! వారాశిగంభీర! నారాయణస్తోత్రపాత్రాంచితానందచారిత్ర
నీదివ్య చారిత్రముల్ శ్రీశ వాగీశ భోగీశ దేవేశులున్ వర్ణనల్ సేయఁగాఁ జాలరే
నెంతవాఁడన్ మహామూఢుఁడన్ నీవు కారుణ్య భావంబుతో నన్ను రక్షింపనూహింప
నీరీతిఁ బ్రత్యక్షమై నిల్చి బ్రహ్మాదులున్ సిద్ధయోగీంద్రులున్ గానలేకుండు నీపాదకం
జాతయుగ్మంబు వీక్షింపగాఁ జేయుటం జేసి నేధన్యతం జెందితిన్ బూనిలోకంబులున్
నత్పదార్థంబుఁ గానంగలేకుండు చందాన నత్యంతమాయాంధకారంబు చేఁ జిక్కి సం
గానఁగాలేక దైవంబులంచున్ వడిన్ బాలనెల్లన్ సమర్పించియుం దేమియున్ మేలు
నొందంగలేకుండు రెందఱున్ ఘనుల్ గొందఱిట్లైన సుజ్ఞానదీపంబు దీపింపఁగాఁ జేసి త
త్త్వంబుసం గాంచి కాంక్షార్థముల్ గొందురానందలీలన్ చిదానందు నిన్ గొల్చిము

శక్తికాంతామణిం జెందిశశ్వద్విభూతిం బ్రకాశించుచున్నట్టి సద్భక్తసంఘంబులం జోలె నన్నుం గృపాదృష్టి నీక్షించి రక్షింపుమీశా! వియత్కేశ! పాపౌఘనాశా! నమస్తే నమస్తే నమః.

కం॥ ఇచ్చెదనేవరమయినను । హెచ్చుగఁ బ్రార్థింపుమిప్పు డిమ్ముగమితో
నెచ్చటనైనం దులయన । వచ్చు నిజంబైన భక్తవరులిలఁ గలరే ?

చ॥ అడిగిన లేదటంచు విడనాడక నీదగుభక్తిచక్కగాఁ
గడుఁగడముట్టఁ జేసితివి కౌతుకముం జెలువార మేలునీ
పడఁతి నివారకాంతఁ గను బ్రౌఢి నొనంగితి నన్నసంశయం
బుడుగుము ధారుణీతలవరోత్తమ నిక్కము మానసంబునన్.

గీ॥ సుతుఁడనై యుంటి నీకిపుడతులితముగ । జనకుఁడవు నీవు నీసతి జనని మాకుఁ
దిరము మీ యంగనమ్ము రమాదేవితోడ । సాటిసుమ్ము ధరిత్రీశ! నేటు సేయ!

చ॥ అనికృపఁ జేసి శంభుఁ డపుడంబికకిట్లను నో వెలఁది! యీ
య్యనకులనాథు చందమిపుడిమ్ముల రంగనుఁగొంటె! నేను వే
శ్యను వెసఁ గోరనియ్యకొని సద్గణి కాంగనగల్గ నున్నచోఁ
దనకులకాంత నేమొనఁగెఁ దద్యముగా వెలయింతి బాగుగన్.

కం॥ ఇతఁడింత విరహయోగుం । డితనకిమ్మన లోకమిప్పుడిత్తమె యనినం
బతిపల్కులు తగవిని హ । ర్వతి దానిట్లని యెమిగులఁ బ్రమదముతోడన్.

సీ॥ ఇందుకిరీట! నీ కే భక్తవరుఁడైనఁ బ్రాణంబొసంగును భాగ్యమొసఁగుఁ
దలఁ దెంచియొసఁగు నులిందనూజునిఁ గూరగా వండియొసఁగును గాని యిటుల
మానంబు దిగనాడి మానినినీరాదు దానమిచ్చుటఁ జేసి మానవేశుఁ
డధికనిశ్చలభక్తుఁ డత్యంతసజ్జనుం డితనికిమనలోకమీయవలయు
ననిన శర్వాణి పలుకులకలరి నభవుఁ । డంతమునులును బ్రహ్మాదులభినుతింపఁ
దొగలుముకుళింపఁ బద్మముల్ తగహసింపఁ । ధరణియుదయాద్రిపైఁ దోఁచెఁ దత్క్షణంబ

సీ॥ దివినప్సరోజనుల్ దవిలి నృత్యంబాడఁ గరమొప్ప గంధర్వవరులు పాడ
సకలదేవతలును బ్రకటించి పొగడంగ శుభలీలదివ్యదుందుభులు మ్రోయఁ
బుడమి నెల్లెడలను బుష్పవర్షం బొప్ప నరులెల్లఁ దలలెత్తి యరసి చూడ
భక్త్యాణధరణీశు భామలనిరుపమ భర్మవిమానంబుపైని వేడ్కఁ
దనర నెక్కించుకొని కదుఘునత మీఱఁ । బూని భల్లాణుతో జగంబులు నుతింపఁ

దనరవృషభేంద్రు నెక్కి భూతలమునుండి । భవుఁడు వేంచేసెఁ గైలాసభవనమునకు.

సీ॥ అనిన నయ్యీశ్వరుం డానందచిత్తుఁడై గౌరియుం దానును ఘనతతోడ
భళ్ళాణభూపాలుఁ బ్రమథులలోఁ బెద్దఁ గాఁ జేసి పట్టంబు గట్టి మిగుల
మంగళగీతంబు లంగనల్ వెసఁ బాడ శంఖాదిరవములు నరవి మ్రోయ
నిరుగడ బ్రహ్మాదిసురలు సేవింపఁగఁ బ్రమథగణంబులు బలిసి కొల్వ
రమణతోఁ దా నెంతగ పరబ్రహ్మమగుచు । జగములన్నియు నేలుచు శాశ్వతముగ
రత్నసింహాసనస్థుఁడై రాజనమున । నవిరళంబగు సుఖలీలఁ దవిలియుండె.

సీ॥ అనుచు సూతుఁడు నైమిశారణ్యవాసులై యలరుచుండెడు శౌనకాదులకును
రమణీయ బసవపురాణోక్తమైన యీ భళ్ళాణరాయభూపాలచరిత
వినుపించు క్రమమును బనిమీఱ నానేర్చు విధమున రచియించి విమలభక్తి
దనర మీ కొసఁగితిఁ దగ మీర లిందుల తప్పు లక్షమ చేసి దయ దలిర్ప
నిమ్మహాకావ్య మెప్పుడు నిద్ధరిత్రి । నేర్పుతో విస్తరిల్లి బుధేంద్రులెల్లఁ
బొగడ నాచంద్రతారార్కమగుచు నుండు నటుల నొనరించి మముఁ బ్రోవుమయ్య శర్వ

క॥ నరవరులకుఁ గృతులిడియు । ద్ధరణిం గవివరులు సంపదలఁ బొందుదురా
నొంటి నిహపరసుఖములకై । యురుబుద్ధి నినీకుఁ గావ్య మొసఁగితి నభవా !

క॥ ఈకథఁ జదివిన వ్రాసినఁ । బ్రాకటముగ వినిన యట్టి భవ్యుల కెల్లన్
శ్రీకరముగ నభిమతములు । చేకురఁ గాఁ జేసి కరుణఁ జేయు మనంతా.

వ॥ అని యివ్విధంబున విన్నవించి.

క॥ కరతలధరితకురంగా ! చిరతరకరుణాంతరంగ ! సింధునిషంగా !
కరిదనుజమదవిభంగా ! గురుజనహృత్పద్మభృంగ ! కుక్కుటలింగా.

మణి॥ మురహరశరవర ! మునిజనశరణా ! సురవరవరద ! కుసుమశరహరణా !
చిరతరగుణ ! విలసితకరహరిణా ! పరమపురుష ! నిరుపమశశిధరణా !

మాలిని॥ సదమలతరరూపా ! సర్వలోకప్రదీపా ! ముదితబుధకలాపా ! ముఖ్యసత్యానులాపా !
విదళితఘనతాపా ! విక్రమోద్యత్ప్రతాపా ! కదనతలసకోపా ! కాంచనాహార్యచాపా !

గద్య॥ ఇది శ్రీ కుక్కుటేశ్వర వరప్రసాద లబ్ధ కవితా సామ్రాజ్య ధురంధర ఘనయశోబంధుర కౌండిన్య గోత్ర పవిత్ర సూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజన విధేయ తిమ్మయ నామధేయ ప్రణీతంబైన రాజశేఖరవిలాసంబను మహాకావ్యంబు నందు సర్వంబును దృతీయాశ్వాసము.

శుద్ధపత్రిక.

పుటసంఖ్య	పంక్తి	తప్పు.	ఒప్పు.
1	5	శశిఖంథ	శశిఖండ
,,	23	పొలుపుఁగ	పొలుపుగ
4	14	విజయునకుపాణి	విజయునకుఁబాణి
,,	22	ధాగక్రమం	గథాక్రమం
,,	24	పల్కెరుప్రార్థన	పల్కెఱుఁబ్రార్థన
,,	27	బ్వ్రజలిత	బ్రజ్వలిత
5	14	శైలంబులుంచెశుము	శైలంబులుముంచెడు
7	21	మానితఛాయా	మానితచ్ఛాయా
8	25	మేఘలా	మేఖలా
10	14	కలకలమనుస్మల్	కలకలమనసుల్
,,	19	మీరుకందర్పునిచే	మీఱుఁగందర్పునిచే
13	1	మానుఁగ	మానుగ
,,	9	ఆనందమొంద	ఆనందమొందు
,,	18	జాలడట	జాలఁడన
,,	21	చెప్పఁచోద్యమై	చెప్పఁజోద్యమై
14	4	కొదవంటు	కొదువంటు
15	13	రాజొదయఁబర్వతమును జేరఁగనె లేఁగి	రాజొదయపర్వతమును జేరఁగ నెలేఁగె
,,	14	రాజొదయఁబర్వదమునుఁజేరఁగ నెలేఁగి	రాజొదయపర్వఁదమును జేరఁగ నెలేఁగె
16	7	నేలననుచు	నేలయనుచు
17	4	వేంద్రిపుపూటమ్ముల	వేంద్రపుఁబుటమ్ముల
21	10	పద్యముల్జదుళ	పద్యముల్చదువు
22	18	హరిహయవినుత	హరిహయనుత
,,	19	గరళగళమద	గరళగళసమద

పుటసంఖ్య	పంక్తి	తప్పు.	ఒప్పు.
22	20	శ్రీమత్కుటేశ్వర	శ్రీమత్కుక్కుటేశ్వర
,,	21	కౌండిన్యసగోత్రి	కౌండిన్యగోత్రి
,,	23	బ్రథమాశాస్వము	ప్రథమాశ్వాసము
26	7	నతుక్కృప	సత్కృప
27	8	ఘూర్నాయమాన	ఘూర్ణాయమాన
,,	13	నిర్నయ	నిర్ణయ
28	24	బాదరిళ్ళ	బాదరిండ్ల
30	5	సుమనోక్తంబై	సుమనోయుక్తంబై [సు
31	1	చాడెందుమదమదాళావళియును	చాడెదుమదమరాళావళియు
,,	10	ముదితాప్సరీజన	ముదితాప్సరోజన
33	11	యింటఁగావలిసుంచె	యింటఁగావలియుంచె
34	26	లియ్యగఁ	లియ్యఁగ
35	14	పారంగ	సారంగ
,,	15	విశ్రమింపుచును	విశ్రమించుచును
36	5	మేఘలా	మేఖలా
,,	18	పరిఘా	పరిఖా
38	5	విలసిలునట్టి	విలసిల్లునట్టి
39	4	గల్గి	గలిగి
,,	23	చిరుఁవుగ	చిరవుగ
44	4	ధురంధరకౌండిన్యసగో	ధురంధరఘనయశోబంధుర కౌండిన్యగో
47	18	తన్నొడయుఁడటంచు	తన్నొడయఁడటంచు
53	1	లంజతల్లి	లంజెతల్లి
64	15	భుజంగపుంగవా	భుజంగపుంగవా
,,	22	నిక్కవంబుగ	నిక్కువంబుగ

ప్రకటన.

సుజనరంజనీ ముద్రాక్షర శాలా కార్యస్థానమునందు వెలకు దొరకు పుస్తకములు.

	వెల.	అంచెకూలి.
శ్రీకాళహస్తి మాహాత్మ్యము, ధూర్జటిప్రణీతము	0- 4-0	0-1-6
శ్రీసర్పపుర మాహాత్మ్యము, నీలాసుందరీపరిణయము (అచ్చ తెలుగు ప్రబంధము) కూచిమంచి తిమ్మకవిప్రణీతము కాలికోబయిండు	0- 9-0	0-1 6
డిటో. సాదాబయిండు	0- 6-0	0-1-0
శ్రీకుమారాభ్యుదయము. (1897 సంవత్సరము F. A. పరీక్షకుఁ బఠనీయగ్రంథము.)	0-14-0	0-1-6
రామరాజీయము. (1897 సంవత్సరము F. A. పఠనీయ గ్రంథము.)	1- 4-0	0-1-6
శ్రీమదాంధ్ర భాగవతము (కిత్తానుబయిండు.) ...	3- 8-0	0-7-0
డిటో. కాలికోబయిండు. (చిత్రించిన యంచులుగలది.)	4- 4-0	0-7-0
విక్రమార్క చరిత్రము (సాధారణబైండు.) ...	0-14-0	0-1-6
డిటో. కాలికో బైండు. ...	1- 4-0	0-2-0
రాజశేఖరవిలాసము కూచిమంచితిమ్మకవి ప్రణీతము దళసరుగు కాకితముకలది	0- 8-0	0-1-6
డిటో. ... పలుచనికాకితము ...	0- 5-0	0-1-0

☞ పై పుస్తకములు కావలసినవారు, గోదావరి జిల్లా, కాకినాడ సుజనరంజనీ ముద్రాక్షరశాల మేనేజరు గారికి వ్రాసి తెప్పించుకోవచ్చును.